

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

హైదరాబాద్

: fb.com/vaartha Digital

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-5-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 106 పేజీలు: 10+4 వెల: 8.00



ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడులు

19, 20 తేదీల్లో పుతిన్ చైనా పర్యటన 5


# జైలుకు భగీరథ్

## పోలీసు అకాడెమి వద్ద శనివారం రాత్రి భగీరథ్ అరెస్టు

### అర్ధరాత్రి మేజిస్ట్రేట్ వద్ద హాజరు పరచిన పోలీసులు

### 14 రోజుల రిమాండ్.. చర్లపల్లి జైలుకు తరలింపు

### హైకోర్టులో మధ్యంతర బెయిలు తిరస్కరణ



శనివారం రాత్రి భగీరథ్‌ను కారులో తరలిస్తున్న పోలీసులు



పోలీసు అకాడెమీ వద్ద భగీరథ్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ఫోక్సో కేసులో నిందితుడుగావున్న బండి భగీరథ్‌ను నాటకీయ పరిణామాల సైబరాబాద్ పోలీసులు శనివారం రాత్రి అరెస్టు చేశారు. శివార్లలోని హిమాయత్‌సాగర్ వద్ద గల పోలీసు అకాడమి సమీపంలో భగీరథ్ వున్న ప్రాంతంపై ఈ కేసును విచారిస్తున్న సిట్ పోలీసులు పట్టుకున్నారు. బండి భగీరథ్‌కు మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య >>2


మేడ్చల్ కోర్టులో బాధితురాలి వాంగ్మూలం 2


## నెదర్లాండ్స్‌తో ద్వైపాక్షిక వ్యూహం



హేగ్‌లో నెదర్లాండ్స్ రాజు విల్లెంఅలెగ్జాండర్, రాణి మాక్సిమాతో ప్రధాని మోడీ

### రాజు, రాణితో ప్రధాని మోడీ భేటీ

### భవిష్యత్ భాగస్వామ్యంపై చర్చలు

### ప్రధాని సమక్షంలో టాటా ఎలక్ట్రానిక్స్, ఎఎస్‌ఎంఎల్ ఎంఒయుపై సంతకాలు

**హేగ్, మే 16:** ప్రధాని మోడీ ఐదు దేశాల పర్యటనలోభాగంగా శనివారం నెదర్లాండ్స్‌లో ప్రభుత్వ పెద్దలతో సమావేశమై కీలక చర్చలు జరిపారు. ఇక పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్ రాజు విలెమ్‌అలెగ్జాండర్, రాణి మాక్సిమాను రాజభవనంలో కలిశారు. ఈ సందర్భంగా భారత్‌నెదర్లాండ్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, భవిష్యత్ >>2

# 'సర్'@ జూన్ 25

### అనర్హులు లేకుండా చూడటమే సర్ లక్ష్యం

### ఇంటింటికి వెళ్లి ఓటర్ల వెరిఫికేషన్

### కొత్త ఓటర్ల వివరాలు ప్రత్యేకంగా నమోదు

### 25 యేళ్ల తర్వాత మళ్లీ జరుగుతున్న ప్రక్రియ



శనివారం హైదరాబాద్‌లో మీడియాతో సిఇఒ సుదర్శన్ రెడ్డి. చిత్రంలో ఇతర అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** దేశ వ్యాప్తంగా సర్ (ఎస్ఐఆర్)ప్రక్రియ ప్రారంభమైందని.. తెలంగాణలో జూన్ 25 నుంచి తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రారంభమవుతుందని చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి వెల్లడించారు. జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటికీ వెళ్లి వెరిఫికేషన్ చేస్తామని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. బిఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయి. ఒకటి పూర్తి చేసి మళ్లీ బిఎల్‌వోలకు ఇవ్వాలి, ఇంకో ఫామ్‌ను ఓటరు దగ్గరే ఆన్‌నాలెడ్జ్ ఫామ్‌గా ఉంచుకోవాలని పేర్కొన్నారు. ఇలా ప్రతి ఓటరుకూ ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ చేస్తారని.. ప్రతి ఇంటినీ కనీసం మూడు సార్లు బీఎల్‌వో సందర్శిస్తారని చెప్పారు. కొత్త ఓటర్ల వివరాలను ఫారం6లో ప్రత్యేకంగా నమోదు చేస్తారన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ లోనూ ఎన్యుమరేషన్ అవకాశం ఉందని తెలిపారు. హెల్ప్‌లైన్ నెంబర్ 1950తో పాటు బుక్ ఏ కాల్‌విత్ బిఎల్ఓ ఇసీఐనెట్ యాప్ సదుపాయం కల్పించినట్లు చెప్పారు. ఎన్యుమరేషన్ దశలో ఫారం తప్ప అదనపు పత్రాలు అవసరం లేదని సీఈవో >>2


లౌకిక వాదుల ఓట్లు తొలగించకుండా జాగ్రత్తలు 6 పిసిసి చీఫ్ మహేష్ కుమార్, ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్


# భూముల విలువ పెంపు

### హైదరాబాద్‌లో మార్కెట్ విలువ కనీసం రూ.15 లక్షల వరకు పెరిగే అవకాశం

### జూన్ 2న ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత ఆరంభం

### అసైన్డ్‌ల్యాండ్స్, సాదాబైనామా సమస్యలకు పరిష్కారం

### మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



శనివారం మీడియాతో మంత్రి పొంగులేటి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** తెలంగాణలో సొంతింటి కల కలిగిన పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదిరిపోయే తీరు కబురు అందించింది. జూన్2వ తేదీన తెలంగాణ రాష్ట్ర అవతవరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా వేదికగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్లు రెండో విడత కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించబోతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. శనివారం ఆయన సచివాలయంలోని తన ఛాంబర్‌లో మీడియాతో చిట్‌చాట్ చేశారు.ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పాటు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు కీలక రెవెన్యూ సమస్యలపై స్పష్టత నిచ్చారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పాత ఇందిరమ్మ ఇళ్ల స్కీమ్‌లో లబ్ధిదారులుగా ఉండి, రకరకాల కారణాల వల్ల ఇప్పటి వరకు ఇళ్లు పూర్తి చేసుకోని వారికి ఈ విడతలో ప్రభుత్వం మరో అద్భుతమైన అవకాశం కల్పించబోతుందని మంత్రి పొంగులేటి ప్రకటించారు. అర్హులైన ప్రతిపేదవాడికి సొంతిల్లు ఉండాలనేదే ప్రభుత్వ ఆశయమని, నిబంధనల ప్రకారం పెండింగ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు వీలుగా లబ్ధిదారులకు తగిన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు. 25 రోజులుగా ఉమ్మడి జిల్లాల వారీగా ప్రజాప్రతినిధులతో మంత్రి పొంగులేటి సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ మినహా అన్ని జిల్లాల్లో సమస్యలు ఒకే తీరుగా ఉన్నాయన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నాయని, ఈనెలాఖరు వరకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని కలెక్టర్లను ఆదేశించినట్లు >>2


21నుంచి సరస్వతీ నది అంత్యపుష్కరాలు 6 సచివాలయంలో ఏర్పాట్లను సమీక్షించిన మంత్రులు




### వెండి దిగుమతులపై

# కేంద్రం ఆంక్షలు

### ఇక అనుమతులు, లైసెన్స్ తప్పనిసరి

**న్యూఢిల్లీ, మే 16:** బులియన్‌రంగంలో పెరిగిపోతున్న బంగారంవెండిధరలను కట్టడి చేసేందుకు కేంద్రం ఉపక్రమించింది. బంగారంపై దిగుమతి సుంకాలను భారీగా పెంచిన కేంద్రం వెండిపైనా ఆంక్షలుప్రకటించింది. కిలో ఒక్కింటికి మూడులక్షల వరకూ పలుకుతున్న వెండి వినియోగం భారీగా పెరుగుతుండటంతో దిగుమతులు కూడా పెరిగాయి. ఫలితంగా డాలర్ చెల్లింపులు పెరిగి రూపాయి విలువలు రికార్డు కనిష్టానికి పడిపోతున్నాయి. తాజాగా డాలర్‌తో చెలామణి భారత్ కరెన్సీ 96 రూపాయలకు పడిపోయిన సంగతి తెలిసిందే. పరిస్థితిని సమీక్షించిన కేంద్రం ముందు దిగుమతులను >>2

# వేగంగా 'దేవాదుల'

## 2027 డిసెంబర్ నాటికి పూర్తి

### 2,659 ఎకరాల భూసేకరణ జాప్యంతో పనులకు అడ్డంకి

### 38.16 టిఎంసిలతో పన్నెండు జిల్లాలకు సమృద్ధిగా సాగునీరు: మంత్రి ఉత్తమ్



శనివారం హైదరాబాద్‌లో 'దేవాదుల'పై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న సాగునీటి మంత్రి ఉత్తమ్‌కుమార్. చిత్రంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్,మే16,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న దేవాదుల ఎత్తిపోతల పథకం 2027 డిసెంబర్ మాసాంతానికి పూర్తి చేసేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.38.16 టి.యం.సి ల నీటితో హనుమకొండ, వరంగల్, జనగామ,యాదాద్రి భోనగిరి, సూర్యాపేట,సిద్దిపేట, మహబూబాబాద్, ములుగు,జయశంకర్ భూపాలపల్లి జిల్లాలతో పాటు కరీంనగర్ జిల్లాలకు చెందిన 5.57 లక్షల ఎకరాలకు సమృద్ధిగా సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రాధాన్యత క్రమంలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై దృష్టి సారించి ప్రాధాన్యత క్రమంలో వాటిని నిర్మిస్తున్నామనీ తెలిపారు. శనివారం ఉదయం డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ రాష్ట్ర సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, సితక్కలతో కలసి రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.లోకసభ సభ్యుడు బలరాం నాయక్ తో పాటుఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు కడియం శ్రీహరి, కె. ఆర్. నాగరాజు, మురళీ నాయక్, దొంతు మాధవరెడ్డి, జి. సత్యనారాయణ, రామచంద్ర నాయక్, పల్లా రాజేస్వర్ రెడ్డి, నీటిపారుదలశాఖ ప్రధాన కార్యదర్శి ఇ. శ్రీధర్, సహాయ కార్యదర్శి కే. శ్రీనివాస్, సలహాదారు ఆదిత్యా దాస్ నాథ్, ఇ.ఎన్.సి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూసేకరణ ఈ ప్రాజెక్టులో ప్రధాన అడ్డంకిగా మారిందని అధికారులు వివరించారు. >>2



# సిబిఎస్ఇలో త్రిభాషావిధానం

### 26-27 విద్యా సంవత్సరం నుంచే అమలు

### జులై 1 నుంచి 9, 10 తరగతుల్లో 3 భాషలు అమలు

**హైదరాబాద్, ప్రభాతవార్త, మే 16:** సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ సిలబస్‌లో కీలక నిర్ణయం తీసుకుంది. రానున్న 2026-27 విద్యా సంవత్సరం నుంచి దేశవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ స్కూళ్లలో లాంగ్వేజ్ విధానంలో త్రిభాషా విధానం అమలు చేయనుంది. జులై 1 నుంచి 9, 10 తరగతుల విద్యార్థులకు మూడు భాషల విధానాన్ని తప్పనిసరి చేస్తూ సీబీఎస్ఈ అధికారికంగా సర్క్యులర్ జారీ చేసింది. జాతీయ విద్యా విధానం(ఎన్ఈపీ-2020), నేషనల్ కరిక్యులం ఫ్రేమ్‌వర్క్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్(ఎన్‌సీఎఫ్-ఎస్ఈ)-2023 సూచనలకు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బోర్డు ప్రకటించింది. రానున్న 2026-27 విద్యా సంవత్సరానికిగానూ ఎన్‌సీఈఆర్‌టీ విడుదల చేసిన నూతన సిలబస్‌ను సమీక్షించిన తర్వాతే ఈ మార్పులు చేసినట్లు బోర్డు స్పష్టం చేసింది. ఏప్రిల్‌లోనే విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ.. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా జులై 1 నుంచి ఒక పరివర్తన ప్రక్రియ ద్వారా దీనిని అమలు చేయనున్నారు. కొత్త విధానంలో భాగంగా >>2



శనివారం మీడియాతో మాల్కాజిగిరి కమిషనర్ సుమతి

# పట్టుబడిన నేపాలీ ముఠా

### నలుగురి అరెస్ట్.. భారీగా బంగారం, వెండి స్వాధీనం

### మల్కాజిగిరి పోలీసు కమిషనర్ బి. సుమతి

### పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం గాలింపు

**మల్కాజిగిరి కమిషనరేట్ , మే 16 ప్రభాతవార్త :** మల్కాజిగిరి కమిషనరేట్ పరిధిలో సంచలనం రేపిన జవహర్‌నగర్ హౌస్ డకాయితీ కేసును పోలీసులు చేధించారు. నేపాల్‌కు చెందిన అంతర్రాష్ట్ర దొంగల ముఠాను గుర్తించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు పోలీస్ కమిషనర్ బి. సుమతి ఐపీఎస్ తెలిపారు. శనివారం నేరెడ్ మెట్ కమిషనరేట్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకూర్ మొహన్స్ గోల్ఫ్ ఎన్‌క్లేవ్‌లో నివాసముంటున్న అంతర్జాతీయ ఆర్బిట్రేటర్ మురళీమోహన్ నర్సిపురం నివాసంలో ఈ నెల 11వ తేదీ రాత్రి దోపిడీ జరిగినట్లు తెలిపారు. ఇంట్లో వృద్ధ దంపతులు మాత్రమే ఉంటున్నారనే విషయాన్ని ముందుగానే గమనించిన నేపాలి కార్మికులు రాజేష్, మీనా సులభంగా డబ్బు సంపాదించాలనే >>2



న్యూఢిల్లీలో ఆదివారం తెలంగాణ హైకోర్టు సిజె జస్టిస్ అపరేష్ కుమార్ కుమారుడి రిసెప్షన్‌కు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డి.సిఎం భట్టి విక్రమార్క

## పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమే

### ఏమాత్రం సమర్థనీయం కాదు: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం తాజాగా తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఈ నిర్ణయం అనేక రంగాల పై వ్యతిరేక ప్రభావం చూపుతుంది. నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుల పాలిట పిడుగుపాటు అవుతుందని పేర్కొన్నారు. కేంద్రం పెట్రోల్,డీజిల్ ధరలను పెంచడంపై శనివారం సిఎం రేవంత్‌రెడ్డి ట్విట్టర్ ద్వారా స్పందించారు. మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల కారణంగా దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర్ కేవలం ఓట్లు రాల్చే నినాదమే తప్ప.. ఫలితాలు తెచ్చిన పాలసీ కాదు అన్నది తేలిపోయిందని చెప్పారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలు దెబ్బతిన్నాయి. యువత ఉపాధికి గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందన్నారు.. రైతుల ఆదాయాలు రెట్టింపు చేస్తామన్న హామీ ఒట్టి మాటగా మిగిలింది. గత పదేళ్లుగా రూపాయి విలువ పతనమవుతూ వస్తోందన్నారు. ఇప్పుడు ఆ పతనం పరాకాష్ఠకు చేరింది. ఈ పరిస్థితుల్లో ఇరాన్– ఇజ్రాయిల్ యుద్ధాన్ని సాకుగా చూపి పెట్రోల్, డీజిల్ రేట్లను పెంచడం సామాన్యుల నడ్డి విరచడమేనని చెప్పారు. ప్రపంచంలో భారత్‌ను మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిపామని ఘనంగా ప్రకటించుకుంటున్న మోదీ ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఎలా సమర్థించుకుంటుందని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంత ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం 'పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెంచం" అని పదే పదే ప్రకటించిందని చెప్పారు. ఫలితాలు వచ్చి పది రోజులు కూడా గడవకముందే రూ.3కు పైగా ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమేనని చెప్పారు. కేవలం ఓట్ల కోసం, ఎన్నికల్లో విజయం కోసం మోదీ అబద్ధాలు చెబుతారని ప్రజలు భావిస్తున్నారు. ఇది విశ్వాస ఘాతుకం అవుతుంది. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్ ధరలను తక్షణం ఉపసంహరించుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి డిమాండ్ చేశారు.

## వెండి దిగుమతులపై కేంద్రం ఆంక్షలు

>> కట్టడిచేసేందుకు ఉపక్రమించి వెండి దిగుమతులపై కేంద్రం కఠిన ఆంక్షలు విధించింది. విదేశీ వాణిజ్యం డైరెక్టరేట్ జనరల్ నోటిఫికేషన్ ప్రకారం, కేంద్ర ప్రభుత్వం వెండి బార్ల దిగుమతులపై కఠిన నిబంధనలు అమలు చేసింది. ఇప్పటివరకూ స్వేచ్ఛా కేటగిరీలో ఉన్న కీలక వెండి దిగుమతులను ఇప్పుడు ఆంక్షల జాబితాలోకి మార్చింది. సవరించిన విధానం ప్రకారం, 99.9 శాతం లేదా అంతకంటే ఎక్కువ శుద్ధి కలిగిన వెండి బార్లు, అలాగే కొన్ని ప్రత్యేక హెచ్‌ఎస్ కోడ్‌ల కింద వచ్చే ఇతర వెండి బార్ల దిగుమతులకు ఇకపై ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి కానున్నాయి. గతంలో ఇవి నిబంధనలకు లోబడి స్వేచ్ఛగా దిగుమతి చేసుకునే అవకాశం ఉండేది.శనివారం విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా ఈ మార్పులను అధికారికంగా ప్రకటించారు. ఐటిసి హెచ్‌ఎస్ కోడ్‌లు 71069221 మరియు 71069229 కింద వచ్చే వస్తువుల దిగుమతి విధానాన్ని'స్వేచ్ఛా' కేటగిరీ నుంచి 'ఆంక్షల' కేటగిరీకి మార్చినట్లు పేర్కొన్నారు. డీజీఎఫ్‌టీఈ ప్రకారం, సెమీ మాన్యుఫాక్చర్డ్ కేటగిరీలోని 99.9 శాతం లేదా అంతకంటే ఎక్కువ వెండి కలిగిన బార్లు మరియు ఇతర కేటగిరీల వెండి బార్లు రెండింటినీ ఇకపై పరిమిత దిగుమతుల జాబితాలో చేర్చారు. ఈ దిగుమతుల జాబితా వెండి ఉత్పత్తులు ఐటిసి హెచ్‌ఎస్ కోడ్‌లు 71069221 మరియు 71069229 కింద వచ్చే వస్తువుల దిగుమతి విధానాన్ని స్వేచ్ఛా కేటగిరీనుంచి ఆంక్షలతో కూడిన దిగుమతుల కేటగిరీలోకి చేర్చామని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్‌జనరల్ (డిజిఎఫ్‌టి) ప్రకటించింది. ఇటీవల విలువైన లోహాల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోంది. ఈ వారంలోనే అడ్వాన్స్ ఆథరైజేషన్ పథకం కింద బంగారం దిగుమతులను ఒక్క లైసెన్సుకు 100 కిలోలకే పరిమితం చేసింది. అలాగే ఆభరణాల ఎగుమతిదారులపై అనుసరణ నిబంధనలను మరింత కఠినతరం చేసింది.

ప్రపంచంలోనే వెండి వినియోగంలో భారత్ అగ్రస్థానంలో ఉండగా, విలువైన లోహాల దిగుమతుల్లో కూడా భారతదేశం ప్రముఖ దేశంగా కొనసాగుతోంది.ఇటీవలికాలంలో చిప్స్ పరిశ్రమల్లోను, సోలార్ ప్యానెళ్ల తయారీలోను వెండి పారిశ్రామిక వినియోగం భారీగాపెరిగింది. ఆభరణాల్లోకంటే పారిశ్రామిక వినియోగం పెరుగుతుండటంతో వెండిపైనా ఇన్వెస్టర్లు పెట్టుబడులు కుమ్మరిస్తున్నారు.

## సిబిఎస్‌ఇలో త్రిభాషావిధానం

>> విద్యార్థులు అభ్యసించే మూడు భాషల్లో(ఆర్1, ఆర్2, ఆర్3ల్లో కనీసం రెండు భాషలు కచ్చితంగా స్థానిక భారతీయ భాషలై ఉండాలి. ఒకవేళ విద్యార్థులు ఫ్రెంచ్, జర్మన్ వంటి విదేశీ భాషలను చదవాలనుకుంటే.. మిగిలిన రెండు భాషలు భారతీయ భాషలైనప్పుడు మాత్రమే దానికి అనుమతి ఉంటుంది. లేదంటే విదేశీ భాషను 4వ అదనపు భాషగానూ ఎంచుకోవచ్చని సీబీఎస్ఈ పేర్కొంది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు గానూ ఈ నూతన విధానంలోని మూడో భాషకు(ఆర్3)కి 10వ తరగతిలో బోర్డు పరీక్ష ఉండదదని, స్కూల్ స్థాయిలోనే ఇంటర్నల్ అసెస్‌మెంట్ ద్వారా దీనికి మార్కులు, గ్రేడులు ఇస్తారని, అయితే ఇందులో పాస్ కావడం మాత్రం తప్పనిసరని స్పష్టం చేసింది. మిడిల్ స్టేజ్(మిడిల్ స్కూల్), సెకండరీ స్టేజ్ చదువుల మధ్య లాంగ్వేజ్ స్కిల్స్, గ్రామర్, రీడింగ్ కాంప్రహెన్షన్ వంటి అంశాలలో 75 నుంచి 80 శాతం వరకు పోలికలు ఉంటాయని బోర్డు పేర్కొంది. ప్రస్తుతానికి 9వ తరగతి విద్యార్థుల కోసం ఎన్‌సీఈఆర్‌టీ రూపొందించిన 6వ తరగతి స్థాయి ఆర్3 పాఠ్య పుస్తకాలనే ఉపయోగించనున్నారు.

ఈ పుస్తకాలతో పాటు స్థానిక, రాష్ట్ర స్థాయి సాహిత్యానికి సంబంధించిన కథలు, కవితలను కూడా సిలబస్‌కు అదనంగా చేర్చాలని స్కూళ్లను సీబీఎస్ఈ ఆదేశించింది. ఇందుకు సంబంధించిన పూర్తి గైడ్‌లైన్స్‌ను జూన్ 15 నాటికి విడుదల చేయనున్నట్టు సీబీఎస్ఈ తెలిపింది. జులై 1లోపు 19 అధికారిక భారతీయ భాషలకు సంబంధించిన 6వ తరగతి ఆర్3 పాఠ్య పుస్తకాలను బోర్డు అందుబాటులోకి తీసుకురానున్నట్టు ప్రకటించింది.

## మేడ్చల్ కోర్టులో బాధితురాలి వాంగ్మూలం

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** బండి భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఫోక్సో కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో బాధితురాలు 17 ఏళ్ల మైనర్ బాలిక శనివారం నాడు మేడ్చల్ కోర్టులో తన తల్లితో పాటు హాజరై న్యాయమూర్తికి వాంగ్మూలం ఇచ్చింది. ఈ కేసులో బాధితురాలుతో పాటు ఆమె తల్లి ఇప్పటికే పోలీసులకు రెండుసార్లు వాంగ్మూలం ఇవ్వడం తెలిసిందే. భగీరథ్‌పై ఫోక్సో నమోదయ్యాక బాధిత బాలికను బాలల సంరక్షణ హోంకు తరలించడం తెలిసిందే. ఈ హోం వద్ద పోలీసు పహారాను ఏర్పాటు చేశారు. దీంతో పాటు బాధిత బాలికను కూడా పోలీసుల పర్యవేక్షణలో రహస్య ప్రాంతంలో వుంచారు. ఈ కేసులో పోలీసుల విచారణ సాగుతుం డగా బాధితురాలి పట్ల భగీరథ్ ఎలా ప్రవర్తించాడనే దానిపై కోర్టుకు తెలిపేందుకు బాలిక చేత కోర్టులో వాంగ్మూలం ఇప్పించారు. ఈ సందర్భం గా బాధిత బాలిక తనకు జరిగిన అన్యాయాన్ని న్యాయమూర్తికి వివరించగా ఆమె తల్లి కూడా తమ పట్ల జరిగిన దారుణ ఉదంతంపై వెల్లడిం చింది. తన కుమార్తెకు భగీరథ్ పలుమార్లు మద్యం తాగించి ఆమె బలహీ నంగా వున్న స్థితిలో అనుచితంగా ప్రవర్తించాడని బాలిక తల్లి వాంగ్మూలం ఇచ్చిందని తెలిసింది. తన కుమార్తె పట్ల భగీరథ్ వ్యవహరించిన తీరుపై వాట్సాప్ మేసేజ్‌లు, చాటింగ్‌లను ఆమె కోర్టుకు సమర్పించినట్లు తెలిసింది.ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను సిట్ అధికారులు కోర్టుకునివేదిక రూపంలో అందించారు. కాగా వాంగ్మూలం తరువాత బాధిత బాలికను హోంకు పోలీసులు తరలించారు.

## సైబర్ నేరస్తుడి అరెస్టు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:** ఆన్లైన్‌లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్‌లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, సుమారు 18 లక్షల రూపాయలు మోసం చేసిన కేసులలో ఇద్దరిని ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఎపిలోని తాడేపల్లిగూడెం లో అరెస్టు చేసినట్లు ఖమ్మం సి.పి. సునీల్ దత్ గారు తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాకు చెందిన ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్‌లో పరిచయం అయి ఆన్లైన్‌లో ట్రేడింగ్ మరియు ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 18 లక్షలు రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో గాను మరియు వివిధ కేసులలో నిందితుడు గా ఉన్న అక్కౌంట్ హోల్డర్ అయిన సింగంశెట్టి సురేష్‌ను వెస్ట్ గోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెంలో అరెస్టు చేసి ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి, రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు.

### వారం - వర్జ్యం

17-05-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం, రోహిణి కార్తె
పాడ్యమి రా.9.41
కృత్తిక మ.2.32
వర్జ్యం : తె.4.33-తె.5.57
దు.సా.4.44-సా.5.36
రాహుకాలం - సా.4.30-6.00

### వార్తాఫలం

**మేషం:** వ్యక్తి గత పురోభివృద్ధి బాగుంటుంది. అంతర్గత శత్రువులను మాత్రం గుర్తించలేరు. విలువైన సమాచారం అందుకొంటారు.

**వృషభం:** స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాలలో మధ్యవర్తులను ఆశ్రయించడం వలన లబ్ధిని పొందుతారు.

**మిథునం:** ఈరోజు స్ఫూర్తిదాయకమైన కార్యక్రమాలను నిర్వహిస్తారు. పోటీ పరీక్షలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం:** క్రీడలపట్ల ఆసక్తిని కనబరుస్తారు. రాజకీయ రంగంలోని వారితో పరిచయాలు ఏర్పడుతాయి.

**సింహం:** ఆరంభ శూరత్వాన్ని కలిగి ఉంటారు. ఎక్కువగా ఊహాలో కాలంలో విహరిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండండి.

**కన్య:** వాస్తవ పరిస్థితులకు, మీ అంచనాలకు పొంతన ఉండదు. మీకు రావలసిన ఋణాలు మంజూరవుతాయి. వ్యాపారాలు అభివృద్ధి.

**తుల :** ఆహార, ఆరోగ్యపరమైన జాగ్రత్తలను కూడా వహించవలసి ఉంటుంది. స్వల్ప ధనలాభం పొందుతారు. వస్త్రలాభం.

**వృశ్చికం:** మీకు ప్రత్యక్షంగానీ, పరోక్షంగా గానీ ఉపకరించే ఒక లేఖ చేరవలసిన చోటుకు చేరుతుంది. కొత్తపరిచయాలు.

**ధనుస్సు:** శుభకార్య సంబంధిత వ్యవహారాలు సానుకూల పడతాయి. అర్థం లేని వివాదాలు చోటు చేసుకుంటాయి. ఆరోగ్యం జాగ్రత్త.

**మకరం:** ఒక సమస్య తీరితే మరో సమస్యను పరిష్కరించుకోవలసి వస్తుంది. వత్తిడికి లోనవుతారు. భూములు కొనుగోలు.

**కుంభం:** ప్రత్యర్థి వర్గం బలపడుతున్నట్లుగా భావిస్తారు. వారిని ఎదుర్కొనటానికి కావలసిన వ్యూహాలను అవలంభిస్తారు.

**మీనం:** ఆత్మీయ వర్గంతో చేసే చర్చలు ఆహ్లాదభరితంగా సాగుతాయి. పరపతి పెంపొందిస్తారు. పొందుతారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# జైలుకు భగీరథ్

>> పరీక్షలు చేసిన తర్వాత జడ్డి నివాసానికి పోలీసులు తీసుకెళ్లారు. న్యాయమూర్తి భగీరథ్‌కు 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. అనంతరం పోలీసులు జైలుకు తీసుకెళ్లారు. శుక్రవారం అర్ధరాత్రి హైకోర్టులో మధ్యంతర బెయిల్ పిటిషన్ తిరస్కరణకు గురవడం, వెను వెంటనే పోలీసులు లుకవుట్ నోటీసులు జారీ చేసిన దరిమిలా శనివారం ఉదయం నుంచి కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. హైకోర్టులో మధ్యంతర బెయిల్ లభించకపోవడంతో శనివారం ఉదయమే భగీరథ్ పోలీసులకు లొంగిపోతాడని ప్రచారం జరిగినా అలా జరగలేదు. పోలీసులు కూడా మధ్యాహ్నం వరకు వేచిచూసి ఆ తరువాత లుకవుట్ నోటీసులు జారీచేసి భగీరథ్ దేశం విడిచి పారికోకుండా విమానాశ్రయాల ను అప్రమత్తం చేశారు. ఇదే సమయంలో అతన్ని అరెస్టు చేసేందుకు ఐదు ప్రత్యేక బృందాలను రంగంలో దించారు. పోలీసు బృందాలు హై దరాబాద్, ఢిల్లీ, కరీంనగర్‌లో బండి సంజయ్ నివాసాల్లో సోదాలు చేబట్టిన తరువాత తన రాత్రి ఎనిమిది గంటల సమయంలో భగీరథ్‌ను పో లీసు అకాడమి వద్ద అరెస్టు చేశారు. అనంతరం భగీరథ్‌ను పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు రాత్రి తొమ్మిది గంటల సమయంలో భద్రత మధ్య తీసుకువచ్చారు. అయితే భగీరథ్ చట్టంపై గౌరవంతో తానే లొంగిపోయాడని అతని తండ్రి కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. కాగా అర్ధరాత్రి సమయంలో పోలీసులు భగీరథ్‌ను న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి జుడిషియల్ రిమాండుకు తరలించారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో నిందితుడుగా వున్న బండి భగీరథ్‌ను ఎట్టకేలకు పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల ఎనిమిదవ తేదీన 17 ఏళ్ల బాలిక ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌లో భగీరథ్‌పై ఫోక్సో కేసు నమోదవడం తెలిసిందే. ఈ కేసు నమోదు తరువాత భగీరథ్ పరారీలో వుండడంతో పాటు బాలికతో పాటు ఆమె తల్లిదండ్రులపై కరీంనగర్‌లో బ్లాక్ మెయిల్ కింద ఫిర్యాదు చేయగా వారిపై అక్కడ కేసు నమోదయ్యింది. అయితే పేట్ బషీరాబాద్‌లో భగీరథ్‌పై నమోదైన ఫోక్సో కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపడంతో పాటు రాజకీయంగా దుమారం రేగడంతో దీని విచారణకు సర్కారు సిట్ ఏర్పాటు చేసింది. సిట్ అధిపతిగా మహిళా డిసిపిని నియమించారు. దీని తరు వాత ఈ కేసు విచారణ వేగం పుంజుకుని భగీరథ్‌ను విచారణకు రావాలని నోటీసులు జారీ చేశారు. అయితే భగీరథ్ విచారణకు రాకుండా హైకోర్టులో కేసును కొట్టి వేయాలని, మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశాడు. విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలని పో లీసులను కోరాడు. హైకోర్టులో జరిగిన మధ్యంతర బెయిల్ పిటిషన్ శుక్రవారం అర్ధరాత్రి సమయంలో విచారణ తిరస్కరణకు గురవడంతో భగీ రథ్‌ను అరెస్టు చేయాలని సిట్ పోలీసులు నిర్ణయించారు. దీని తరువాత శనివారం ఉదయం నుంచి వేగంగా పరిణామాలు చోటుచేసుకున్నాయి. మొదట భగీరథ్ దేశం వదిలి పారిపోకుండా లుకవుట్ నోటీసులు జారీ చేయడంతో పాటు విమానాశ్రయాలలో నిఘా పెంచారు. మరోవైపు భగీ రథ్‌ను అరెస్టు చేసేందుకు ఐదు ప్రత్యేక బృందాలను రంగంలో దింపారు. ఈ ప్రత్యేక బృందాల పోలీసులు వెంటనే రంగంలో దిగి బంజారాహిల్స్‌లోని బండి సంజయ్ నివాసంతో పాటు ఢిల్లీ, కరీంనగర్‌లలోని ఆయన ఇళ్లలోనూ సోదాలు జరిపారు. ఇదే సమయంలో భగీరథ్ మిత్రులు, సన్నిహితుల ఇళ్లలోనూ సోదాలు జరిపారు. గడచిన కొన్ని రోజులుగా భగీరథ్ సన్నిహితంగా వున్న వారి వివరాలు సేకరించిన పోలీసులు అం దులో కొందరిని అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో పాటు భగీరథ్ సెల్‌ఫోన్‌తో పాటు కుటుంబ సభ్యుల ఫోన్‌ల ట్రాకింగ్ ద్వారా ప క్కా సమాచారం సేకరించిన పోలీసులు దాని ఆధారంగా విచారణ చేబట్టారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు భగీరథ్ హైదరాబాద్‌లో నే ఒక మిత్రుడి ఇంట్లో రహస్యంగా వున్నట్లు తెలియడంతో గాలింపు ముమ్మరం చేశారు. దీని తరువాత హిమాయత్‌సాగర్ వద్ద గల పోలీసు అకాడమి ప్రాంతంలో భగీరథ్ వున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. భగీరథ్ అరెస్టు విషయాన్ని సైబరాబాద్ పోలీసు కమిషనర్ ఎం.రమేష్ మీడియాకు వెల్లడించారు. కాగా భగీరథ్ అరెస్టు, అతన్ని హిమాయత్‌సాగర్ నుంచి పేట్ బషీరాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించిన సందర్భంగా పోలీసు స్టేషన్ ఎదుట హైడ్రామా చోటుచేసుకుంది. స్టేషన్ వద్దకు భగీరథ్‌కు సంబంధించి కొందరు అనుచరు లు రాగా వారిని పోలీసులు దూరంగా పంపించి వేశారు. దీని తరువాత భగీరథ్‌ను ఫోక్సో కేసును విచారిస్తున్న సిట్ డిసిపి రితిరాజ్‌తో పాటు ఇతర అధికారులు గంటకు పైగా విచారించిన అనంతరం నేరుగా మెజిస్ట్రేట్ ఎదుట హాజరు పరిచారు. అనంతరం మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు జుడిషియల్ రిమాండుకు తరలించారు.

**చట్టం మీద గౌరవంతో కొడుకును పోలీసులకు అప్పగించాను... బండి సంజయ్ వెల్లడి**

ఇదిలావుండగా చట్టంపై వున్న గౌరవంతోనే తన కుమారుడు పోలీసులకు లొంగిపోయాడని అతని తండ్రి. కేంద్ర మంత్రి బండి సంజయ్ శని వారం రాత్రి మీడియాకు వెల్లడించారు. వాస్తవానికి తన కుమారుడిపై కేసు నమోదైన నాడే పోలీసులకు అప్పగించాలని అనుకున్నానని, అయి తే ఈ కేసులో తాను నిరపరాధినని తన కుమారుడు చెప్పడం, ఇందుకు సంబంధించి ఆధారాలు చూపడంతో కోర్టును ఆశ్రయించామని ఆయన తెలిపారు. కోర్టులో మధ్యంతర బెయిల్ లభించక పోవడంతో లొంగిపోయాడని ఆయన వెల్లడించారు.

## వేగంగా 'దేవాదుల'

>> మొత్తం 34,622 ఎకరాల అవసరంలో 31,963 ఎకరాలు ఇప్పటికే సేకరించగా, ఇంకా 2,659 ఎకరాల భూసేకరణ పెండింగ్‌లో ఉందన్నారు. పెండింగ్ భూసేకరణ కేసులను వెంటనే టోకెన్ దశకు తీసుకెళ్లి పరిహారం చెల్లింపులను వేగవంతం చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ప్రతిపాదిత ఆయకట్టులోని సుమారు 39,651 ఎకరాల ప్రాంతం కొన్ని ప్రాంతాల్లో వేగంగా పట్టణీకరణకు లోనవుతున్నందున, సర్వే ఆధారంగా వాటిని ప్రాజెక్టు కమాండ్ ఏరియా నుంచి తొలగించే ప్రక్రియ కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలిపారు. 2004–2005 లో అప్పటి కాంగ్రెస్ పార్టీ కి చెందిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి హయాంలో 6,016 కోట్ల అంచనా వ్యయంతో మొదలు పెట్టిన దేవాదుల ఎత్తిపోతల పథకం నిర్మాణం గడిచిన బి.ఆర్.ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురి కావడంతో అంచనా వ్యయం 18,400 కోట్ల కు పెరిగిందని ఆయన తెలిపారు.ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై 14,422 కోట్లు ఖర్చు పెట్టామని మరో 3,978 కోట్లతో 2027 డిసెంబర్ మాసంతానికి పూర్తి చేసేందుకు పనులు వేగవంతం చేసినట్లు ఆయన చెప్పారు.మొత్తం మూడు దశలలో చేపట్టిన దేవాదుల ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని 16 ప్యాకేజీలుగా విభజించి నిర్మాణం పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు.మొదటి దశ ద్వారా 1.23 లక్షల ఎకరాలకు రెండో దశ ద్వారా 1.93 లక్షల ఎకరాలకు మూడో దశ ద్వారా 2.39 లక్షల 3ఎకరాలకు సాగునీరు అందించాలన్నది ప్రభుత్వ సంకల్పమని ఆయన చెప్పారు.20 పంప్ హౌజ్ లు,642 కిలోమీటర్ల పైపు లైమన్లు 57.16 కిలోమీటర్ల సొరంగ మార్గం,20 రిజర్వాయర్లు,306 ప్రధాన కాలువలు,2,185 కిలోమీటర్లు పంపిణీ కాల్వలకు ఈ ప్రాజెక్టు విస్తరించి ఉందని ఆయన పేర్కొన్నారు.సమ్మక్క బ్యారేజ్ అనుసంధానం వల్ల ఏడాది పొడవునా నీటి లభ్యత దాదాపు నిరంతరంగా ఉండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన చెప్పారు.ప్రస్తుతం ప్రాజెక్టు పనులు 87.70 శాతం పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. ప్రధాన పంప్ హౌసులు, పైప్‌లైన్ వ్యవస్థలు, సొరంగ తవ్వకాల పనులు ఎక్కువగా పూర్తయ్యాయని చెప్పారు. అయితే కాల్వల లైనింగ్, పంపిణీ కాల్వల పనులు, కొన్ని నిర్మాణాల ఆలస్యం, భూసేకరణ సమస్యలు ఇంకా పూర్తి స్థాయి వినియోగాన్ని అడ్డుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు.ఫేజ్1లోని ప్యాకేజీ45 పూర్తిగా ముగిసిందని, ప్యాకేజీ46 పనులు 96.86 శాతం పూర్తయ్యాయని తెలిపారు. అయితే బొల్లికుంట సమీపంలో 700 మీటర్ల కాల్వ లైనింగ్ పనులు కోర్టు కేసు కారణంగా నిలిచిపోయి వేల ఎకరాలకు సాగునీటి లాభాలు ఆలస్యమవుతున్నాయని ఆయన చెప్పారు.ఫేజ్2లో హెడ్‌వర్క్స్, పంప్ హౌసులు, ప్రధాన పైప్‌లైన్ వ్యవస్థలు ఎక్కువగా పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఆర్.ఎస్. ఘన్‌పూర్ పంపిణీ వ్యవస్థ సిద్ధంగా ఉన్నప్పటికీ తపాసుపల్లి, అశ్వరావుపల్లి, చిట్టకోడూరు పంపిణీ వ్యవస్థల పనులు భూసేకరణ వివాదాలు, కోర్టు కేసుల కారణంగా ఆలస్యమవుతున్నాయని ఆయన వివరించారు.



నెదర్లాండ్స్‌లోని హేగ్‌లో శనివారం ప్రవాస భారతీయుల సమావేశంలో కళాకారులతో ప్రధాని మోడీ

## నెదర్లాండ్స్‌తో ద్వైపాక్షిక వ్యూహం

>> భాగస్వామ్యంపై కీలక చర్చలు జరిగినట్లు మోడీ వెల్లడించారు. ఈ భేటీ అనంతరం ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. రాయల్ ప్యాలెస్‌లో రాజు విలెమ్‌అలెగ్జాండర్, రాణి మాక్సిమాలను కలిశాను. సాంకేతికత, ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి, వాణిజ్యం, జల వనరులు వంటి కీలక రంగాల్లో భారత్‌నెదర్లాండ్స్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడం ఆనందంగా అనిపించింది.అని పేర్కొన్నారు. అలాగే భారత్, నెదర్లాండ్స్ దేశాలు పరస్పర ప్రయోజనాలతో పాటు భవిష్యత్ తరాలకు అనుకూలమైన ప్రపంచ నిర్మాణం అనే ఉమ్మడి లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని మోడీ తెలిపారు. ఇక మోడీ సమక్షంలో టాటా ఎలక్ట్రానిక్స్, ఎఎస్ఎంఎల్ ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి.

## పట్టుబడిన నేపాలీ ముఠా

>> ఉద్దేశంతో దోపిడీకి కుట్ర పన్నారు.ఈ క్రమంలో సబీనా అలియాస్ సునీతను ఇంటి పనిమనిషిగా బాధితుడి ఇంట్లో చేర్పించారని, రాజేష్‌ను ఆమె భర్తగా పరిచయం చేసినట్లు కమిషనర్ వెల్లడించారు. అనంతరం పథకం ప్రకారం ఈ నెల 11న సర్వెంట్ క్వార్టర్స్‌లో మీనా పుట్టినరోజు వేడుక పేరుతో సమావేశమై రాత్రి సమయంలో ఐదుగురు నిందితులు ఇంట్లోకి ప్రవేశించారని తెలిపారు.దంపతులను బెదిరించి, మత్తు పదార్థం ఇచ్చి స్పృహ తప్పించి చేతులు, కాళ్లను ప్లాస్టిక్ టేప్‌లు, బట్టలతో కట్టేసి అల్మారాలు పగులగొట్టి సుమారు 60 తులాల బంగారు ఆభరణాలు, 15 కిలోల వెండి వస్తువులు, రెండు మొబైల్ ఫోన్లు, 3 వేల అమెరికన్ డాలర్లు నగదు సహా భారీ మొత్తంలో విలువైన వస్తువులను అపహరించినట్లు పేర్కొన్నారు.దోపిడీ అనంతరం ఆటోరిక్షా, స్కూటర్‌లలో అక్కడి నుంచి పరారైన నిందితులు, అనంతరం రెండు ట్యాక్సీలలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకుని దేశం విడిచి పారిపోవాలని యత్నించినట్లు తెలిపారు. యాప్రాల్ సమీపంలో వదిలివేసిన స్కూటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని చెప్పారు.దర్యాప్తులో నిందితులు మీనా అలియాస్ మమత, రాజేష్‌లపై గతంలో మొయినాబాద్ పోలీస్ స్టేషన్‌లో రాత్రి వేళ గృహ చోరీ కేసు నమోదై ఉన్నట్లు బయటపడిందన్నారు. ఘటనాస్థలంలో సేకరించిన వేలిముద్రలు, శాస్త్రీయ ఆధారాల ద్వారా మీనా పాత్ర నిర్ధారణ అయ్యిందని వెల్లడించారు.కేసు ఛేదన కోసం లా అండ్ ఆర్డర్, సీసీఎస్, ఎస్ఓటీ విభాగాలకు చెందిన ఆరు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బెంగళూరు, లక్నో, నేపాల్ సరిహద్దు ప్రాంతాల్లో గాలింపు చేపట్టినట్లు కమిషనర్ తెలిపారు. 250కి పైగా సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించి, సాంకేతిక ఆధారాలు, ఫీల్డ్ ఇంటెలిజెన్స్ సహకారంతో ఐదు రోజులపాటు నిరంతరంగా శ్రమించి నిందితులను పట్టుకున్నట్లు చెప్పారు.సికింద్రాబాద్ రేతిఫైల్ బస్ స్టేషన్ వద్ద ఈ నెల 16న ఉదయం నలుగురు నిందితులు సునీత అలియాస్ సబీనా (28), బిస్వాల్ అలియాస్ విశ్వాల్ (30), కమల్ బహదూర్ చాలౌనే (34), జంకర్ బహదూర్ చాలౌనే అలియాస్ శంకర్ (38)లను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు. వీరంతా నేపాల్‌కు చెందిన వారేనని తెలిపారు.నిందితుల వద్ద నుంచి బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు.కేసును వేగంగా ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందిని కమిషనర్ బి. సుమతి అభినందించారు. కేసు దర్యాప్తులో ప్రతిభ కనబర్చిన సిబ్బందికి తగిన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.

## 'సర్'@ జూన్ 25

>> తెలిపారు. ఫారం ఇచ్చిన వారందరి పేర్లు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో చేర్చుతారని, ఫారం ఇవ్వని ఓటర్ల జాబితా బూత్ వారీగా ప్రదర్శిస్తారని తెలిపారు. డ్రాఫ్ట్ రోల్స్ తర్వాత అభ్యంతరాలను స్వీకరిస్తామని చెప్పారు. పుట్టిన తేదీ ఆధారంగా పత్రాల సమర్పణకు నిబంధనలు వర్తిస్తాయన్నారు. 1987 జులై 1కు ముందు పుట్టిన వారికి ఒకే పత్రం సరిపోతుందని..1987–2004 మధ్యపుట్టిన వారికి తల్లిదండ్రుల వివరాలు కూడా తప్పనిసరి అని చెప్పారు. 2004 తర్వాత జన్మించిన వారికి తల్లిదండ్రుల పత్రాలు తప్పనిసరన్నారు.

**దేశంలో ఇప్పటి వరకు సర్ ప్రక్రియ 10 సార్లు జరిగిందని,**

రాష్ట్రంలో చివరిసారిగా 2002లో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగిందని.రాష్ట్రంలో దాదాపు 25 ఏళ్ల తర్వాత సర్ ప్రక్రియ జరగనుందని వివరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలన్నదే ఎస్ఐఆర్ ఉద్దేశమని సీఈవో సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో 2011 జనాభా ప్రకారం 3కోట్ల 50లక్షల జనాభా ఉందని, అందులో (119 నియోజకవర్గాలలో) 3.39,24,664 ఓటర్లుగా నమోదైనవారు ఉన్నారని, 35,985 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. పొలిటికల్ పార్టీలకు కూడా సర్‌పై సమావేశం ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత డ్రాఫ్ట్ విడుదల చేస్తామని.. అందులో చూసుకొని ఓటర్లు మార్పు, చేర్పులు చేసుకోవచ్చని సీఈవో సుందర్శన్ రెడ్డి వెల్లడించారు. ఓటరు జాబితాలో అనర్హులు లేకుండా చూడటం, అర్హులకు చోటు కల్పించడమే సర్ (ఎస్ఐఆర్) ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. ప్రీ-ఎస్ఐఆర్ ఎలక్టోర్ మ్యాపింగ్ 64.38శాతం పూర్తయిందని, ఈ మేరకు 2,18,39,741 ఓటర్లు కవర్ అయ్యారని పేర్కొన్నారు.

జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే
జూలై 31న డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల
జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాల స్వీకరణ
అక్టోబర్ 1న తుది ఓటర్ల జాబితా విడుదల

## భూముల విలువ పెంపు

>> పొంగులేటి వివరించారు. హైదరాబాద్‌లో 38వేల లబ్ధిదారుల్లో 16 వేలు అక్కడ నివసించట్లేదని తెలిపారు. కేటాయించని ఇళ్లలో ఉండని వారికి ఇప్పటికే నోటీసులు ఇచ్చామని పొంగులేటి తెలిపారు. రెవెన్యూ శాఖలో ప్రజాప్రతినిధులు ప్రధానంగా మూడు రకాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని,వాటి పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా అటవీ,రెవెన్యూ భూములకు సంబంధించిన బోర్డర్ వివాదం సుదీర్ఘంగా నడుస్తోందని గుర్తు చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తక్షణమే సరిహద్దులను ఖరారు చేయాలని డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా అత్యాధునిక రోవర్ల సహాయంతో అటవీ భూములను పూర్తి స్థాయిలో సర్వే చేసి, ఆ నివేదికను సంబంధిత జిల్లా కలెక్టర్లకు సమర్పించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. రాష్ట్రంలో అసైన్డ్ భూములకు సంబంధించి పట్టాలు చేతిలో ఉండి,క్షేత్ర స్థాయిలో సాగు చేసుకోవడానికి భూమి లేని నిరుపేదలను గుర్తించి వారికి తగిన భూమిని చూపించాల్సిందిగా జిల్లా కలెక్టర్లకు సూచించినట్లు మంత్రి పేర్కొన్నారు. సామాన్యులకు ఎంతో కాలంగా భారంగా మారిన సాదాబైనామా రిజిస్ట్రేషన్ లేని సాదా కాగితాల లావాదేవీలు) అంశాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావించి భూ భారతి పోర్టల్‌లో చేర్చిందన్నారు. కాగా పెండింగ్ భూ సమస్యలన్నింటినీ అతి త్వరలోనే పూర్తి స్థాయిలో పరిష్కరించి రైతులకు,భూ యాజమానులకు ఊరట కలిగిస్తామని మంత్రి ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఇదిలా ఉండగా, తెలంగాణలో భూముల మార్కెట్ విలువ (రిజిస్ట్రేషన్ ధరల) పెంపుదలపై రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక అప్‌డేట్ ఇచ్చారు. రాష్ట్రంలో త్వరలోనే శాస్త్రీయ పద్ధతిలో భూముల మార్కెట్ విలువను సవరించబోతున్నామని వెల్లడించారు హైదరాబాద్, దాని చుట్టుపక్కల ప్రాంతాలలో భూముల విలువ భారీగా పెరిగే అవకాశం ఉందని మంత్రి తెలిపారు.

ముఖ్యంగా ఇన్నర్ రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని ప్రాంతాలను ప్రామాణికంగా తీసుకుని ఈ ధరల పెంపు ఉంటుందని వివరించారు. ఈ శాస్త్రీయ సవరణల వల్ల కొన్ని ప్రాంతాలలో మార్కెట్ విలువ కనీసం రూ.15 లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు.గత ప్రభుత్వం ఆర్థికవేత్త అరవింద్ సుబ్రహ్మణ్యం కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా గతంలో రెండు సార్లు భూముల విలువను పెంచిందని మంత్రి గుర్తుచేశారు. అయితే, చివరిగా 2022 ఫిబ్రవరిలో భూముల మార్కెట్ విలువను సవరించారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు ధరల్లో ఎలాంటి మార్పులు చేయలేదని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం బహిరంగ మార్కెట్ ధరలకు, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ ధరలకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

## రోగి నుంచి లక్షన్నర వసూలు.. సస్పెండ్ చేసిన నిమ్స్

# నిమ్స్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి కిడ్నీ దందా

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), మే 16, ప్రభాతవార్త:** నిమ్స్‌లో కిడ్నీలు మార్పిడి చేయిస్తామంటూ రోగుల నుంచి డబ్బులు గుంజుతున్న ఒక ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వ్యవహారం వెలుగుచూసింది. మహ్మద్ నబీల్ అనే వ్యక్తి కిడ్నీలు పాడవ్వడంతో నిమ్స్‌లో 2023 నుంచి డయాలసిస్ చేయించుకుంటున్నాడు. అదే సమయంలో నిమ్స్ రేడియాలజీ విభాగంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి నాగరాజు పరిచయమయ్యాడు. జీవన్‌దాన్‌లో నమోదు చేసుకోకుండానే నెల రోజుల్లో కిడ్నీ మార్పిడి చేయిస్తానంటూ 2023 నవంబరులో బాధితుడిని నమ్మించాడు. ఈ మేరకు నెఫ్రాలజీ విభాగంలో ఉన్న కొందరు వైద్యుల వద్దకు అతన్ని తీసుకెళ్లాడు. కిడ్నీ మార్పిడికి మొత్తం రూ. 2.5లక్షలు ఖర్చవుతుందని చెప్పి అతని వద్ద నుంచి రూ. 1.5లక్షలు ముందుగా వసూలు చేశాడు. రోజులు గడుస్తున్నా కిడ్నీ మార్పిడి చేయించకపోవడంతో వారికి అనుమానం వచ్చి విచారించారు. నిమ్స్‌లో ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. నిందితుడైన నాగరాజును నిలదీయగా లక్ష రూపాయలు చెక్ ఇచ్చాడు. కాగా చాలా రోజులుగా ఈ కిడ్నీ మార్పిడి వ్యవహారం పేరుతో కొందరు దందా కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా కిడ్నీ రాకెట్ దందా అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప కోరారు. ఆసుపత్రిపై బురదజల్లే వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి వ్యవహారం తమ దృష్టికి వచ్చిందని, అతన్ని విధుల్లో నుంచి తొలగించామన్నారు. ఇతరుల పాత్రపై దృష్టి పెట్టామన్నారు. ఈ అంశాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన స్పష్టం చేశారు.



ఆటోను తాడుతో లాగుతున్న కూనంనేని సాంబశివారావు. చిత్రంలో ఇ.టి.నర్సింహ, బి.వెంకటేశం తదితరులు

## పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలకు వ్యతిరేకంగా సిపిఐ నిరసన ప్రదర్శన

**హైదరాబాద్ (సైఫాబాద్), మే 16 ప్రభాతవార్త:** బిజెపి పరిపాలనలో ఉన్నత వర్గాలకు అందుతున్న న్యాయం పేద ప్రజలకు అందడం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రజలపై ప్రేమలు వలకబోసి అనంతరం పన్నుల భారం మోపుతున్నదని విమర్శించారు. దేశంలో ఒకే పన్ను విధానం రద్దు చేసి ఉన్నత వర్గాలకు కొంచం ఎక్కువగా పను న్నలు వసూలు చేసి పేద ప్రజల అభివృద్ధికి తోడ్పాడాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డిజీల్, గ్యాస్‌ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్ నుంచి ఆనేక మంది కార్యకర్తలు వై జంక్షన్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ్మ తదితరులు ఆటోను తాళ్ళతో లాగుతూ, మహిళలు ఖాళీ సిలెండర్లను చూపుతూ వినూత్నంగా ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ అదానీ, అంబాని లాంటి కార్పోరేట్ శక్తులకు నష్టం వాటిల్లుతుందని, వారు నష్టాలను భరించలేరని కాబట్టి నిత్యావసర వస్తువుల ధరలను పెంచి ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. మోదీ పాలనలో ధనికులు సంపాదించకుంటూ పోతూనే ఉన్నారని, సంపాదన లేని పేదలు ఇంకా పేదరికంలో మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచంలో 4వ ఆర్థిక వ్యవస్థలోకి భారత్ వెళ్ళిందని గొప్పలు చెపుతున్న మోదీ, బంగారం, పెట్రోల్, డిజీల్, వంట నూనె తదితర వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని పిలుపునివ్వడం దేనికి సంకేతమని సాంబశివరావు ప్రశ్నించారు. మోదీకి పాలన చేతగాక ప్రజల రక్తమాంసాలను పిక్కుతింటున్నారని దుయ్యబట్టారు.

గతంలో పి.వి.నరసింహారావు, మన్మోహన్‌సింగ్ ఆర్థిక సంస్క రణలు తీసుకువచ్చి ప్రజలపై భారాలు పడకుండా దేశాన్ని పాలించారని గుర్తు చేశారు. తెలంగాణలో బిజెపి అధికారంలోకి రాకుండా అడ్డుకునే శక్తి సిపిఐకి ఉందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇ.టి.నర్సింహ్మతోపాటు నాయకులు పల్లె నరసింహా, ఛాయాదేవి, స్టాలిన్, ప్రేమ్‌పావని, బి.వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## మళ్లీ దాడులకు ఉసిగొల్పితే పాకిస్థాన్ అనేది భూమ్మీదే ఉండదు

### ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ, మే 16:** ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చారు. ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదులను పోషించి, వాళ్లను ఇండియా మీదకు ఉసి గొల్పుతే, అప్పుడు ఆ దేశం ఈ భూమి మీద ఉండాలా లేదా అన్న అంశాన్ని వాళ్లే డిసైడ్ చేసుకోవాల్సి ఉం టుం దన్నారు. చరిత్రలో ఆ దేశానికి స్థానం ఉండాలంటే ఉగ్రవాదులను పెంచి పోషించరాదన్నారు. మానేక్‌షా సెం టర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లా డారు. ఒకవేళ ఆపరేషన్ సింధూర్ చేపట్టడానికి దారి తీసిన పరిస్థితులు మళ్లీ వస్తే ఏం చేస్తారని ఆయన్ను ప్రశ్నించారు. జనరల్ ద్వివేది తన వ్యాఖ్యల్లో పాకిస్థాన్‌కు నేరుగా వార్నింగ్ ఇచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఇండియా నిలుస్తుందన్నారు. గత ఏడాది మే 7వ తేదీన పాక్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన విషయం తెలిసిందే.



పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత పాక్ దాడులు చేసినా.. ఇండియా వాటిని తిప్పికొట్టింది. సుమారు 88 గంటల పాటు రెండు దేశాలు యుద్ధం కొనసాగించాయి. మే 10వ తేదీ రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ జరిగింది.

## ప్రజా సహకారంతో దేశంలోనే

# హైదరాబాద్ రైల్వే వ్యవస్థను అత్యుత్తమంగా తీర్చిదిద్దుతాం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (మలక్‌పేట, చంద్రాయణగుట్ట) మే 16, ప్రభాతవార్త:** ప్రజల సహకారంతో హైదరాబాద్ రైల్వే వ్యవస్థను దేశంలోనే అత్యుత్తమంగా తీర్చి దిద్దుతామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మలక్‌పేట, ఉప్పుగూడ రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న ఆధునీకరణ పనులను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాద్ పాతబస్తీ ప్రాంతంలో జరుగుతున్న రైల్వేస్టేషన్ల ఆధునీకరణ పనులను పరిశీలించేందుకు మలక్‌పేట్, ఉప్పుగూడ రైల్వే స్టేషన్లను సందర్శించామన్నారు. కాలక్రమేణా వాటి ప్రాధాన్యత తగ్గినా, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో మళ్లీ ఈ స్టేషన్లను ఆధునిక సదుపాయాలతో పునరుద్ధరిస్తున్నామని వివరించారు. ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉండేలా లిఫ్ట్‌లు, ఎస్కలేటర్లు, విస్తృతమైన ప్లాట్‌ఫారమ్‌లు, ప్లాట్‌ఫారమ్ షెల్టర్లు, మెరుగైన పార్కింగ్, సర్క్యులేటింగ్ ఏరియా, ఆధునిక వెయిటింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. తాను విద్యార్థిగా ఉన్న రోజుల నుంచే ఉప్పుగూడ, మలక్‌పేట్ స్టేషన్లను ప్రజలు ఎంతగా ఉపయోగించుకునేవారో చూశానని, ఇప్పుడు మళ్లీ ఆ స్టేషన్లకు పూర్వవైభవం తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తోందని తెలియ జేశారు. హైదరాబాద్ నగరంలో రైల్వే నెట్‌వర్క్ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఎంఎంటీఎస్ రెండో దశ పనులను వేగవంతంగా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ విస్తరణ పనులు కొనసాగుతు న్నాయని, కొమురవెల్లి మల్లన్న భక్తులకు మెరు గైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు కొత్త కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను నిర్మించామని, ఇప్పటికే 100 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఈ నెల చివరి వారంలో లేదా వచ్చే నెల మొదటి వారంలో ఆ స్టేషన్‌ను ప్రజలకు అంకితం చేయనున్నమని పేర్కొన్నారు. సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ. 720 కోట్లతో ప్రపంచస్థాయి ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నమని, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ తరహాలో సికిందరాబాద్ స్టేషన్ రూపుదిద్దుకుంటోందని వివరించారు. అదేవిధంగా నాంపల్లి రైల్వే స్టేషన్‌ను కూడా రూ. 350 కోట్లతో ఆధునీకరిస్తున్నామన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సమాన అభివృద్ధి అందించడమే మా లక్ష్యమన్నారు.



మలక్‌పేట, ఉప్పుగూడ రైల్వేస్టేషన్ల ఆధునీకరణ పనులను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు

# టిజిఆర్‌జెసి ఎంట్రన్స్ టెస్ట్ ఫలితాలు విడుదల

### వెబ్‌సైట్‌లో ఫలితాలు
### రేపటి నుంచి మెరిట్ కార్డులు జారీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని జనరల్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలతోపాటు, 93 కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు(కేజీబీవీ)ల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన టీజీ ఆర్‌జేసీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్(టీజీఆర్‌జేసీ సెట్)-2026 ఫలితాలను శనివారం విడుదల చేశారు. ఫలితాలను రెసిడెన్షియల్ గురుకుల సొసైటీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు సొసైటీ కార్యదర్శి రమణ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెబ్ సైటు ద్వారా తమ హాల్ టికెట్ నెంబరు, పుట్టిన తేది నమోదు చేసి రేపటి(సోమవారం) నుండి మెరిట్ కార్డులను పొందవచ్చున్నారు. కేజీబీవీ, టీజీఆర్‌జేసీ కొరకు దరఖాస్తు చేసుకొన్న బాలికలు మాత్రమే తాము చేరబోవు జూనియర్ కళాశాలని మెరిట్ కార్డు పొందు సమయములో కేజీబీవీనీ లేకపోతే టీజీఆర్‌జేసీనా అని నమోదు చేసి తమ మెరిట్ కార్డు పొందవచ్చునని సూచించారు. మెరిట్, రిజర్వేషన్ ఆధారంగా వారు కోరుకున్న జూనియర్ కళాశాలలో ఎన్నికైన అభ్యర్థులకు ప్రవేశము కొరకు సమాచారమును తమ మొబైల్ ఫోనుకు పంపించబడుతుందని తెలిపారు. టీజీఆర్‌జేసీ ప్రవేశ పరీక్ష ఈ నెల 3(ఆదివారం)న ప్రశాంతంగా జరిగింది. పరీక్షకు 77.77 శాతం మంది హాజరయ్యారు. ఈ నెల 3న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించారు. ఎంట్రన్స్ టెస్ట్‌కి 76,174 మంది దరఖాస్తు చేసుకోగా ..వారిలో 59,244 మంది హాజరయ్యారు. ఇంటర్‌లో ఇంగ్లీషు మీడియంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపుల్లో అడ్మిషన్లను తీసుకోనున్నారు. 35 గురుకుల కాలేజీల్లో 3000 సీట్లు అందుబాటులో ఉండగా.. 93 కేజీబీవీల్లో 3700 సీట్లు అందు బాటులో ఉన్నాయి. ప్రవేశ పరీక్ష కోసం మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్, కరీంనగర్, హనుమకొండ, ఖమ్మం, నల్గొండ, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో, అభ్యర్థులకు 317 సెంటర్లు ఏర్పాటు చేశారు.

## రేపు లాసెట్, పిజి లాసెట్ పరీక్షలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు లా కాలేజీల్లో మూడు సంవత్సరాలు, 5 సంవత్సరాల కోర్సులో ప్రవేశాల కోసం నిర్వహించే లా సెట్-2026 పరీక్షను, పీజీ లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పీజీ లాసెట్-2026 పరీక్షను రేపు(సోమవారం) నిర్వహించనున్నారు. లాసెట్, పీజీ లాసెట్‌కి 66,620 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 12 నుంచి అభ్యర్థుల హాల్ టికెట్ల డౌన్‌లోడ్‌కి అవ కాశం కల్పించారు. ఉదయం రెండు సెషన్‌లలో మూడు సంవత్సరాల లా కోర్సు పరీక్షను నిర్వహించనున్నారు.

మొదటి సెషన్‌ను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు, రెండో సెషన్‌ను మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 2 గంటల వరకు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌లో సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు 5 సంవత్సరాల లా కోర్సుతోపాటు పీజీలో అడ్మిషన్ల కోసం పరీక్షను నిర్వహించనున్నారు.

3 సం వత్సరాల లా కోర్సులో ప్రవేశాల కోసం 47,400 దరఖాస్తులు రాగా, 5 సంవత్సరాల లా కోర్సులో ప్రవేశాల కోసం 14,020 దరఖాస్తులు వచ్చా యి. పీజీ లా కోర్సులో ప్రవేశాల కోసం 5200 దరఖాస్తులు వచ్చాయి.

# విశ్రాంత హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్రయ్య కన్నుమూత

### తెలంగాణ రాష్ట్ర మానవ హక్కువ కమిషన్ తొలి చైర్మన్‌గా చేసిన చంద్రయ్య
### సిఎం రేవంత్‌సహా పలువురు ప్రముఖుల సంతాపం

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), మే 16, ప్రభాతవార్త:** విశ్రాంత హైకోర్టు న్యాయ మూర్తి, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్(టీహెచ్‌ఆర్సీ) తొలి చైర్మన్ జస్టిస్ గుండా చంద్రయ్య(72) కన్నుమూశారు. కొంత కాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడు తున్న ఆయన జూబ్లీహిల్స్‌లోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆయన అంత్య క్రియలను ఆదివారం జూబ్లీ హిల్స్ మహాప్రస్థానంలో నిర్వహిం చనున్నారు. మంచిర్యాల జిల్లా తిమ్మా పూర్‌లో ఆయన 1954లో జన్మించారు. తిమ్మాపూర్‌లో మూడో తరగతి వరకు, తపలాపూర్‌లో పదో తరగతి పూర్తిచేసి అదిలాబాద్‌లోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళా శాలలో బీఏ పూర్తి చేశారు. ఆయన ఉస్మా నియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బి, ఎల్ఎల్ఎం, ఎంఎ పొలిటికల్ సైన్స్ పూర్తి చేశారు. 1980 నవంబరు 6న ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ప్రారంభమైంది. హైకోర్టు లోక్ అదాలత్ సభ్యుడిగా, పలు జిల్లాల్లో జడ్జిగా, ఏపి జ్యుడిషియల్ అకాడమీ అధ్యక్షుడిగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్‌గా పని చేశారు. 1991 నుంచి 1995 వరకు, 1999 నుంచి 2022 వరకు సాంఘిక సంక్షేమ, మున్సిపల్ శాఖలకు ప్రభుత్వ న్యాయవాదిగా పనిచేశారు. 2005 మే 26న హైకోర్టు అదనపు న్యాయూమర్తిగా నియమితులై 2006 ఫిబ్రవరి 20న శాశ్వత న్యాయమూర్తిగా నియ మితులయ్యారు. ఆయన హైకోర్టు న్యాయమూర్తిగా 2016 మేలో పదవీ విరమణ చేశారు. 2019లో రాష్ట్ర మాన హక్కుల కమిషన్ తొలి చైర్మన్‌గా నియ మితులయ్యారు. మూడేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. ఆయన 2020లో మానవ హక్కుల కమిషన్ చైర్మనన హోదాలో పేదలు, మహిళలు, దివ్యాంగులు, చిన్నపిల్లల హక్కుల పరిరక్షణకు చేస్తున్న కృషికి గుర్తింపుగా నెల్సన్ మండేలా అవార్డు, న్యాయమూర్తిగా హైకోర్టులో మావ న హక్కుల కోసం నిరంతం సేవలు అందిస్తూ మానవ హక్కుల పట్ల ఎంతోమందిని జాగృతం చేసిన ఆయనకు యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ అవార్డు-2020 అందుకున్నారు. దళిత వర్గాల నుంచి తొలి హైకోర్టు న్యాయమూర్తిగా ఆయన గుర్తింపు సాధించారు.



**చంద్రయ్య మృతి పట్ల సిఎం సంతాపం**

జస్టిస్ గుండా చంద్రయ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వివిధ శాఖలకు స్టాండంగ్ కౌన్సిల్‌గా, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ సభ్యుడిగా, ప్రభుత్వ న్యాయవాదిగా న్యాయ రంగంలో ఆయన అనేక సేవలందించారన్నారు. సామా జిక అసమా నతలు, మానవహక్కుల ఉల్లం ఘనల వంటి అంశాలపై అనేక చారిత్రాత్మక తీర్పులు వెలు వరించినట్లు సిఎం గుర్తుచేశారు. ఆయన మరణం న్యాయవ్యవస్థకు తీరని లోటని అన్నారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలి పారు. జస్టిస్ చంద్రయ్య మరణం న్యాయ రంగా నికి, సమాజానికి తీరనిలోటని పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్య విలు వలను ఆయన పరిరక్షించారని, మానవ హక్కు లను కాపాడాడని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన మృతిపట్ల ఇఆర్ అంబేడ్కర్ మెమోరి యల్ ట్రస్టు, దళిత, బహుజన సంఘాలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంఘాలు, ప్రజాసంఘాలు తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశాయి.

## బోరుగుంతలో పడ్డ మనవడు

### కాపాడబోయి తాత మృతి.. బాలుడు క్షేమం

**మిర్యాలగూడ, మే 16, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో శనివారం ఉదయం విషాదం చోటు చేసుకుంది. వివరాలు పరిశీలిస్తే గ్రామ ఉప సర్పంచ్ కంటు నాగమ్మ భర్త పెద్ద వెంకన్న(55) కి గ్రామంలో వ్యవసాయ భూమి ఉంది. శనివారం పొలం పనులు చేసేందుకు వెళ్లిన వెంకన్నతో మనువడు హేమాన్స్, మనవ రాలు వెళ్లారు. వెంకన్న పొలం పనుల్లో నిమగ్నం కాగా మనవడు హేమాన్ష్ బోరు కేసింగ్ పక్కన ఉన్న ఊట గుంతలో పడి పోయాడు. ఇది గమనించిన బాలుడి సోదరి కేకలు వేయగా తాత వెంకన్న బాలుడిని బయటకు తీసే క్రమంలో ప్రమాద వశత్తు గుంతలో తల కిందులుగా పడ్డాడు. దీంతో ఊపిరి ఆడక వెంకన్న మృతి చెందగా మనవడు హేమాన్స్ ని స్థానికులు బయటకు తీశారు.



ఘటనా స్థలానికి మిర్యాలగూడ డి.ఎస్.పి కె రాజశేఖర్ రాజు, సీఐ పీ యన్డి ప్రసాద్, తాసిల్దార్ శ్రీనివాస్, మిర్యాలగూడ రెవిన్యూ అధికారులు, రూరల్ పోలీసులు బోరు గుంతలోంచి తాత, మనవడిని బయటకు తీశారు. అనంతరం బోరు కేసింగ్ పక్కన ఉన్న గుంతను పూడ్చి వేశారు. వెంకన్న మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. భార్య నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు గ్రామీణ ఎస్సై లక్ష్మయ్య తెలిపారు. వెంకన్న మృతదేహాన్ని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ జిల్లా నాయకులు బంటు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ టి. రాములు పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి వస్కుల సూర్యం, కన్నె కంటి రామకృష్ణ, రామాచారి లు మృతదేహాన్ని పరామర్శించి సంతాపం చేశారు.

# నేడు ఎప్‌సెట్ ఫలితాలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలే జీల్లో 2026-27 విద్యాసంవత్సరానికి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేం దుకు నిర్వహించే ఈఏపి(ఎ్) సెట్-2026కి సంబంధించిన ఫలితాలను నేడు(ఆదివారం) విడుదల చేయనున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు జేఎన్‌టియు క్యాంపస్‌లో ప్రభుత్వ సలహాదారు కె కేశవరావు విడుదల చేయనున్నారని ఎప్ సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్‌సెట్-2026 పరీక్షలు ఈ నెల 4 నుంచి 11 వరకు జరిగాయి. ఈ నెల 4, 5 తేదిల్లో అగ్రి కల్చర్, ఫార్మసీ పరీక్షలను నిర్వహించగా.. ఈ నెల 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహించారు. అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షల కోసం 106 కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఇంజనీరింగ్ పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 125 పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఎప్ సెట్-2026కి 3,01,203 దరఖాస్తులు రాగా, వాటిలో ఇంజనీరింగ్‌కి 2,10,318 దరఖాస్తులు, అగ్రికల్చర్, ఫార్మసీకి 90,569 దరఖాస్తులు వచ్చాయి.


**దక్షిణ మధ్య రైల్వే**
Follow us on X @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

**బహిరంగ ఇ-టెండర్ ప్రకటన నం. CAO/Con/RSP/SC/04/2026-క్యాపిటల్ (పనులు) తేది : 09/11.05.2026** PUB/247

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశాల మేరకు, దిగువ సంతకం చేసిన అధికారి, 02/06/2026 తేదీన ఉదయం 11:00 గంటల వరకు కింది పనుల కోసం ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

1. ఇ-టెండర్ నం. : CONST-CAO-RSP-26-010 పని పేరు : SW I: సికింద్రాబాద్ డివిజన్ : KZJ-BZA సెక్షన్ : పందిళ్లపల్లి మరియు ఖమ్మం స్టేషన్ల మధ్య LC.No.95 స్థానంలో 2-లేన్ల ROB నిర్మాణ ప్రతిపాదన. SW II: సికింద్రాబాద్ డివిజన్ : KZJ-BZA సెక్షన్ : బోనకల్ మరియు మోటుమర్రి స్టేషన్ల మధ్య LC.No.120 స్థానంలో 2-లేన్ల ROB నిర్మాణ ప్రతిపాదన. **సుమారు టెండర్ విలువ** : (రూ) 104,05,44,785.96 **బయానా** : (రూ) 2,08,10,900.00 **పూర్తి చేయు కాలం (నెలల్లో)** : 18 **లోపాల బాధ్యత కాలం (నెలల్లో)** : 48

2. ఇ-టెండర్ నం. : CONST-CAO-RSP-26-011 పని పేరు : SW I: విజయవాడ డివిజన్ BZA-VSKP సెక్షన్ : ఒంగోలు మరియు కరవాడి స్టేషన్ల మధ్య LC.No.213 స్థానంలో ROB నిర్మాణ ప్రతిపాదన SW II: విజయవాడ డివిజన్ GDR-BZA సెక్షన్ : తెనాలి మరియు నిడుబ్రోలు స్టేషన్ల మధ్య LC.No.275 స్థానంలో 2-లేన్ల ROB నిర్మాణ ప్రతిపాదన. SW III: విజయవాడ డివిజన్ GDR-BZA సెక్షన్ : తెనాలి మరియు నిడుబ్రోలు స్టేషన్ల మధ్య LC.No.278 స్థానంలో 2-లేన్ల ROB నిర్మాణ ప్రతిపాదన. SW IV: విజయవాడ డివిజన్: GDR - BZA సెక్షన్: తెనాలి మరియు నిడుబ్రోలు స్టేషన్ల మధ్య గల LC.No.281 స్థానంలో 2-లేన్ల R.O.B నిర్మాణం. **సుమారు టెండర్ విలువ:** (రూ) 188,56,25,880.21 **బయానా** : (రూ) 3,77,12,500.00 **పూర్తి చేయు కాలం (నెలల్లో)**: 18 **లోపాల బాధ్యతా కాలం (నెలల్లో)**: 48

3. ఇ-టెండర్ నం. : CONST-CAO-RSP-26-012 పని పేరు: SW I: విజయవాడ డివిజన్, BZA-VSKP సెక్షన్: గొల్లప్రోలు మరియు రవికంపాడు స్టేషన్ల మధ్య గల LC.No.436 స్థానంలో ప్రతిపాదిత 2-లేన్ల R.O.B నిర్మాణం. SW II: విజయవాడ డివిజన్, BZA-VSKP సెక్షన్: అన్నవరం యార్డులో గల LC.No.441 స్థానంలో ప్రతిపాదిత R.O.B నిర్మాణం. SW III: విజయవాడ డివిజన్, BZA-VSKP సెక్షన్: హంసవరం మరియు తుని స్టేషన్ల మధ్య గల LC.No.447 స్థానంలో ప్రతిపాదిత R.O.B నిర్మాణం. **సుమారు టెండర్ విలువ:** (రూ) 189,37,66,255.73 **బయానా** : (రూ) 3,78,75,300.00 **పూర్తి చేయు కాలం (నెలల్లో)** : 18 **లోపాల బాధ్యత కాలం (నెలల్లో)**: 48

4. ఇ-టెండర్ నం. : CONST-CAO-RSP-26-013 పని పేరు SW I: విజయవాడ డివిజన్, BZA-VSKP సెక్షన్: నర్సీపట్నం మరియు రేగుపాలెం స్టేషన్ల మధ్య LC.No.469 స్థానంలో ప్రతిపాదించిన 2-లేన్ల R.O.B నిర్మాణం. SW II: విజయవాడ డివిజన్, BZA-VSKP సెక్షన్: ఎలమంచిలి మరియు అనకాపల్లి స్టేషన్ల మధ్య LC.No.482 స్థానంలో ప్రతిపాదించిన 2-లేన్ల R.O.B నిర్మాణం. **సుమారు టెండర్ విలువ** : (రూ) 97,60,58,058.43 **బయానా** : (రూ) 1,95,21,200.00 **పూర్తి చేయు కాలం (నెలల్లో)** : 18 **లోపాల బాధ్యత కాలం (నెలల్లో)** : 48

1 టెండరుదారులు ఇ-టెండరింగ్ విధానం ద్వారా మాత్రమే పాల్గొనాలి; మాన్యువల్ ద్వారా సమర్పించే ప్రతిపాదనలు పరిగణించబడవు.
2 టెండర్ నిబంధనలు/ఇతర వివరాలు IREPS వెబ్‌సైట్ ireps.gov.in లోని టెండర్ డాక్యుమెంట్లలో అందుబాటులో ఉన్నాయి. వాటిని అక్కడి నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఏవైనా మార్పులు ఉంటే వీక్షించవచ్చు మరియు పైన పేర్కొన్న వెబ్‌సైట్ ద్వారానే టెండర్లలో పాల్గొనవచ్చు.
3 టెండర్లలో పాల్గొనదలచిన వారందరూ బయానా మొత్తాన్ని ఆన్‌లైన్ చెల్లింపులు/ BG ద్వారా మాత్రమే చెల్లించాలని కోరడమైనది.
4 ఈ టెండర్ ప్రకటన, దక్షిణ మధ్య రైల్వేలోని CAO/Construction/RSP కార్యాలయంలో ఉన్న నోటీసు బోర్డుపై కూడా ప్రదర్శించబడింది; దీనిని పని దినాలన్నింటిలోనూ వీక్షించవచ్చు.
5 ఎటువంటి కారణం చూపకుండానే టెండర్‌ను రద్దు చేసే హక్కు రైల్వేకు ప్రత్యేకంగా ఉంది.
6 టెండర్లలో పాల్గొనదలచిన వారందరూ తమ GSTIN గుర్తింపు సం.లు పొంది, వాటిని తమ టెండర్ ప్రతిపాదనతో పాటు సమర్పించాలని సూచించడమైనది.

డిప్యూటీ ఎలక్ట్రికల్ / Const / RSP / సికింద్రాబాద్

**టెండర్ ప్రకటన నం: 07/2026 తేది : 15.05.2026 సప్లయ్ ఆఫ్ స్టోర్స్ ఐటమ్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు** PUB/253

కింది టెండర్లు ఆన్‌లైన్‌లో ఆహ్వానించబడ్డాయి. టెండర్లు దాఖలు చేసేవారు www.ireps.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించి, తమ బిడ్లను ఆన్‌లైన్‌లో సమర్పించవలసిందిగా కోరడమైనది. టెండర్ వివరణ, పరిమాణం, బయానా మరియు SD వివరాలను వెబ్‌సైట్‌లో చూడవచ్చు. మాన్యువల్‌గా సమర్పించిన బిడ్లు ఆమోదించబడవు. తపాలా ద్వారా పంపే బిడ్లు పరిగణనలోకి తీసుకోబడవు. టెండర్ గడువు తేదీన మధ్యాహ్నం 14:30 గంటలకు టెండర్ల స్వీకరణ ముగుస్తుంది. "అన్ని స్వదేశీ బిడ్ల విషయంలో, బయానాని www.ireps.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే స్వీకరించడం జరుగుతుంది."

| టెండర్ నం. | సంక్షిప్త వివరణ |
| --- | --- |
| 67255011A | డీజిల్ జనరేటర్ సెట్ 400 KVA, AMF ప్యానెల్‌తో సహా |
| LH265680 | 24-పిన్ హెవీ డ్యూటీ కనెక్టర్ |
| LY265072A | టెండర్‌తో జతచేసిన నిర్దేశాల ప్రకారం డ్రోన్ కెమెరా |
| LN265056 | ఎవాపరేటర్ మరియు కండెన్సర్ కాయిల్ సరఫరా |
| 82255015B | HQ-MED-GTE- అధునాతన లాపరోస్కోప్ సెట్ |
| 33261145 | LHB FIAT బోగీ కోసం బ్రేక్ బీమ్ |
| 25264831 | ప్రోగ్రామ్ చేయబడిన స్విచ్‌ల సెట్ |
| 25264632 | Tap changer కోసం AOH కిట్ |
| 82255019A | HQ-MED-GTE అధునాతన Apheresis వ్యవస్థ |
| 81261005 | ఐనోకులం బ్యాక్టీరియా సరఫరా |
| 60266185 | సింగిల్ పీస్ స్ప్రింగ్ కలిగిన, తిరిగి వినియోగించ దగిన సీల్ నట్ సేకరణ |
| LH265746 | ఇడ్డీ కరెంట్ అరైమ్ పరికరాలు |
| 33261639 | జంక్షన్ బాక్స్ |
| LH265747 | పోర్టబుల్ లిఫ్ట్ పరికరాల సరఫరా మరియు కమీషనింగ్ |
| 38262285 | 'K' రకం కంపోజిషన్ బ్రేక్ |
| 38261004 | బాడీ సైడ్ అమరిక |
| 60266277 | (RDSO Drg. T-3913 ప్రకారం) ప్లేట్ స్క్రూ సేకరణ |
| 60265488A | వివిధ రకాల ప్రత్యేక రబ్బర్ ప్యాడ్స్ సేకరణ |
| 66266425 | Plasser తయారీకి చెందిన ట్రాక్ మెషీన్ విడిభాగాలు |
| 56265215 | 20 జతల x 0.63mm PIJF కేబుల్ సేకరణ |
| 6026PT022 | ధర ఒప్పందం (RC) తయారీ మరియు సరఫరా (1) RDSO Drg No. T-4322/3738 (2) RDSO Drg No. T-8749 & T-8750 (Alt.1) |

గమనిక : టెండర్ల గడువు తేదీలు ప్రారంభం: SL.No.01 on dt.05.06.2026. SL.No. 02 on dt. 25.05.2026. SL.No.03 dt. 29.05.2026. SL.No.04 on dt. 01.06.2026. SL.No.05 to 08 on dt 04.06.2026. SL.No.09 to 11 on dt08.06.2026. SL.No.12 on dt.09.06.2026. SL.No.13on dt.10.06.2026. SL.No.14 on dt.11.06.2026. SL.No.15&16on dt.15.06.2026. SL.No.17&18 on dt.16.06.2026. SL.No.19&20.on dt.22.06.2026. SL.No.21 on dt.29.06.2026.

సవరణ
1) టెండర్ ప్రకటన నం. 02/2026, తేదీ 10.04.2026 నాటి టెండర్ నం. 35261014 యొక్క గడువు తేదీ 07.05.2026 గా ఉన్నదానిని, 21.05.2026 గా చదవగలరు.
2) టెండర్ ప్రకటన నం. 06/2026, తేదీ 08.05.2026 నాటి టెండర్ నం. 29261003 యొక్క గడువు తేదీ 29.05.2026. ELS/LGD కు సంబంధించి, పరిమాణం 27 నుండి 65 నంబర్లకు పెంచబడింది. పైన పేర్కొన్న టెండర్లే కాకుండా, రూ. 50 లక్షల కంటే ఎక్కువ విలువ కలిగిన ఇతర టెండర్లు కూడా ఉన్నాయి. వివరాల కోసం, దయచేసి పైన పేర్కొన్న రైల్వే వెబ్‌సైట్‌ను సందర్శించండి.

ప్రిన్సిపాల్ చీఫ్ మెటీరియల్స్ మేనేజర్ / సికింద్రాబాద్

**ఇ-టెండర్ నం.లు Dy.CE-GS-BZA-04-2026-27 ఆహ్వానిస్తూ టెండర్ ప్రకటన (ireps.gov.in ద్వారా)** PUB/249

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతి శక్తి, దక్షిణ మధ్య రైల్వే, విజయవాడ వారు భారత రాష్ట్రపతి తరపున, ఈ క్రింది పనుల కోసం 'ఓపెన్ టెండర్' / 'సింగిల్ ప్యాకెట్' / 'రెండు ప్యాకెట్ల' పద్ధతిలో ఇ-టెండర్లను ఆహ్వానిస్తున్నారు:

1. టెండర్ నం. మరియు తేదీ: Dy. CE-GS-BZA-04-2026-27, తేదీ: 12.05.2026 పని వివరణ: విజయవాడ డివిజన్: LC తొలగింపు పనులు, ట్రాఫిక్ సదుపాయాల పనులు, వర్క్‌షాప్ పనులు, స్టేషన్ అభివృద్ధి పనులు వంటి ప్రస్తుతం జరుగుతున్న మరియు భవిష్యత్తులో మంజూరయ్యే పనులకు; అలాగే విజయవాడ డివిజన్‌లోని గతి శక్తి విభాగం చేపట్టే ఇతర ఏ పనికైనా PSSA [illegible] 124057460.08 బయానా: (రూ) 770300/- పూర్తి చేయు కాలం: 36 నెలలు టెండర్ [illegible] ముగింపు తేదీ & సమయం: 09.06.2026 15.00 గంటలకు
1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కోసం, దయచేసి https://ireps.gov.in వెబ్‌సైట్‌ను [illegible]
2. టెండర్ సమర్పణ / బిడ్డింగ్ కాలం [illegible] గమనిస్తూ ఉండాలి.

డిప్యూటీ చీఫ్ ఇంజనీర్, గతి శక్తి విజయవాడ

**ఇ-టెండర్ నం. 10-GSU -26-27-Sr. DEE-M-HYB &11-REV -26-27-Sr.DEE-M-HYB.**

భారత రాష్ట్రపతి తరపున మరియు వారి ఆదేశాల మేరకు, Sr.DEE/M/HYB వారు ఈ క్రింది టెండర్లను [illegible] 09-06-2026, 16:00 గంటలు [illegible]

1. టెండర్ నం.: 10-GSU -26-27-Sr.DEE-M-HYB: పని వివరణ: హైదరాబాద్ డివిజన్: 1) గతి శక్తి : జానకంపేట (JKM) – నవీపేట (NVT) స్టేషన్ల మధ్య కి.మీ. 455/100-200 వద్ద ఉన్న LC నం. 190A స్థానంలో 2-లేన్ల ROB [illegible] 2) SC-MUE సెక్షన్: [illegible] కి.మీ. 482/900-483/0 వద్ద LC నం. 198 స్థానంలో 2-లేన్ల ROB నిర్మాణం [illegible] సుమారు ధర: (రూ) 3,18,30,016/- బయానా: (రూ) 6,36,600/- పూర్తి చేయు కాలం: 12 నెలలు ముగింపు తేదీ: 09-06-2026
2. టెండర్ నం.: 11-REV -26-27- Sr.DEE-M -HYB: పని వివరణ: హైదరాబాద్ డివిజన్: [illegible] 3 సంవత్సరాల కాలానికి. సుమారు ధర: (రూ) 60,16,130/- బయానా: (రూ) 1,20,300/- పూర్తి చేయు కాలం: 36 నెలలు ముగింపు తేదీ: 09-06-2026

వెబ్‌సైట్ వివరాలు: www.ireps.gov.in

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, M/హైదరాబాద్

A293

తదుపరి టెండరు నిబంధనలు/వివరాలు మరియు టెండరు డాక్యుమెంట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.



తెలంగాణ ప్రభుత్వం
**మునిసిపల్ కౌన్సిల్ కార్యాలయం : చేర్యాల, సిద్దిపేట జిల్లా**
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన నం.: E1/603/2026, E1/589/2026, E1/679/2026, E1/678/2026 మొత్తం పనుల సంఖ్య: 4 నం.లు. బిడ్ దాఖలు ప్రారంభ తేదీ మరియు సమయం: 16.05.2026 మ.12.00 గం. వద్ద. బిడ్ దాఖలు ముగింపు తేదీ మరియు సమయం: 21.05.2026 మ.12.00 గం. వద్ద. మరింత ఎక్కువ సమాచారానికి కమిషనర్ కాంట్రాక్ట్: 9491018886, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్: 9398881464. ఇ-మెయిల్: cherialmunicipality@gmail.com

సం/- కమిషనర్, చేర్యాల మునిసిపాలిటీ

DIPR.No.2498-PP/CL/Advt/1/2026-27, తేది: 16.05.2026



**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

Tender Notice No. 02/2026-27 / SE (W-V) / EE (ANAKAPALLI) / DB / GVMC, Dt. 15-05-2026

Number of Works - 01 | Value of works : Rs. 104.64 Lakhs
Tender Opening Date : 15.05.2026
Closing Date : 01.06.2026

Note : Further details at http://www.tender.apeprocurement.gov.in

O/o the EE-AKP Cell : 7386957240

For COMMISSIONER, (GVMC)

# వ్యవసాయ రంగంపై పెట్రో బాంబు

బోగిని మల్లికార్జున్

పెరిగిన పెట్రో, డీజిల్ ధరలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపనున్నాయి. ఇంధన ధరల పెంపు సెగ నగరాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా తగిలే ప్రమాదం ఉంది. ముఖ్యంగా వ్యవసాయరంగాన్ని పెట్రో ధరల పెంపు చావుదెబ్బతీయనుంది. గ్రామాల్లో రైతులు తమ వ్యవసాయ పనుల కోసం వాడే ట్రాక్టర్లు, కోత యంత్రాలు, వ్యవసాయ బావుల వద్ద ఉండే నీటి పంపులు పూర్తిగా డీజిల్‌తో మాత్రమే నడుస్తాయి. వ్యవసాయ పనులకు డీజిల్ తప్పనిసరి. దీని వల్ల పంటకు విత్తనాలు చల్లేప్పటి నుంచి పంట కోసి మార్కెట్‌కు తరలించే వరకు రైతులకు అయ్యే వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగే ప్రమాదం పొంచి ఉంది. వ్యవసాయరంగంలో ట్రాక్టర్లు, నీటి పంపులు, హార్వెస్టర్ల నిర్వహణ ఖరీదైనదిగా మారి సాగు ఖర్చులు పెరగనున్నాయి. పెరిగిన ఇంధన ధరలు వ్యవసాయ ఖర్చులు, పొలం వద్దకు విత్తనాలు, ఎరువుల రవాణాతోపాటు మార్కెట్‌కు ధాన్యం రవాణాఖర్చులను భారీగా పెంచనున్నాయి. ప్రస్తుతం సాగుపనులు దాదాపు 80శాతం పైగా పనులుయంత్రాల ద్వారానే కొనసాగుతున్నాయి. రైతులు సాగు కోసం వాడే ట్రాక్టర్లు, నీటి పంపులు పూర్తిగా డీజిల్‌పైనే ఆధారపడి ఉంటాయి. వ్యవసాయ ఉత్పత్తి, రవాణా వ్యయాల్లో ఇంధన ఖర్చులు సుమారు 13 శాతం వరకు ఉంటాయని తేలింది. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు రవాణాపైనే ఆధారపడే వ్యవసాయ రంగానికి పెట్రోధరల పెంపు అదనపు భారం కానుంది.డీజిల్ ధరలు పెరగడంతో వ్యవసాయ పెట్టుబడి వ్యయం పెరిగి, రైతులకు లాభాలు తగ్గడమే కాకుండా ఆహార ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రమాదం పొంచి ఉంది. అదేవిధంగా రసాయన ఎరువులు (యూరియా, డిఎపి తదితర), పురుగు మందుల తయారీకి సహజ వాయువు అవసరం. ప్రస్తుతం పెట్రో ధరల పెంపుతో ఎరువులు, పురుగుముందుల ఉత్పత్తి ఖర్చు,పంపిణీ వ్యయం పెరిగి ఎరువుల ధరలుపెరుగుతాయి. ఎరువులధరలు పెరగడంతో, రైతులు వాడకం తగ్గించే అవకాశం ఉంది. ఇది పంట దిగుబడిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా, యూరియా ధరలు భారీగా పెరిగే ప్రమాదం ఉందని అంచనా. మొత్తంగా ఇంధన ధరల పెంపు పరిణామం నిశ్శబ్ధంగా పెట్టుబడి వ్యయాన్ని పెంచి సాగు గిట్టుబాటు కాక అన్నదాతను కుదేలు చేయనుంది. దాదాపు నాలుగేళ్ల విరామం తర్వాత దేశంలో ఇంధన ధరలు పెరిగాయి. పశ్చిమాసియాలో నెలకొన్నఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్



లో ముడిచమురు ధరలు ఆకాశాన్ని తాకడంతో ప్రభుత్వరంగ చమురు సంస్థలు శుక్రవారం లీటరుకు సుమారు రూ.3.39 వరకు పెంచాయి. ఈ పెంపుతో ప్రధాన నగరాల్లో ఇంధన ధరలు కొత్త గరిష్ఠాలను తాకాయి. హైదరాబాద్ నగరంలో మే 15న లీటర్ పెట్రోల్ ధర సుమారు 110.50 రూపాయలకు చేరుకోగా డీజిల్ ధర 95.70 రూపాయలుగా నమోదైంది. అంతర్జాతీయంగా బ్రెంట్ ముడి చమురు ధరల్లో వస్తున్న మార్పులు, పశ్చిమ ఆసియాలోని హర్మూజ్‌జలసంధి ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా చమురు కంపెనీలు ప్రభుత్వాలు ఈ నిర్ణయం తీసుకున్నాయి. అయితే ఇదే చివరి పెంపు కాదని, ముడిచమురు సంక్షోభం ఇలాగే కొనసాగితే రానున్న రోజుల్లో లేదా నెలల్లో ధరలు ఇంకాపెరిగే అవకాశం ఉందని,ద్రవ్యోల్బణాన్ని ఒకేసారి విపరీతంగా పెంచకుండా ఉండేందుకు భారీ పెంపునకు బదులుగా ఇలా నెమ్మదిగా ధరలను ఇంధన కంపెనీలు సవరిస్తూ వస్తున్నాయని,రాబోయే రోజుల్లో పెట్రో ధరలు మరింత పెరగనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఇంధన ధరల పెంపు వల్ల మొదటగా దెబ్బతినేది కీలకమైన ఆహార రవాణారంగం. రైతులు కష్టపడి పండించే కూరగాయలు, పండ్లు, పాలు,పాల ఉత్పత్తులుఇతర ధాన్యాలు ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి కేవలం డీజిల్ ట్రక్కుల ద్వారానే చేరుకుంటాయి. ఒకవేళ ఇంధన ధరలు ఇలాగే ఎక్కువ కాలం ఉంటే, రవాణాదారులు తమ రవాణా ఛార్జీలనుఅదనంగా పెంచడానికి సిద్ధంగా ఉన్నారు. ఫలితంగా రాబోయే రోజుల్లో టమోటాలు, ఉల్లిపాయలు, ప్యాక్ చేసిన ఆహారం, మనం వాడుకునే వంట నూనెలధరలు మార్కెట్లో క్రమంగా మరింత ప్రియంగా మారనున్నాయి. సాధారణంగా ఫ్రిజ్లలో భద్రపరిచే వస్తువులు, కోల్డ్ చైన్ ఫాస్ట్ డెలివరీ వ్యవస్థలు రవాణాకోసం మరింత ఎక్కువ ఇంధనాన్ని వాడుతాయి. ఈ నేపథ్యంలో త్వరగా పాడైపోయే ఆహార పదార్థాల రవాణా భారం మరింత ఎక్కువగా ఉంటుంది. సుదూర ప్రాంతాల నుండి రాత్రికి రాత్రే ప్రయాణించే డీజిల్ ట్రక్కుల రవాణా ఛార్జీలు పెరగడంతో, ఆ భారం మండీల నుండి టోకు, చిల్లర వ్యాపారుల ద్వారా నేరుగా కొనుగోలు దారులకు బదిలీ అవుతుంది. పాలను సేకరించే వ్యాన్లు, వాటి రిఫ్రిజిరేషన్ వ్యవస్థలకు డీజిల్ వాడటంవల్ల కొద్దిరోజుల్లోనే పాలు,పెరుగు, పనీర్ ధరలు పెరుగుతాయి. నిత్యావసరాలైన బియ్యం, పప్పులు, నూనె వంటి వస్తువుల ధరలను కంపెనీలు పెంచడం లేదా ప్యాకెట్ సైజును తగ్గించడం (ష్రింక్‌ఫ్లేషన్) చేస్తాయి. అలాగే సీఎన్‌జీ ధర పెంపువల్ల కమర్షియల్ కిచెన్ల ఖర్చు పెరిగి హోటళ్లు, దాబాల్లో ఆహార పదార్థాల ధరలు ఖరీదైనవిగా మారుతాయి.పెట్రో ధరల పెరుగుదలతో సామాన్యులు ప్రతి రోజూ వాడే ఫుడ్ డెలివరీ యాప్‌లు, రైడ్‌సేవలు, ఈకామర్స్ డెలివరీలు కూడా తమ ప్లాట్‌ఫామ్ ఛార్జీలను పెంచేందుకు సమాయత్తమవుతున్నాయి. స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ యాప్స్, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ కామర్స్ సంస్థల డెలివరీ చార్జీలు సైతం పెరగవచ్చు.కంపెనీలు తమపై పడే అదనపు భారాన్ని తగ్గించుకోవడానికి డిస్కౌంట్లను తగ్గించడం లేదా డెలివరీ ఫీజులను పెంచడం వంటి నిర్ణయాలు తీసుకునే అవకాశంఉంది. పెట్రోల్, డీజిల్ ధరల్లో పెరుగుదల సామాన్యులను కలవరపెడుతోంది. రవాణారంగానికి కీలకమైన ఇంధన ధరలు పెరగడంవల్ల నిత్యావసర సరుకులు, కూరగాయలు, వంటనూనెల నుండి విమాన టిక్కెట్ల వరకు అన్నింటి ధరలు పెరగనున్నాయి. ఈధరల పెరుగుదల రవాణా, వ్యవసాయ ఆన్‌లైన్ డెలివరీ రంగాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా చాలా ప్రభావం చూపిస్తుంది. ఇప్పటికే అమూల్, మదర్ డెయిరీసంస్థలు పాలధరలను లీటరుకు రూ.2పెంచగా, దానికి ప్రధాన కారణం రవాణా ఖర్చులేనని పేర్కొన్నాయి.ఇది అంతిమంగా సామాన్యుడి వంటగది బడ్జెట్‌ను అస్తవ్యస్తం చేస్తుంది. పెట్రో,డీజిల్ ధరలులీటరుకు రూ.3 పెంపు తక్కువ మొత్తమే అనిపించినా దీనిప్రభావం సామాన్యుడి జేబుపై ప్రత్యక్షంగా చాలాతీవ్రంగా ఉంటుంది. డీజిల్ మన దేశ రవాణా వ్యవస్థకు వెన్నెముక లాంటిది.దేశంలో తిరిగే లక్షలాది ట్రక్కులు, ప్రయాణికుల బస్సులు,వ్యవసాయ యంత్రాలు, లాజిస్టిక్స్ పెద్ద పెద్ద జనరేటర్లు అన్నీకూడా పూర్తిగా డీజిల్‌పైనే ఆధారపడి ఉంటాయి. ఎప్పుడైతే డీజిల్ ధర పెరుగుతుందో అప్పుడు ఆటోమేటిక్‌గా అన్ని రంగాలలో రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఆ రవాణాఖర్చుల భారాన్ని వ్యాపారులు నేరుగా చివరి వినియోగదారులపైనే మోపుతారు. దీనివల్ల మనం ప్రతి రోజూ కొనుగోలుచేసి ఉపయోగించే అత్యవసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతాయి. రానున్న పండుగలు, వేసవిసెలవుల సమయంలో రద్దీగాఉండే మార్గాల్లో విమాన టిక్కెట్ల ధరలు కూడా భారీగా పెరిగే అవకాశంఉంది. పెట్రోల్‌ధరల పెంపుతో సొంతవాహనాలు వాడేవారికి నెలవారీ ఖర్చులు పెరుగుతాయి. మరోవైపు డీజిల్‌ధరల వల్ల బస్సు ఛార్జీలు, క్యాబ్, ఆటో ధరలు కూడా పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే అనేకనగరాల్లో ఆటో టాక్సీ సంఘాలు కూడా ఇంధనభారాన్ని తట్టుకోలేక మీటర్ ఛార్జీలను సవరించాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లాంటి నగరాల్లో చూసుకుంటే సీఎన్‌జీ ధరలు కూడా కిలోకు రూ.2 మేర పెరిగాయి.నిర్మాణ రంగంలో కీలకమైన సిమెంట్,ఉక్కు, ఇసుక, ఇటుకలు వంటి బరువైన సరుకుల రవాణాకు డీజిల్ ఎంతో అవసరమైనందున కొత్త ప్రాజెక్టుల అంచనాలను పెంచి రియల్ ఎస్టేట్ ధరలు, ఇంటి అద్దెలు కూడా పెరిగే అవకాశం మెండుగా ఉంది. మొత్తం మీద, పెట్రోల్, డీజిల్ రేట్లు పెరగడం అంటే కేవలం వాహనాలకే కాదు, నిత్యావసరాల నుంచి విలాసాల వరకు ప్రతి అంశంపై భారం పడుతుంది. ●


పెట్రో,డీజిల్ ధరలులీటరుకు రూ.3 పెంపు తక్కువ మొత్తమే అనిపించినా దీనిప్రభావం సామాన్యుడి జేబుపై ప్రత్యక్షంగా చాలాతీవ్రంగా ఉంటుంది. డీజిల్ మన దేశ రవాణా వ్యవస్థకు వెన్నెముక లాంటిది.దేశంలో తిరిగే లక్షలాది ట్రక్కులు, ప్రయాణికుల బస్సులు,వ్యవసాయ యంత్రాలు, లాజిస్టిక్స్ పెద్ద పెద్ద జనరేటర్లు అన్నీకూడా పూర్తిగా డీజిల్‌పైనే ఆధారపడి ఉంటాయి. ఎప్పుడైతే డీజిల్ ధర పెరుగుతుందో అప్పుడు ఆటోమేటిక్‌గా అన్నిరంగాలలో రవాణా ఖర్చులు పెరుగుతాయి. ఆ రవాణాఖర్చుల భారాన్ని వ్యాపారులు నేరుగా చివరి వినియోగదారులపైనే మోపుతారు. దీనివల్ల మనం ప్రతి రోజూ కొనుగోలుచేసి ఉపయోగించే అత్యవసర వస్తువుల ధరలు అమాంతం పెరుగుతాయి. రానున్న పండుగలు, వేసవిసెలవుల సమయంలో రద్దీగాఉండే మార్గాల్లో విమాన టిక్కెట్ల ధరలు కూడా భారీగా పెరిగే అవకాశంఉంది. పెట్రోల్‌ధరల పెంపుతో సొంత వాహనాలు వాడేవారికి నెలవారీ ఖర్చులు పెరుగుతాయి. మరోవైపు డీజిల్‌ధరల వల్ల బస్సు ఛార్జీలు, క్యాబ్, ఆటో ధరలు కూడా పెరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే అనేకనగరాల్లో ఆటో టాక్సీ సంఘాలు కూడా ఇంధనభారాన్ని తట్టుకోలేక మీటర్ ఛార్జీలను సవరించాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లాంటి నగరాల్లో చూసుకుంటే సీఎన్‌జీ ధరలు కూడా కిలోకు రూ.2 మేర పెరిగాయి.నిర్మాణ రంగంలో కీలకమైన సిమెంట్,ఉక్కు, ఇసుక, ఇటుకలు వంటి బరువైన సరుకుల రవాణాకు డీజిల్ ఎంతో అవసరమైనందున కొత్త ప్రాజెక్టుల అంచనాలను పెంచి రియల్ ఎస్టేట్ ధరలు, ఇంటి అద్దెలు కూడా పెరిగే అవకాశం మెండుగా ఉంది. మొత్తం మీద, పెట్రోల్, డీజిల్ రేట్లు పెరగ డం అంటే కేవలం వాహనాలకే కాదు, నిత్యావసరాల నుంచి విలాసాల వరకు ప్రతి అంశంపై భారం పడుతుంది.

# సమర్థుడే.. కానీ!

కేరళం

ఎ.వి.వి ప్రసాద్

అతడు ఓటమి ఎరుగనిధీరుడే.. వరుసగా ఆరు ఎన్నికల్లో విజయం సాధించి తన బలాన్ని నిరూపించుకొన్నవాడే.. పదేళ్లకు మళ్లీ కాంగ్రెస్ నాయకత్వంలోని యుడిఎఫ్‌ను తిరిగి అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించిన వాడే. మిత్ర పక్షాలే గాక ప్రత్యర్థి వర్గాల నుంచి కూడా ప్రశంసలందుకొన్నవాడే. కానీ సిఎం అభ్యర్థిగా పార్టీలో ఏకాభిప్రాయం సాధించుకోలేక పోయారు.పదకొండు రోజుల పాటు తీవ్రస్థాయిలో జరిగిన చర్చోపచర్చలు, బుజ్జగింపులు,హెచ్చరికల అనంతరం వి.డి సతీశన్ పేరును సిఎం పదవికి కాంగ్రెస్ అధిష్ఠానం ప్రకటించింది కానీ అసంతృప్తి సెగలు ముసురుతూనే ఉన్నాయి. కాంగ్రెస్ సంస్కృతిలో ఇదొక భాగమనే అనుకోవాలి. ప్రతిపక్ష నాయకునిగానే గాక పార్టీలో వివాదాలు లేని నేతగా కూడా సతీశన్ కు మంచి పేరుంది. నాలుగవ తేదీ సాయంత్రానికి యుడిఎఫ్‌కు స్పష్టమైన మెజారిటీ వచ్చిందని తెలిసినప్పటినుంచి సిఎం అభ్యర్థిగా సతీశన్ పేరు ముందుకు వచ్చినా మరో ఇద్దరు సీనియర్ నేతలు కెసి వేణుగోపాల్, రమేష్ చెన్నితల పేర్లు కూడా తెరపైకి వచ్చాయి.నిజానికి ఈ ముగ్గురూ సిఎం పదవికి అవసరమైన యోగ్యతలున్నవారే. ఎవరి ఫాలోయింగ్ వారికి ఉంది. ముగ్గురిలో కెసి వేణుగోపాల్‌కు ఢిల్లీలో పార్టీ అధిష్ఠానం వద్ద మరికొంత అదనపు 'పలుకుబడి' ఉంది. రాష్ట్రంలో పార్టీ కార్యకర్తల మద్దతు సతీశన్‌కు ఎక్కువగా ఉండగా, పార్టీ అధిష్ఠానం మద్దతు చివరి దాకా కెసికే లభించింది. పార్టీలో అగ్రనేతగా చెన్నితలకు కూడా మంచి పేరే ఉంది. అయితే పార్టీ కార్యకర్తల్లో ఆయనకు కొంచెం బలం తక్కువ. కాంగ్రెస్ విద్యార్థి విభాగమైన ఎన్ఎస్‌యు ఐకి జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పటినుంచి రమేష్ చెన్నితల కు పార్టీలో ప్రాధాన్యత ఉన్నా, వయోభారం వల్ల ఆయన కేటగిరీ మారడంతో పోటీ ప్రధానంగా కెసి, సతీశన్ మధ్యనే పరిమితమైంది. ఎఐసిసి ప్రధాన కార్యదర్శిగా కెసి జాతీయ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నా రాష్ట్ర రాజకీయాలకు కొంతకాలం నుంచి దూరమయ్యారనే చెప్పాలి. ఆయనకు రాహుల్ గాంధీ అండదండలున్నమాట నిజమే అయినా, ఆయనకు సిఎం పదవి ఇస్తే రాష్ట్రంలో అసమ్మతి వర్గానికి మరింత ఊతమిచ్చినట్లే అవుతుందనే అభిప్రాయం ఎక్కువగా వినిపించింది. అంతేగాక ఆయన అసెంబ్లీకి పోటీ చేయక పోవడంతో సిఎంగా ఎంపిక చేస్తే ఆరు నెలల్లో ఏదో ఒక నియోజకవర్గానికి ఎన్నికలు జరిపి,అక్కడి నుంచి పోటీ చేసి ఆయన గెలుపొందవలసి ఉంటుంది. మరోవంక సతీశన్‌కూడా మొండి పట్టుతో ఉన్నారు.'ఇస్తే సిఎం పదవి ఇవ్వండి, మంత్రి పదవి మాత్రం నాకు వదు' అని స్పష్టంగా చెప్పి అధిష్ఠానానికి ఓ సవాల్ విసిరారు.రాకరాక అధికారంలోకి వస్తున్న సమయంలో నాయకత్వ సమస్య తలెత్తడం కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారింది. అటు ఢిల్లీలోను,ఇటు రాష్ట్రంలోను రాత్రింబవళ్లు ఎడతెగని చర్చలు జరిగాయి.



వి డి సతీశన్

కెసికి సిఎం పదవి ఇస్తే సతీశన్‌కు జాతీయ స్థాయిపార్టీ పదవి ఇస్తామనే ఎరకూడా వేసింది. అయితే ఆయన దానికి చిక్క కుండా సిఎం పదవి ఒక్కటే జపిస్తూ వచ్చారు. అసెంబ్లీ లోని మొత్తం 140 సీట్లలో యుడిఎఫ్‌కు 102సీట్లు రాగా, వాటిలో కాంగ్రెస్‌కు సొంతంగా 63సీట్లు లభించాయి. వాటిలో మూడు వంతులు సతీశన్ కారణంగా వచ్చినవే. పార్టీని పటిష్ఠం చేయడంలోను, ఎన్నికల్లో సిపిఎంకు గట్టి పోటీనిచ్చి మెజారిటీ సీట్లు సాధించడంలోను సతీశన్ చేసిన కృషి అసాధారణం. ఒకదశలో తిరువనంతపురం ఎంపి అయిన శశిథరూర్ కూడా సిఎం అభ్యర్థి బరిలోకి వచ్చారు. యువత, విద్యావంతుల్లో ఉన్న క్రేజ్ దృష్ట్యా అధిష్ఠానం ఆయన ఎంపికను కూడా పరిశీలిస్తుందనే చాలామంది భావించారు. అయితే కొంత దూరం వచ్చిన తర్వాత పోటీ నుంచి ఆయన తప్పుకొనడంతో మిగిలిన ముగ్గురే రేస్ కొనసాగించారు. కొత్త సిఎం ఎంపికలో పార్టీలోని వివిధ వర్గాల మధ్య సమన్వయం కూర్చడంలో మాజీ సిఎం ఎకెఆంటోనీ కూడా కీలకపాత్ర పోషించారనే చెప్పాలి. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు తీర్మానం చేసి సిఎంఎంపిక బాధ్యతను అధిష్ఠానానికి అప్పగించడం కాంగ్రెస్‌లో అనాదిగా వస్తున్న సంప్రదాయం కావడంతో ఈసారి కూడా అలాగే చేశారు.అయితే సతీశన్‌కు ప్రత్యక్షంగా మద్దతుఇచ్చింది 20మంది ఎమ్మెల్యేలే కావడం, కెసి వైపు 40మందివరకుఉన్నారని తెలియడంతో సిఎంగా ఆయననే ఖరారు చేస్తారని అంతా భావించారు. రాష్ట్రంలో అదే ప్రచారమైంది కూడా. దానితో సతీశన్ అలుకబూనారు. పార్టీ అధ్యక్షుడైన ఖర్గే రెండుసార్లు తిరువనంతపురంలో అత్యవసర సమావేశాలు జరిపిసమస్య పరిష్క రించే ప్రయత్నాలు చేశారు. అయితే ఆ సమా వేశాలకు సతీశన్ డుమ్మా కొట్టడంతో పరిస్థితిలోని తీవ్రత ఖర్గేకు కూడా అర్థమైంది. సతీశన్‌కు కొత్త ఎమ్మెల్యేల మద్దతు తక్కువగా ఉన్నా రాష్ట్రమంతటి నుంచి కార్యకర్తల మద్దతు అధికం గానేఉంది. ప్రజాదరణ కూడా అయనకే ఎక్కువ.అందుకే ఏ ఎన్నికల్లోను ఆయన విఫలం కాలేదు.పార్టీ ఓడింది కానీ ఆయన ఓడిపోలేదు. యుడిఎఫ్ లో కీలక భాగస్వామ్య పక్షమైన ఐయుఎంఎల్ మద్దతు కూడా సతీశన్ కే దక్కింది. కూటమి లోని కేరళ కాంగ్రెస్,ఆరెస్పీ కూడా తమ మద్దతు సతీశన్ కే ప్రకటించడంతో పదకొండు రోజుల ప్రతిష్టంభన తర్వాత గత గురువారం సతీశన్ పేరును అధిష్ఠానం ప్రకటించింది. అది సహజం గానే మిగిలిన ఇద్దరిలో ఆగ్రహం తెప్పించింది. పైకి కెసి గంభీరంగానే కనిపించినా, రమేష్ చెన్నితల మాత్రం బహిరంగంగానే తన నిరసన ప్రకటించారు. పార్టీ అధిష్ఠానానికి అందకుండా అదృశ్యమయ్యారు. ఈ అసంతృప్తుల నడుమ రేపు( సోమవారం) సతీశన్ సిఎంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. వృత్తి రీత్యా హైకోర్టు న్యాయవాది అయిన సతీశన్ పార్టీలోని అసంతృప్తులకు ఎటువంటి మందువేసి ముందుకు వెళ్లగలరో చూడాలి. ●

# అసమ్మతి సెగలు!

బ్రిటన్

గన్ని మోహన్

దశాబ్దాలపాటు ప్రతిపక్షంలోనే ఉన్న లేబర్ పార్టీని అనూహ్య విజయంతో అధికారంలోకి తెచ్చిన బ్రిటన్‌ప్రధాని సర్ కీర్‌స్టార్మర్ ఇప్పుడు అసమ్మతి సెగలు ఎదుర్కొంటున్నారు. సొంత పార్టీలోనే ఆయన రాజీనామా చేయాలని పదవి నుంచి దిగిపోయి వేరొకరికి అవకాశం ఇవ్వాలన్న డిమాండ్ పెరుగుతోంది. అంతటితో ఆగకుండా స్టార్మర్ కేబినెట్‌లోని ఇద్దరు ముగ్గురు మంత్రుల రాజీనామాలకు సైతం దారితీసింది. బ్రిటన్ పార్లమెంటు హౌస్ ఆఫ్‌కామన్స్‌లో 403సీట్లతో ఆధిపత్యంలో ఉన్న లేబర్‌పార్టీ అధినేతగా కీర్ స్టార్మర్ 2024లో జరిగిన ఎన్నికల్లో బ్రిటన్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పటి నుంచి ఉక్రెయిన్, ఇరాన్, హర్మూజ్ వంటి ఇటీవలి సమస్యలను భౌగోళిక ఉద్రిక్తతలను తనదైన శైలిలో పరిష్కరించేందుకు కృషిచేస్తూ వచ్చారు. అయితే ఇటీవల జరిగిన బ్రిటన్ స్థానికసంస్థల ఎన్నికల్లో సుమారు 1500 మందికిపైగా కౌన్సిలర్లు ఓటమిని చవిచూడటంతో కీర్‌స్టార్మర్ నాయకత్వానికి అసమ్మతి సెగ తగిలింది. తన కేబినెట్‌లోని కీలకమైన వ్యక్తులు సైతం స్టార్మర్ రాజీనామాకు డిమాండ్ చేయడం ఆయనకు తలనొప్పులు తెచ్చినట్లయింది.అయితే స్టార్మర్ మాత్రం రాజీనామా చేసే ప్రసక్తేలేదని, ప్రభుత్వం యధావిధిగా కొనసాగుతుందని ప్రకటించి తన ధీమాను వ్యక్తంచేయడంతో అసమ్మతివాదులు తమ డిమాండ్‌కు మరింత పదును పెట్టారు.మాజీ డిప్యూటి ప్రధాని ఏంజెలారేనర్, మాజీ ఆరోగ్య మంత్రి వెస్ స్ట్రీటింగ్, గ్రేటర్ మాంచెస్టర్ మేయర్ ఆండి బర్న్‌హామ్, ఎంపి జెస్ ఫిలిప్స్,మరో నలుగురు జూనియర్‌మంత్రులు కూడా స్టార్మర్ పట్ల నిరసన తెలుపుతూ రాజీనామాలు చేసారు. మియాట్టా ఫాన్‌బుల్లెహ్ మొట్టమొదటి మంత్రిగా రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. వీరిలో స్ట్రీటింగ్, మాజీ డిప్యూటి ప్రధాని ఏంజెలా రేనర్‌లు ఇప్పుడు కీర్‌స్టార్మర్ పదవికి పోటీపడుతున్నారు. ఇద్దరిలో డిప్యూటి ప్రధాని ఏంజెలా రేనర్ హౌసింగ్ మంత్రిగా ఉంటూ పదవిని దుర్వినియోగం చేసి పన్నుల చెల్లింపులో నిర్లక్ష్యం చూపించారన్న ఆరోపణలున్నాయి. 40వేల పౌండ్ల స్టాంప్ డ్యూటీ చెల్లించలేదన్న ఆరోపణలు మిన్నంటడంతో ఆమె తన నిజాయితీ ప్రదర్శించేందుకు చెల్లించి విమర్శలకు చెక్‌పెట్టారు. నిజానికి కీర్‌స్టార్మర్‌పై అసమ్మతి అభిశంసన తీసుకురావాలంటే ఉన్న ఎన్నికైన ఎంపిలు 403లో 20శాతం మంది అంటే 81 మందికి తక్కువకాకుండా పోటీ దారుకు మద్దతు ఇచ్చి ఉండాలి. అలా కాని పక్షంలో అభిశంసన కార్యాచరణ ప్రారంభించడానికి వీలు ఉండదు. ఇటీవలికాలంలో స్టార్మర్ తన సొంతపార్టీ నుంచే నిరసన ఎదుర్కొంటున్నారు.పార్టీ ఎంపిల ఒత్తిడి మేరకు అమలు చేయాల్సిన మూడు ప్రధాన పాలసీలను పెండింగ్‌లో ఉంచాల్సి వచ్చింది. అలాగే లార్డ్ మాండెల్సన్‌ను అమెరికాకు బ్రిటన్ అంబాసిడర్‌గా నియమించడం కూడా విమర్శలకు తావిచ్చింది. అమెరికా సెక్స్ నేరగాడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో మాండెల్సన్‌కు లింకులు




కీర్‌స్టార్మర్

ఉన్నాయన్న వాదనను లేబర్ ఎంపిలు తెరపైకి తీసుకువచ్చారు. రక్షణ రంగానికి సంబంధించిన 35కీలక బిల్లులు పార్లమెంటులో ప్రవేశపెట్టాల్సి ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో 150 మందికి పైగా లేబర్‌పార్టీ ఎంపిలు కీర్‌స్టార్మర్‌కే మద్దతు ఇచ్చారు. అభిశంసన తీసుకువచ్చి ఆయన పదవికి పోటీ చేయడానికి ఇది అనువైన సమయం కానే కాదని వారు నిరసనలను కొట్టిపారేసారు. వీటన్నింటికీ మూల కారణం స్థానిక ఎన్నికల్లో లేబర్ పార్టీ ఘోరపరాజయమేనని చెప్పాలి. అంతేకాకుండా బ్రిటన్‌లో పెరుగుతున్న ఇళ్ల కొరత, అద్దెల సమస్యతోపాటు ఆసుపత్రుల్లో చికిత్స కోసం వెళ్లాలంటే దీర్ఘకాలం వెయిటింగ్ వంటి వాటితో పాటు పన్నులభారం కూడా మోయలేనిదిగా తయారయింది. ఎన్నికల్లో స్టార్మర్ ఇచ్చిన హామీలు పార్టీపరంగా ఇచ్చిన భరోసా ఒక్కటి కూడా అమలు కావడం లేదన్నది ఎంపిల్లో పెరుగుతున్న అసమ్మతికి ప్రధాన కారణంగా నిలిచింది. స్థానిక ఎన్నికల్లో 1500 స్థానిక కౌన్సిల్ సీట్లలో రిఫార్మ్ యుకె పార్టీ 100 సీట్ల నుంచి ఒక్కసారిగా 1450 సీట్లకు పెరగడాన్ని లేబర్ పార్టీ తీవ్రంగా పరిగణించింది. ఇది పార్టీ వైఫల్యమా? లేక దేశాన్ని నడిపిస్తున్న పాలకుల వైఫల్యమా అంటూ పార్టీలోనే నిరసనగళం పెరిగింది. దేశంలో పెరుగుతున్న శరణార్థుల వలసలను కట్టడిచేయలేకపోయారన్నది కూడా కీర్ స్టార్మర్‌పై వస్తున్న ప్రధాన ఆరోపణ. గతఏడాది ఫ్రాన్స్‌తో చర్చించి ఎలాంటి పత్రాలులేని అక్రమ వలసదారులను వెనక్కి పంపించింది. అలాగే అమెరికా అంబాసిడర్‌గా మాండెల్సన్ నియామకం తీవ్ర నిరసనకు లోనయింది. ఎప్‌స్టీన్‌తో లింకులతోపాటు ఆర్థిక మార్కెట్ల అత్యంత కీలకమైన సమాచారాన్ని ఎప్‌స్టీన్‌కు అందించారన్న అభియోగాలు మాండెల్సన్‌పై ఉన్నాయి.2006-07లో ఎదురైన ప్రపంచ ఆర్థిక సంక్షోభ కాలంలోనే మాండెల్సన్ తీరువిమర్శలకు గురిచేసింది. అయితే ఈ లింకులు, ఆర్థిక నేరాలపై కీర్‌స్టార్మర్ బహిరంగంగానే క్షమా పణలు చెప్పారు. ఈ సమస్య ముగిసిపోతుం దనుకున్నా బ్రిటన్ ఇప్సాస్ నిర్వహించిన ఒపీని యన్ పోల్‌లో స్టార్మర్ దిగిపోవడమే మేలన్న రేటింగ్ వచ్చింది. ప్రజల నుంచి సానుకూల రేటింగ్ కూడా భారీగా పడిపోవడంతో ఇదే అదనుగా సొంత పార్టీలోని అసమ్మతి దళం తన నిరసనగళాన్ని మరింత వేగవంతం చేసింది. రానురాను ఈ నిరసన గళం సంఖ్య 90కి దాటడంతో లేబర్‌పార్టీప్రధాని భవిష్యత్తు ఇపుడు ప్రశ్నార్థకమవుతుందా లేక అధిగమించే సత్తా అయనకు ఉందా అన్న ప్రశ్నలు చుట్టుముడు తున్నాయి. మొత్తంగా చూస్తే అద్వితీయ విజయంతో పార్టీని అధికారంలోకి తెచ్చిన లేబర్‌పార్టీ అధినేత కీర్ స్టార్మర్ అనతికాలంలోనే సొంత పార్టీ నుంచే అసమ్మతి సెగలు చవిచూడాల్సి వచ్చింది. ఆయన భవిష్యత్తు వ్యూహాలే ఆయన్ను పదవిలో కొనసాగిస్తాయని,ఇప్పుడు ఆయనకు ధోకాలేదని మెజార్టీ నేతల నుంచి వస్తున్న మద్దతు ఆయ నకు కొండంత భరోసాగా నిలుస్తోంది. ●

# రిటైర్మెంట్ ప్రయోజనాలు భిక్ష కాదు.. వాక్కు!

భరత్ చౌహాన్

నీళ్లు, నిధులు, నియామకాలు.. ఈ మూడు సూత్రాలే నీపది విరామమెరుగని పోరాటానికి ఊపిరిపోశాయి. ఉమ్మడి రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాన్ని, మన నిధులను మళ్లించడాన్ని, మన ఉద్యోగాలను కొల్లగొట్టడాన్ని కళ్లారా చూసిన తెలంగాణ ఉద్యోగి, పెన్నును ఆయుధంగా మలిచి ఉద్యమ క్షేత్రంలోకి దూకాడు.'సకల జనులసమ్మె'తో యావత్ దేశాన్ని కదిలించి, స్వరాష్ట్రం వస్తే మన నిధులు మనకే ఉంటాయని, మన కష్టార్జితం పరాయి పాలు కాదని, వృద్ధాప్యంలో మన ఆత్మగౌరవం కాపాడబడుతుందని కలగన్నాడు. నాడు పాలమూరు గడ్డ నుంచి ఆదిలాబాద్ అడవుల దాకా వినిపించిన 'జై తెలంగాణ' నినాదం వెనుక.. రేపటి తరం బాగుండాలి, రిటైర్మెంట్ తర్వాత కూడా మన బతుకులు హుందాగా ఉండాలన్న గొప్ప ఆశయం ఉంది. కానీ, ఆనాడు ఉమ్మడి పాలనలో జరిగిన 'దోపిడీ' నుంచి బయటపడి, స్వరాష్ట్రంలో సాధించుకున్న మన కొలువుల్లో సైతం నేడు రిటైర్డ్ ఉద్యోగి తన సొంత డబ్బు కోసం ఆఫీసుల చుట్టూ, ట్రెజరీల చుట్టూ తిరగాల్సి రావడం ఒక చారిత్రక విషాదం. ప్రభుత్వ యంత్రాంగానికి వెన్నెముక వంటి వారు ఉద్యోగులు. దశాబ్దాల కాలం పాటు తమ జీవితాన్ని, మేధస్సును ప్రభుత్వ సేవకే అంకితం చేసిన వ్యక్తి, వృద్ధాప్యంలో ప్రశాంతంగా గడపాలని ఆశిస్తూ రిటైర్మెంట్‌ను ఎదురుచూస్తాడు. సగటు వేతనజీవికి రిటైర్మెంట్ అనేది ఒక తీపి జ్ఞాపకం కావాలి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆ ఆశ నెరవేరడం లేదు. అది ఒక పీడకలగా మారుతోంది. ఉద్యోగ విరమణ చేసిన రోజే అందాల్సిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ వంటి ఆర్థిక ప్రయోజనాలు నెలల తరబడి, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉండటం వల్ల ఈ దశ గౌరవప్రదమైన విశ్రాంతి కాలంగా కాకుండా ఆందోళనల కాలంగా మారుతోంది. ఈ పరిస్థితి కేవలం పరిపాలనా లోపం కాదు, అది ఒక తీవ్రమైన సామాజిక-ఆర్థిక సంక్షోభంగా మారుతోంది. జీతం ఆగిన రోజే సమస్య మొదలైతే.. అది వ్యక్తి తప్పు కాదు, వ్యవస్థ వైఫల్యం! ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేల సంఖ్యలో రిటైర్డ్ ఉద్యోగులు తమ సొంత డబ్బుల కోసం ఎదురు చూస్తున్నారు. అంచనాల ప్రకారం సుమారు 25 వేల నుండి 30 వేల మంది వరకు ఈ సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒక్కో ఉద్యోగికి సగటున రూ.46 లక్షల నుండి రూ.68 లక్షల వరకు రావాల్సి ఉండగా, మొత్తం పెండింగ్ బకాయిలు రూ.10,000 కోట్ల నుండి రూ.15,000 కోట్ల వరకు ఉండవచ్చని అంచనా. ఈ భారీ మొత్తాన్నిప్రభుత్వం ఒకేసారి విడుదల చేయలేకపోవడం వల్ల చెల్లింపులు నిరవధికంగా వాయిదా పడుతున్నాయి.ఈ ఆలస్యం వల్ల కలిగే ప్రభావం కేవలం ఆర్థిక పరిమితిలోనే నిలవడం లేదు. చాలామంది ఉద్యోగులు తమ పిల్లల పెళ్లిళ్లు, ఉన్నత విద్య, ఇల్లు నిర్మాణం వంటి ముఖ్యమైన జీవిత అవసరాలను రిటైర్మెంట్ డబ్బులతోనే అనుసంధానించుకుంటారు. డబ్బులు సమయానికి అందకపోవడంతో వారు ప్రైవేట్ వ్యక్తుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకోవాల్సి వస్తోంది. నెలకు 2నుండి 3శాతం వరకు వడ్డీ చెల్లించాల్సి రావడంతో, కొద్ది కాలంలోనే లక్షల రూపాయల నష్టం వాటిల్లుతోంది. ఉదాహరణకు, ఒక ఉద్యోగికి రావాల్సిన రూ.50లక్షలు రెండు సంవత్సరాలు ఆలస్యమైతే, అతను కోల్పోయే వడ్డీ లేదా చెల్లించే వడ్డీ భారం రూ.10 నుండి రూ.15 లక్షల వరకు చేరుతోంది. అంటే, తన జీవితకాల కష్టానికి వచ్చిన సంపాదనలోనే ఒక ముఖ్యమైన భాగం నష్టపోతున్నాడు. ఉద్యోగులు తమ అత్యవసర అవసరాల కోసం (పిల్లల పెళ్లిళ్లు, వైద్యం) తమ సొంత జీతం నుండి దాచుకున్న జిపిఎఫ్,టిఎస్‌జిఎల్ లోన్ల కోసం దరఖాస్తు చేసుకున్నా, అవి నెలల తరబడి ట్రెజరీలో పెండింగ్‌లో ఉంటున్నాయి. ప్రభుత్వ యంత్రాంగం దగ్గర నిధులకొరత వల్ల ఇవి క్లియర్ కావడం లేదన్నది బహిరంగ రహస్యం. ఇక ఆరోగ్యపరంగా పరిస్థితి మరింత విషమంగా మారుతోంది. వృద్ధాప్యంలో సహజంగా వచ్చే గుండె, కిడ్నీ, షుగర్ వంటి వ్యాధులకు




చికిత్స చేయించుకోవడానికి కూడా చేతిలో డబ్బు లేక చాలామంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరైన సమయంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా వెలుగులోకి వస్తున్నాయి. ఇదే సమయంలో, జీవితాంతం గౌరవంగా పనిచేసిన వ్యక్తి రిటైర్మెంట్ తర్వాత ఆర్థిక కష్టాల వల్ల ఇతరుల ముందు చేయి చాచాల్సి రావడం అతని ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోంది. కుటుంబాల్లో ఉద్రిక్తతలు పెరుగుతూ, మానసిక ఆందోళనలు తీవ్రమవుతున్నాయి. తెలంగాణలోని ఉపాధ్యాయ సంఘాలు నిరంతరం ఈ అంశంపై పోరాడుతున్నాయి. రిటైర్ అయిన తర్వాత కూడా నెలల తరబడి పెన్షన్ సెటిల్మెంట్ కాకపోవడం, పెండింగ్ బిల్లుల కోసం ఆఫీసుల చుట్టూ తిరగడం వల్ల వారు తీవ్ర మానసిక క్షోభకు గురవుతున్నారు. చట్టపరంగా చూస్తే, ఈ పరిస్థితి మరింత ఆందోళన కలిగించేది. పెన్షన్ రిటైర్మెంట్ ప్రయోజనాలు ప్రభుత్వం ఇచ్చే దానం కావు, అవి ఉద్యోగి హక్కులు. ఈ విషయాన్ని సుప్రీంకోర్టు కూడా స్పష్టంగా పేర్కొంది.స్టేట్ ఆఫ్ జార్ఖండ్ వర్సెస్ జితేంద్ర కుమార్ శ్రీవాస్తవ (2013)" కేసులో,పెన్షన్, గ్రాట్యుటీ అనేవి ప్రభుత్వం ఇచ్చే బహుమానం కాదని, అవి ఉద్యోగి రాజ్యాంగ బద్ధమైన ఆస్తి హక్కు అని ధర్మాసనం తేల్చిచెప్పింది.అలాగే గౌరవంగా జీవించే హక్కు ప్రతి పౌరుడికి ఉందని, ఆర్థిక ఇబ్బందులను సాకుగా చూపి ఈ హక్కులను ఆలస్యం చేయరాదని స్పష్టం చేసింది. అంతేకాకుండా పేమెంట్ ఆఫ్ గ్రాట్యుటీ యాక్ట్ ప్రకారం రిటైర్మెంట్ అయిన 30 రోజుల లోపు చెల్లింపులు పూర్తి చేయాలి. జాప్యం జరిగితే తగిన వడ్డీతో కలిపి చెల్లించడం చట్టబద్ధమైన బాధ్యత. ఈ చట్టపరమైన హెచ్చరికల నేపథ్యంలో కూడా పరిస్థితి మారకపోవడం గమనార్హం. ఈ సమస్య తీవ్రత ఎంతలా ఉందంటే, ఇటీవల ఏప్రిల్ 9, 2026 నాటికి పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బకాయిలన్నీ చెల్లించాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి గడువు విధించింది. సుమారు 3,650 మంది రిటైర్డ్ ఉద్యోగులకు సంబంధించి పేమెంట్ టోకెన్లు జారీ అయినా, కేవలం వెయ్యి మందికి మాత్రమే చెల్లింపులు జరిగాయి. మిగిలిన 2,600 మంది ఇప్పటికీ ఎదురుచూస్తూనే ఉన్నారు. 80మందికి పైగా ఉద్యోగులు తమ సొంత డబ్బు అందకుండానే మరణించారని కోర్టు ఆవేదన వ్యక్తంచేసింది. ప్రస్తుతం తెలంగాణలో డిఎ బకాయిలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ఇటీవల జనవరి 2026లో ప్రభుత్వం ఒక ఉత్తర్వు (బి.వీ.) ఇచ్చింది. దీని ప్రకారం డిఎ బకాయిలను ఏప్రిల్ 2026లోపు రిటైర్ అయ్యేవారికి 30సమాన వాయిదాలలో చెల్లిస్తామని చెప్పింది. అంటే తన సొంత డబ్బు కోసం ఒక రిటైర్డ్ ఉద్యోగి మరో రెండేళ్ల పాటు వాయిదాల కోసం వేచి చూడాల్సిన దుస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో, రిటైర్మెంట్ బకాయిల చెల్లింపును వాయిదా వేయడానికి ప్రభుత్వం విరమణ వయస్సును 61 నుండి 64ఏళ్లకు పెంచే ఆలోచనలో ఉందన్న వార్తలు ఒకవైపు ఉద్యోగుల్లో, మరోవైపు నిరుద్యోగ యువతలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఈ జాప్యం కేవలం అంకెలకు సంబంధించిన విషయం కాదు, దీని వెనుక వేలకుటుంబాల కన్నీళ్లు మానసిక వేదన దాగి ఉన్నాయి.ఒక ఉద్యోగి రిటైర్ అయిన మరుసటి నెల నుండే అతని వేతనం పెన్షన్ పేరుతో సగానికి తగ్గిపోతుంది. ఒకవైపు ఆదాయం సగానికి పడిపోయి, మరోవైపు రావలసిన లక్షలాది రూపాయల నిధులు అందక, అప్పటికే చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక సగటు ఉద్యోగి పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం. ఇన్నాళ్లూ సమాజంలోతలెత్తుకుని బతికిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు నేడు తమ సొంత డబ్బు కోసం అధికారుల చుట్టూ, బ్యాంకుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఆత్మగౌరవాన్ని కోల్పోతున్నారు. మొత్తంగా చూస్తే, ఇది కేవలం ఆర్థిక సమస్య మాత్రమే కాదు, ఒక మానవీయ సంక్షోభం. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందిందని చెప్పాలంటే, అక్కడ పనిచేసి విరమించిన వృద్ధులను ఆ ప్రభుత్వం ఎంత గౌరవంగా చూసుకుంటుందో దానిపైనే ఆధారపడి ఉంటుంది. జీవితాంతం సేవ చేసిన ఉద్యోగి రిటైర్మెంట్ తర్వాత కూడా గౌరవంగా, ఆర్థిక భద్రతతో జీవించేలా చేయడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత. అందువల్ల ప్రభుత్వం తక్షణమే స్పందించి, రిటైర్మెంట్ ప్రయోజనాల చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని నివారించడానికి దృఢమైన చర్యలు తీసుకోవాలి. చెల్లింపులు జరిగేవరకు సర్వీసు పొడిగింపువంటి సృజనాత్మక నిర్ణయాలను పరిశీలించి అమలుచేస్తే,ఉద్యోగులలో నమ్మకం పునరుద్ధరించబడుతుంది. ●

# ఇరాన్‌పై మళ్లీ అమెరికా దాడులు!

## ఒప్పందానికి రాకుంటే మళ్లీ సైనిక చర్య తప్పదంటున్న ట్రంప్



**వాషింగ్టన్, టెహ్రాన్, మే 16:** శాంతి ఒప్పందానికి రాకుంటే మళ్లీ సైనిక చర్య తప్పదంటూ ఇరాన్‌కు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీచేస్తున్న ట్రంప్ తీరును చూస్తుంటే ఇరాన్‌పై అమెరికా మరోసారి దాడులకు సిద్ధమవుతోందని తాజా పరిణామాలు స్పష్టంచేస్తున్నాయి. ప్రస్తుతం ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతున్నప్పటికీ, శాంతి చర్చలు కొలిక్కి రావడం లేదు. చర్చల్లో చాలా రోజులుగా ప్రతిష్టంభన కొనసాగుతోంది. చర్చలు ఎటూ తేలడం లేదు. ఇరాన్, అమెరికాఎవరికి వారు మొండి పట్టుదలతో ఉన్నారు. దీంతో సమస్య పరిష్కారానికి సైనిక చర్య ఒక్కటే సరైన దారి అని అమెరికా భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరోసారి ఇరాన్‌పై దాడులు చేసేందుకు అమెరికా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈసారి దాడులకు ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ 2.0 అనే పేరు పెట్టినట్లు తెలుస్తోంది. అందులోనూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తాజాగా చైనాలో పర్యటించడం ఈ ప్రచారానికి మరింత బలం చేకూరుస్తోంది. ఇరాన్ అణ్వాయుధ దేశం కావడాన్ని అమెరికాతోపాటు చైనా కూడా వ్యతిరేకించినట్లు అమెరికా తెలిపింది. ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండకూడదని ఇరు దేశాలు భావిస్తున్నాయి. దీంతో తాజా చర్చల్లో ఇరాన్‌పై దాడులు, అణ్వాయుధ తయారీ, హార్ముజ్ జలసంధి వంటి అంశాలు కూడా చర్చకు వచ్చాయి. ఇరాన్‌పై దాడులకు చైనా మద్దతును అమెరికా కోరినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, మళ్లీ దాడులకు దిగే అంశంపై అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రెండు దేశాల మధ్య గత ఏప్రిల్ 7 నుంచి కాల్పుల విరమణ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. నెల రోజులు గడిచినప్పటికీ శాశ్వత శాంతి ఒప్పందం మాత్రం కుదరడం లేదు. ఇరాన్ శాంతి ప్రతిపాదనల్ని అమెరికా అంగీకరించడం లేదు. అణ్వాయుధ తయారీ అంశంలో అంగీకారం కుదరడం లేదు. అమెరికా ప్రతిపాదనల్ని ఇరాన్ వ్యతిరేకిస్తోంది. ప్రస్తుత పరిస్తితుల్లో ఇరాన్‌పై దాడులకు అమెరికా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. మరోవైపు ఇజ్రాయెల్ కూడా ఇందుకు సిద్ధంగా ఉన్నట్లు అమెరికా ప్రతినిధులు తెలిపారు. త్వరలో ఇరాన్-అమెరికా మధ్య శాంతి ఒప్పందం కుదరకపోతే మళ్లీ దాడులు ప్రారంభమయ్యే అవకాశం మాత్రం ఉంది. ఇదే సమయంలో అవసరమైతే తిరిగి యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ కూడా ప్రకటించింది. మరోవైపు ఇరాన్‌పై యుద్ధం అంశం ట్రంప్‌కు రాజకీయంగా ఎలాంటి ఇబ్బందుల్ని తెస్తుందో చూడాలి. ఈ ఏడాది నవంబర్‌లో అమెరికాలో మిడ్ టర్మ్ ఎన్నికలు జరుగుతాయి.

### తైవాన్ స్వాతంత్ర్యం కోసం మేం పోరాడబోం: ట్రంప్

తైవాన్ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. అది తమకు కష్టమైన సమస్యేనని వెల్లడించారు. భౌగోళికంగా ఆ ప్రాంతం తమకు చాలా దూరంలో ఉందని వ్యాఖ్యానించారు. 'తైవాన్ అంశం క్లిష్టమైన సమస్యే. ఈ ద్వీపం.. చైనాకు కేవలం 95 కిలోమీటర్ల దూరంలో ఉండగా, అమెరికాకు మాత్రం 15 వేల కి.మీ.లకు పైగా దూరాన ఉంది. ఎక్కువవ దూరం కావడంతో మేం వేగంగా స్పందించడం కష్టమే. చైనా చాలా శక్తివంతమైన, పెద్ద దేశం కూడా. ఉద్రిక్తతల విషయంలో చైనా, తైవాన్‌లు సంయమనం పాటించాలి' అని ఓ వార్తా సంస్థతో మాట్లాడుతూ ట్రంప్ చెప్పారు. వారి స్వాతంత్ర్య ఆకాంక్షల కోసం అంతదూరం ప్రయాణించి మేం యుద్ధం చేయాలని అనుకోవడం లేదన్నారు. చైనా పర్యటన అనంతరం ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తైవాన్ సమస్యను సరిగ్గా పరిష్కరించకపోతే.. అమెరికా-చైనా మధ్య ఘర్షణ తలెత్తే ప్రమాదం ఉందని ట్రంప్‌నకు జిన్‌పింగ్ స్పష్టం చేసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అమెరికా-చైనాలు భాగస్వామ్య దేశాలుగా ఉండాలే తప్పా.. ప్రత్యర్థులుగా కాదని జిన్‌పింగ్ పేర్కొనడం గమనార్హం. తైవాన్‌న తనలో పూర్తిగా విలీనం చేసుకోవాలని చైనా కోరుకుంటోంది. తైవాన్ స్వాతంత్ర్యాన్ని అమెరికా బహిరంగంగా వ్యతిరేకించాలన్నది చైనా వాదన. 'తైవాన్ విషయంలో చైనా ఏకపక్ష చర్యలకు దిగరాదు' అని ఇంతకాలం అమెరికా స్పష్టం చేస్తూ వచ్చింది. దానికి భిన్నంగా ఇప్పుడు ట్రంప్ మాట్లాడుతున్నారు. తైవాన్‌కు ఆయుధాలు విక్రయించాలా, వద్దా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని చెప్పడమూ ఆయన వైఖరిలో మార్పును వెల్లడిస్తోంది.



# నెదర్లాండ్స్‌లో ప్రధాని మోడీకి ఎన్ఆర్ఐల అపూర్వ స్వాగతం

**హేగ్, మే 16:** ప్రధాని నరేంద్ర మోడీ తన నెదర్లాండ్స్ పర్యటనలో భాగంగా రాజధాని హేగనగరంలో ప్రవాసభారతీయులు శనివారం అపూర్వస్వాగతం పలికారు. ప్రధాని మోడీ రాక పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రధానిని చూసేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రవాస భారతీయులు ఆనందోత్సాహాలతో నిండిపోయారు. ఈ సందర్భంగా పలువురు ప్రవాసులు తమ సంతోషాన్ని పంచుకున్నారు. "మా దేశానికి విచ్చేసిన ప్రధాని మోడీకి స్వాగతం పలకడం మాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాం. ఆయన రాక మా అందరికీ గర్వకారణం" అని ఒకరు వ్యాఖ్యానించారు. "ఈ ఉదయం హేగ్‌లో ప్రధాని మోడీని చూసే అవకాశం రావడం నా అదృష్టం" అని మరో ప్రవాస భారతీయుడు తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. రామాయణ వరల్డ్ సంస్థ ప్రతినిధులు కూడా ప్రధానిని కలిసేందుకు ఎంతో ఉత్సాహంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, తమకు అవకాశం కల్పించినందుకు భారత రాయబార కార్యాలయానికి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మరోవైపు, ప్రవాస భారతీయులు చూపిన ఆదరణపై ప్రధాని మోడీ కూడా స్పందించారు. నెదర్లాండ్స్‌లో తనకు లభించిన స్వాగతం అద్భుతంగా ఉందని ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో పేర్కొన్నారు. కథక్, ఒడిస్సీ, భరతనాట్యం, కూచిపూడి, మోహినియాట్టం వంటి శాస్త్రీయ నృత్యాలతో పాటు గర్బా ప్రదర్శనతో తనకు స్వాగతం పలకడం విశేషమని ఆయన తన పోస్టులో వివరించారు. ఆ కార్యక్రమానికి సంబంధించిన కొన్ని ఫోటోలను కూడా పంచుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ, నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. డచ్ రాజు విల్లెంఅలెగ్జాండర్, రాణి మాక్సిమాతో కూడా సమావేశమవుతారు. మే 17 వరకు కొనసాగనున్న ఈ పర్యటనలో, అక్కడి ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ ప్రధాని భేటీ కానున్నారు. 2017 తర్వాత మోడీ నెదర్లాండ్స్‌లో పర్యటించడం ఇది రెండోసారి. భారత్‌నెదర్లాండ్స్ ద్వైపాక్షిక సంబంధాలలో ఈ పర్యటనను చాలా కీలకమైనదిగా నెదర్లాండ్స్ భావిస్తోంది.

## 19, 20 తేదీల్లో పుతిన్ చైనా పర్యటన..



**మాస్కో, మే 16:** రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చైనాలో పర్యటించనున్నారు. ఈనెల19, 20వ తేదీల్లో ఆయన పర్యటన కొనసాగుతుంది. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ఆయన భేటీ కానున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టూర్ చేసిన కొన్ని రోజుల తేడాలోనే రష్యా అధ్యక్షుడు చైనా ట్రిప్‌కు వెళ్తున్నారు. పుతిన్, జిన్‌పింగ్ ఇద్దరూ ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించనున్నారు. అంతర్జాతీయ, ప్రాంతీయ సమస్యలపై స్పందించనున్నారు. సంయుక్త డిక్లరేషన్‌పై ఇద్దరు నేతలు సంతకం చేయనున్నారు. ఇరాన్ సంక్షోభం నేపథ్యంలో ఇద్దరు నేతల భేటీ కీలకం కానున్నది. రష్యా అధ్యక్షుడికి చైనా ఆహ్వానం పంపినట్లు క్రెమ్లిన్ తన ప్రకటనలో తెలిపింది. పుతిన్ తన పర్యటనలో చైనా ప్రధాని లీక్వి యాంగ్‌ను కూడా కలుసుకుంటారు. వాణిజ్యం, ఆర్థిక సంబంధాలపై చర్చించుకోనున్నారు. గత ఆగస్టులోనే పుతిన్ చైనాలో విజిట్ చేశారు. బీజింగ్‌లో షాంఘై కార్పొరేషన్ ఆర్గనైజేషన్ సమ్మిట్ జరిగినప్పుడు పుతిన్ వెళ్లారు. చైనాలో పర్యటించనున్నారు. నవంబర్‌లో షెన్‌జెన్‌లో జరిగే ఏషియా పసిఫిక్ ఎకనామిక్ కార్పొరేషన్ మీటింగ్‌కు హాజరుకానున్నారు.

## యూరోప్ జనాభా కంటే ఎక్కువ మంది భారత్‌లో ఓటర్లు

### నెదర్లాండ్స్ పర్యటనలో ప్రధాని మోడీ

**హేగ్, మే 16:** మొత్తంయూరోప్‌లో ఉన్న జనాభాకంటే ఎక్కువోటర్లు భారత్‌లో ఉన్నారని, తమ దేశంలో 90 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని ప్రధాని నరేంద్రమోడీ చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 64 కోట్ల మంది ఓటు వేశారని యూరప్ దేశాల జనాభా మొత్తం కలిపినా 64 కోట్ల మంది కూడా లేరని వ్యాఖ్యానించారు. నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ఆయన హేగ్ నగరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధానికి అక్కడ సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనస్వాగతం లభించింది. ప్రవాస భారతీయులతో కరచాలనం, మాటామంతీ నిర్వహించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా ప్రవాస భారతీయులను ఎంతో ప్రశంసించేవారని ఈ సందర్భంగా ప్రధాని గుర్తు చేసుకున్నారు. హేగ్ నగరం భారతీయ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందన్నారు. కాలం మారినా భారతీయ సంస్కృతి మారలేదని కొనియాడారు. ఈ సందర్భంగా ఈయూ దేశాలను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ అగ్రస్థానంలో ఉన్నదని, నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ చెల్లింపులు జరుగుతున్నాయని చెప్పారు. భారత్‌లో ఒకప్పుడు కేవలం 4 యూనికార్న్ సంస్థలే ఉండేవని, ఇప్పుడు ఆ సంఖ్య 100 దాటిందని తెలిపారు. సెమీకండక్టర్ల విషయంలో భారత్ కీలక ముందడుగు వేసిందని అన్నారు. భారత్‌లో సెమీ కండక్టర్ ప్లాంట్ల పనులు జరుగుతున్నాయని చెప్పారు. మేడిన్ ఇండియా చిప్‌లు తయారవుతున్నాయని, ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను విజయవంతంగా నిర్వహించగలిగామని ప్రధాని గుర్తుచేశారు.

## యుపిలో ప్రసాదం తిన్న భక్తుల్లో 62 మందికి అస్వస్థత

**కన్నౌజ్, మే 16:** ఉత్తర ప్రదేశ్‌లోని ఒక గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రసాదం తిన్న భక్తుల్లో 62 మంది అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటన యూపీలోని కన్నౌజ్ జిల్లా, సిమెూపూర్ గ్రామానికి చెందిన మున్నాలాల్ కశ్యప్ అనే వ్యక్తి తన ఇంటిలో ఒక ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా బంధువులు, సన్నిహితుల్ని ఆహ్వానించారు. కార్యక్రమం అనంతరం అందరికీ భోజన ప్రసాదం అందించారు. అయితే, ఈ ప్రసాదం తిన్న తర్వాత భక్తులకు కొన్ని గంటల్లోనే కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు వంటివి మొదలయ్యాయి. రాత్రి పూట బలహీనంగా తయారయ్యారు. దీంతో వారి బంధువులు, కుటుంబ సభ్యులు ముందుగా ప్రథమ చికిత్స కోసం స్థానిక ప్రైవేటు క్లినిక్‌లకు తీసుకెళ్లారు. అయితే, ఇలాంటి లక్షణాలే ఎక్కువ మందికి కనిపించడం, కొందరి పరిస్థితి మరీ విషమించడంతో జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రికి అర్ధరాత్రి తరలించారు.

# వెళ్తే వెళ్లండి.. కొత్తగా పార్టీ నిర్మిస్తా!

## పార్టీ నేతల సమావేశంలో మాజీ సిఎం మమతా బెనర్జీ



**కోల్‌కత్తా, మే 16:** పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత, తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విబేధాలు తలెత్తాయనే ఊహాగానాలు వినిపించాయి. ఈ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారని తెలుస్తోంది. పార్టీలో ఉండాలనుకునే వారు ఉండవచ్చని, వద్దనుకునే వాళ్ళు వెళ్ళిపోవచ్చని ఆమె స్పష్టంగా చెప్పినట్లు టీఎంసీ వర్గాలు వెల్లడించాయి.ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ పార్టీ తరపున పోటీ చేసిన అభ్యర్థులతో కాళీఘాట్‌లోని తన నివాసంలో మమతా బెనర్జీ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో టీఎంసీ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మమతా బెనర్జీ మాట్లాడుతూ, ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటికీ పార్టీ తిరిగి పుంజుకుంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ మారాలనుకునే వారిని వెళ్ళనీయండని, పార్టీని కొత్తగా నిర్మిస్తానని ధీమా వ్యక్తం చేశారు. దెబ్బతిన్న పార్టీ కార్యాలయాలను పునర్నిర్మించాలని సూచించారు. వాటికి రంగులు వేద్దామని, అవసరమైతే తాను కూడా వేస్తానని తెలిపారు. టీఎంసీ ఎప్పటికీ తలవంచదని అన్నారు. ప్రజల తీర్పును వారు దొంగిలించారని విమర్శించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ పార్టీ మళ్లీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తంచేశారు. పార్టీ నుంచి వెళ్లాలనుకునేవారు వెళ్లిపోవచ్చని, తాను పార్టీని మళ్లీ కొత్తగా నిర్మిస్తానని అన్నారు. పార్టీలోనే ఉండాలని అనుకునేవాళ్ల ప్రత్యర్థుల చేతిలో దెబ్బతిన్న పార్టీ కార్యాలయాలను పునర్నిర్మించాలని పిలుపునిచ్చారు. కార్యాలయాలను పునర్నిర్మించి రంగులు వేయాలని సూచించారు. అవసరమైతే తాను కూడా స్వయంగా పార్టీ కార్యాలయాలకు రంగులు వేస్తానని చెప్పారు. టీఎంసీ ఎప్పటికీ తల వంచదని చెప్పారు.

ప్రజల తీర్పును బీజేపీ దొంగిలించిందని విమర్శించారు. తృణమూల్ పార్టీ తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఈ సమావేశానికి సంబంధించిన ఫొటోలను పంచుకుంది.

ఆ పోస్టుకు టీఎంసీ ఒక కుటుంబంలా ఐక్యంగా నిలుస్తుంది. ప్రజల తీర్పును దోచుకునే వారి ముందు మేం ఎప్పటికీ తలవంచం. సత్యమే గెలుస్తుందని క్యాప్షన్ రాసింది. కాగా బెంగాల్‌లో మొత్తం 294 స్థానాలకు ఇటీవల అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా 3 దఫాలుగా అధికారంలో ఉన్న టీఎంసీ కేవలం 80 సీట్లనే గెలుచుకుంది.

మమతకు కంచుకోట అయిన భవానీపూర్‌లో ఆమె ఓటమి పాలయ్యారు.

# మంత్రులకు శాఖలు కేటాయించిన సిఎం విజయ్

### హోం, మహిళా శిశుసంక్షేమం, రెవెన్యూ సిఎం వద్దనే..



**చెన్నై,మే 16:** తమిళనాడులో కొత్తగా ఏర్పడిన టీవీకే ప్రభుత్వంలోని మంత్రులకు శాఖలను శనివారం కేటాయించారు. హోం, పోలీస్, మహిళా శిశు సంక్షేమం వంటి కీలక శాఖలను ముఖ్యమంత్రి విజయ్ తన వద్దే ఉంచుకున్నారు. ప్రజా, సాధారణ పరిపాలన, రెవెన్యూ, ప్రత్యేక కార్యక్రమాల అమలు, యువజన, వృద్ధులు, దివ్యాంగుల సంక్షేమం, పురపాలక పరిపాలన, పట్టణ, నీటి సరఫరా శాఖల బాధ్యతలు కూడా ఆయన నిర్వహించనున్నారు. సీనియర్ నేత కేఏ సెంగోట్టయ్యన్‌కు ఆర్థిక శాఖ కేటాయించారు. కొత్త ప్రభుత్వంలో ఆర్థిక, పెన్షన్లు, పెన్షన్ అలవెన్సుల శాఖలను ఆయన నిర్వహిస్తారు. విజయ్ కేబినెట్‌లో పిన్న వయస్కురాలైన మంత్రి సెల్వి ఎస్ కీర్తనకు పరిశ్రమల శాఖను కేటాయించారు. పెట్టుబడుల ప్రోత్సాహ శాఖ బాధ్యతలను కూడా ఆమె పర్యవేక్షిస్తారు. మరోవైపు టీవీకేలో కీలకమైన ఎన్ ఆనంద్ గ్రామీణాభివృద్ధి, జలవనరుల శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. గ్రామీణాభివృద్ధి, పంచాయతీలు, పంచాయతీ యూనియన్, పేదరిక నిర్మూలన, గ్రామీణ రుణగ్రస్తత, చిన్న నీటిపారుదలతో సహా సాగునీటి ప్రాజెక్టులు ఆయన పరిధిలోని శాఖల్లో ఉన్నాయి. మరో మంత్రి ఆదవ్ అర్జునకు ప్రజా పనులు, క్రీడాభివృద్ధి శాఖలు కేటాయించారు. క్రీడాభివృద్ధితో పాటు భవనాలు, రహదారులు, చిన్న ఓడరేవులతో సహా ప్రజా పనులను ఆయన పర్యవేక్షిస్తారు. డాక్టర్ కేజీ అరుణ్‌రాజ్‌కు ఆరోగ్యం, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖలను కేటాయించారు. పి. వెంకటరమణన్‌కు ఆహార, పౌర సరఫరాల శాఖలు లభించాయి. వినియోగదారుల పరిరక్షణ, ధరల నియంత్రణ వ్యవహారాలు కూ ఆయన పర్యవేక్షణలో ఉన్నాయి. మరో మంత్రి ఆర్. నిర్మల్ కుమార్‌కు ఇంధన వనరులు, న్యాయ శాఖ బాధ్యతలు అప్పగించారు. విద్యుత్, సంప్రదాయేతర ఇంధన అభివృద్ధి, న్యాయ శాఖ, న్యాయస్థానాలు, జైళ్లు, అవినీతి నివారణ, శాసనసభ, గవర్నర్, ఎన్నికలు, పాస్‌పోర్ట్‌ల శాఖలు ఆయన పరిధిలోకి వస్తాయి. మంత్రి రాజ్‌మోహన్‌కు పాఠశాల విద్య, తమిళ అభివృద్ధి, సమాచార, ప్రచార శాఖ బాధ్యతలు అప్పగించారు. పురావస్తు శాస్త్రం, తమిళ అధికార భాష, తమిళ సంస్కృతి, ఫిల్మ్ టెక్నాలజీ, సినిమాటోగ్రాఫ్ చట్టం, న్యూస్‌ప్రింట్ నియంత్రణ, స్టేషనరీ, ప్రింటింగ్, ప్రభుత్వ ముద్రణాలయాలను కూడా ఆయన పర్యవేక్షిస్తారు. మరో మంత్రి డాక్టర్ టి.కె. ప్రభుకు సహజ వనరుల శాఖను కేటాయించారు. ఖనిజాలు, గనుల శాఖల బాధ్యతలను ఆయనకు అప్పగించారు.



## మాల్దీవుల్లో విషాదం.. స్కూబా డైవింగ్‌కు వెళ్లి ఐదుగురు మృతి

### కొనసాగుతున్న గాలింపు చర్యలు

**మాలె, మే 16:** పర్యాటక కేంద్రమైన మాల్దీవుల్లో విషాదం జరిగింది. అక్కడి దీవుల్లోని ఒక సముద్ర గర్భంలోని గుహలోకి స్కూబా డైవింగ్ చేస్తూ వెళ్లిన ఐదుగురు అన్వేషకులు ప్రాణాలు కోల్పోయారు. దేశ చరిత్రలోనే ఇది అతిపెద్ద స్కూబా డైవింగ్ ప్రమాదమని అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ఇటలీకి చెందిన మోనికా మాంటె ఫాల్కన్, జార్జియా సోమాకల్, ఫెడెరికో గ్వాల్టైరి, మ్యురియెల్ ఒడెనినో, జియాన్లుకా బెనెడెట్టి అనే ఐదుగురు స్కూబా డైవర్లు వావు అటోల్ అనే సముద్ర గర్భంలోని గుహలోకి గురువారం అన్వేషణకు వెళ్లారు. ఇది దాదాపు 50 మీటర్ల లోతు ఉంటుంది. నీళ్లలో అన్వేషణకు వెళ్లిన వారు ఎంతసేపటికి పైకి రాలేదు. దీనిపై సమాచారం అందుకున్న అధికారులు, రక్షక దళాలు సహాయక చర్యలు ప్రారంభించాయి. ఐదుగురి కోసం అన్వేషణ సాగిస్తున్నాయి. వీరిలో బెనెడెట్టి అనే ఒక స్కూబా డైవర్ మృతదేహం మాత్రమే దొరికింది. నీళ్లలో గుహ ముఖద్వారం వద్ద అతడి మృతదేహం లభ్యమైంది. మిగతా నలుగురి కోసం ఆపరేషన్ కొనసాగుతోంది.

# సంక్షిప్తంగా..

### తమిళ సిఎం విజయ్‌కి ఇంటినుంచే లంచ్‌బాక్స్!

**చెన్నై, మే 16:** తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నటుడు సి. జోసెఫ్ విజయ్, తన విలక్షణమైన పనితీరుతో వార్తల్లో నిలుస్తున్నారు. ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచే ఆయన అనుసరిస్తున్న క్రమశిక్షణ, సమయపాలన రాష్ట్ర అధికార వర్గాల్లో చర్చకు దారితీసాయి. ఓ సాధారణ ప్రభుత్వ ఉద్యోగి మాదిరిగా ఆయన వ్యవహరిస్తున్న తీరుపై ఉన్నతాధికారులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈనెల 10న ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ ప్రతిరోజూ నిర్దేశిత సమయానికి పావుగంట ముందే చెన్నైలోని సెయింట్ జార్జ్ కోటలో ఉన్న సచివాలయానికి చేరుకుంటున్నారు. ఇంటి నుంచి స్వయంగా లంచ్ బాక్స్ తెచ్చుకుంటూ ఆదర్శంగా నిలుస్తున్నారు. భోజన విరామ సమయంలో కూడా తన ఛాంబర్‌కే పరిమితమై, భోజనం ముగించి వెంటనే తిరిగి విధుల్లో నిమగ్నమవుతున్నారు.

### అతీంద్రియ శక్తులున్నాయని నమ్మించి పలువురిపై అత్యాచారం!

**లండన్, మే 16:** తనకు అతీంద్రియ శక్తులున్నాయని నమ్మించి 12 ఏళ్ల బాలికలు సహా పలువురు మహిళలపై అత్యాచారాలకు పాల్పడిన భారత సంతతి ఇమామ్‌కు యూకే కోర్టు జీవిత ఖైదు విధించింది. తూర్పు లండన్‌కు చెందిన 54 ఏళ్ల అబ్దుల్ హాలీమ్ ఖాన్ కనీసం 20 సంవత్సరాలు జైలులో గడపాలని స్నారెస్‌బ్రూక్ క్రౌన్ కోర్టు తీర్పు వెలువరించింది. ఓల్డ్ ఫోర్డ్ రోడ్‌లో ఇమామ్‌గా పనిచేస్తున్న అబ్దుల్ హాలీమ్ ఖాన్ తన మతపరమైన హోదాను అడ్డం పెట్టుకుని తొమ్మిదేళ్ల పాటు ఘోరాలకు పాల్పడ్డాడు. 2005 నుంచి 2014 మధ్య కాలంలో ఏడుగురు మహిళలు, బాలికలను లైంగికంగా హింసించాడు. బాధితులతో ఏకాంతంగా మాట్లాడాలని చెప్పి వారిని ఫ్లాట్లు, రహస్య ప్రదేశాలకు పిలిపించేవాడు. అక్కడ వారిపై లైంగిక దాడికి పాల్పడుతూ తనను ఒక అతీత శక్తి (జిన్) ఆవహించిందని నమ్మించే ప్రయత్నం చేసేవాడని విచారణలో తేలింది.

### గ్యాంగ్‌రేప్ కేసు-ఇద్దరు మహిళలు సహా ఐదుగురి అరెస్ట్

**గ్వాలియర్, మే 16:** మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌లో కిడ్నాప్‌కు గురైన బాలికపై బెంగళూరులో సామూహిక అత్యాచారం జరిగిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దారుణమైన కేసులో ఇద్దరు మహిళలు సహా ఐదుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది జనవరిలో గ్వాలియర్‌కు చెందిన బాలికను నిందితులు కిడ్నాప్ చేసి బెంగళూరుకు తరలించారు. బాలిక కనిపించకపోవడంతో ఆమె తల్లి ఫిబ్రవరిలో పోలీసులకు ఫిర్యాదు చేసింది. తన కుమార్తెను మాయమాటలు చెప్పి బెంగళూరుకు తీసుకెళ్లారని ఆమె తన ఫిర్యాదులో పేర్కొంది. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు వెంటనే దర్యాప్తు ప్రారంభించి, బెంగళూరులో బాలికను గుర్తించి రక్షించారు. ఆ సమయంలో ఆమెను బందీగా ఉంచిన ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు.

### ఐసిస్ అగ్ర కమాండర్ హతం : ట్రంప్ పోస్టు

**వాషింగ్టన్, మే 16:** ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అమెరికా, నైజీరియా సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించాయి. అతడి మృతితో ప్రపంచవ్యాప్తంగా ఐసిస్ కార్యకలాపాలు మరింత బలహీనమవుతాయని ట్రూత్‌లో ట్రంప్ పోస్టు పెట్టారు. 'నా ఆదేశాల మేరకు అమెరికా బలగాలు, నైజీరియా భద్రతా బలగాలు ఐసిస్ అగ్ర కమాండర్ అబు-బిలాల్ అల్-మినూకిని మట్టుబెట్టాయి. ఐసిస్‌లో రెండో అత్యున్నత హోదాలో ఉన్న మినూకి ఆఫ్రికాల్లో దాక్కోగలనని భావించాడు. కానీ మా గూఢచార వర్గాలు అక్కడా ఉన్నాయనే విషయం తెలుసుకోలేకపోయాడు. ఇక అతడు ఆఫ్రికా ప్రజలను భయభ్రాంతులకు గురిచేయలేదు. అమెరికన్లు లక్ష్యంగా ఆపరేషన్లకు ప్లాన్ చేయడంలో సహకరించలేడు. అమెరికాతో కలిసి పనిచేసిన నైజీరియా ప్రభుత్వానికి థాంక్స్' అని ట్రంప్ రాసుకొచ్చారు.

### మనీలాండరింగ్ కేసులో ప్రియాంకగాంధీ భర్త వాద్రాకు ఊరట!

**గురుగ్రామ్, మే 16:** హర్యానాలోని గురుగ్రామ్ భూ కుంభకోణం, మనీలాండరింగ్ కేసులో ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ భర్త రాబర్ట్ వాద్రాకు బెయిల్ లభించింది. ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. దాంతో వాద్రాకు పెద్ద ఉపశమనం లభించినట్లయ్యింది. ఇవాళ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరైన వాద్రాకు ప్రత్యేక న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రాబర్ట్ వాద్రాకు చెందిన స్కై లైట్ హాస్పిటాలిటీ సంస్థ 2008లో హర్యానాలోని శిఖోపూర్ గ్రామంలో ఒంకార్వేగర్ ప్రాపర్టీస్ నుంచి 3.53 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఈ డీల్ సమయంలో వాద్రా తప్పుడు పత్రాలు సమర్పించారని, ఎలాంటి నగదు చెల్లించకుండా (నగదుగా మారని చెక్కు ద్వారా) లావాదేవీలు జరిపారని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది.

# మైనర్‌బాలిక 28 వారాల ప్రెగ్నెన్సీ తొలగించండి

## ప్రభుత్వ వైద్యకళాశాలకు మద్రాస్ హైకోర్టు ఆదేశం

**చెన్నై, మే 16:** 12 ఏళ్ల మైనర్ బాలిక గర్భం దాల్చిన కేసులో తీర్పు ఇచ్చింది. 28 వారాల ప్రెగ్నెన్సీ తొలగించాలని మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.ప్రభుత్వ నమ్మక్కల్ మెడికల్ కాలేజీ, ఆస్పత్రికి ఈ ఆదేశాలు జారీ చేసింది. మైనర్ అమ్మాయిపై లైంగిక దాడికి పాల్పడి ఆమెను గర్భవతిని చేశారు. ఆమె ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రెగ్నెన్సీ తొలగించాలని మద్రాసు హైకోర్టు ఆదేశించింది. హైకోర్టుకు చెందిన వెకేషన్ బెంచ్ ఈ ఆదేశాలు ఇచ్చింది. మైనర్లు గర్భం దాల్చడాన్ని ఇటీవల సుప్రీంకోర్టు వ్యతిరేకించిన విషయం తెలిసిందే. కేసులను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణమే కొత్త చట్టాన్ని రూపొందించాలని సుప్రీం తన ఆదేశాల్లో పేర్కొన్నది. పాత చట్టాల ప్రకారం మైనర్లు తమ గర్భాన్ని తొలగించుకునేందుకు 20 వారాల వరకు అనుమతి ఉన్నది. తమిళనాడు కేసులో బాధితురాలి తల్లి మద్రాసు హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. 12 ఏళ్ల తన కూతుర్ని ఓ నిందితుడు రేప్ చేసినట్లు ఆమె పేర్కొన్నది. బీఎన్ఎస్ సెక్షన్ 87 కింద క్రిమినల్ కేసు నమోదు చేశారు. 2021 పోక్సో చట్టంలోని వివిధ సెక్షన్లకింద మరియు 6 కింద కేసు బుక్ చేశారు. ప్రస్తుతం ఆ మైనర్ గర్భం దాల్చి 28 వారాలు అవుతోంది. ఆ అమ్మాయికి ప్రభుత్వ నమ్మకల్ మెడికల్ కాలేజీలో చికిత్స జరుగుతోంది. అయితే ప్రెగ్నెన్సీ తొలగించేందుకు ప్రభుత్వ అనుమతి కావాలని తల్లి తన పిటీషన్‌లో కోరింది. మద్రాసు హైకోర్టు జస్టిస్ ఎల్ విక్టోరియా గౌరి ఈ కేసులో తీర్పు ఇచ్చారు. ప్రెగ్నెన్సీ తీసివేసేందుకు ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని, కానీ పాజిటివ్ దిశలో ఆదేశాలు కావాలని ప్రభుత్వ న్యాయవాది కోరారు. ప్రభుత్వ వివరణను ఆమోదించిన కోర్టు ప్రెగ్నెన్సీ తొలగించాలని ఆదేశిస్తూ, పిటీషన్‌ను క్లోజ్ చేశారు. ప్రెగ్నెన్సీ తొలగింపు విషయంలో కొన్ని రూల్స్ ఉన్నాయి.

## దేశంలో తొలిసారి రూ.182 కోట్ల జీహాదీ డ్రగ్స్ రికవరీ

### కేంద్ర హోంమంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, మే 16:** దేశంలో తొలిసారి జిహాదీ డ్రగ్ ను స్వాధీనం చేసుకున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. అంతర్జాతీయ నార్కోటిక్స్ ట్రాఫిక్కింగ్ బృందంపై ఉక్కుపాదం మోపినట్లు తెలిపారు. కాప్టగాన్ అనే ఆ డ్రగ్ విలువ మార్కెట్లో సుమారు 182 కోట్లు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. డ్రగ్స్ పట్టివేతకు ఆపరేషన్ రేజ్‌పిల్ అనే కోడ్ నేమ్ పెట్టారు. డ్రగ్ ట్రాఫిక్కింగ్‌కు పాల్పడిన విదేశీ వ్యక్తిని అరెస్టు చేశారు. ఆ కన్‌సైన్మెంట్ ను పశ్చిమాసియా దేశాలకు తరలిస్తున్నారు. ఇండియాను ట్రాన్సిట్ మార్గంలో వాడేందుకు ప్రయత్నించారు. అమిత్ షా తన ఎక్స్ అకౌంట్‌లో ఈ విషయాన్ని చెప్పారు. డ్రగ్ ఫ్రీ ఇండియా కావలన్న లక్ష్యంతో మోడీ సర్కారు పనిచేస్తోందని వివరించారు.

# లౌకికవాదుల ఓట్లు తొలగించకుండా జాగ్రత్తలు

## పిసిసి చీఫ్ మహేశ్‌కుమార్, ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్

## సర్‌పై పార్లమెంట్‌వారీగా జూమ్ సమావేశం

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణలో అక్రమపద్ధతుల నివారణకు, లౌకికవాదులైన ఓటర్లను తొలిగించకుండా బూత్ స్థాయిలో పార్టీ బలోపేతం చేయడంతోపాటు బూత్‌లెవల్ ఏజెంట్లతో సమన్వ యం చేసుకొని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలని ఎఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, అన్నారు. శనివారం పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా జూమ్ సమావేశాలు నిర్వహించారు. ఎఐసిసిసెక్రటరీ సచిన్ సావంత్‌తోపాటు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇంచార్జీలు కోఆర్డినేటర్లు తదితరులు హాజరైనారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ బూత్‌లెవల్ ఏజెంట్లను అంకితభావంతో పనిచేసేవారిని నియమించుకోవాలని బూత్‌పై పట్టు ఉన్నవాళ్ళకు బాధ్యతలు ఇవ్వాలని ఆమె సూచించారు.ఎన్నికల సంఘం పరోక్షంగా ప్రతి నియోకవర్గంలో ఇన్ని ఓట్లు తీసేయాలనీ గోప్యంగా నిబంధన విధించే అవకాశం ఉందనీ అర్హులై ఏ ఓటరు కూడా తన ఓటు హక్కును కోల్పోకూడదని హెచ్చరించారు. అందులో కొన్ని వర్గాలు నివసించే ప్రాంతాలపై ఫోకస్ చేసే అవకాశం ఉంది.వాస్తవానికి బిఎల్ఒలు ఇంటింటి పరిశీలన చేయాలనీ అది సజావుగా సాగుతోంది లేనిది చూడాలని సూచించారు. ఒకటికి రెండు,మూడు మార్లు వెళ్లి పరిశీలన చేసిన తర్వాత డబుల్ ఓటు, మరణించిన లేదా వలస వెళ్లిన అంశాలను ధృవీకరించుకుని సవరించాల్సి ఉంటుందని వివరించారు. ఎన్నికల సిబ్బంది కార్యాలయాల్లో కూర్చుని చేసే అవకాశం ఉందా అనే అంశంపై కూడా దృష్టిసారించాలని సూచించారు.ఓటును తొలగించే క్రమంలో అందుకు కారణాలను వివరిస్తూ నోటీసులు ఇవ్వాలి. అకారణంగా తొలగింపునకు గురైన ఓటర్లకు తిరిగి అప్పీల్ చేసుకోవటం, దరఖాస్తుచేసుకునేందుకు మూడు నెలల సమయం ఖచ్చితంగా ఇచ్చేలా ఎన్నికల కమీషన్, జిల్లా కలెక్టర్లకు పార్టీ తరపున విజ్ఞప్తి చేయాలనీ చెప్పారు.పార్టీ పరంగా తీసుకుంటే ప్రతి బూత్ స్థాయిలో జరిగే కసరత్తుకు పార్టీ కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, పార్టీ బాధ్యతలు పని విభజన చేసుకుని,బూత్‌స్థాయి అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలనీ తెలిపారు. వారు పర్యటించే సమయాల్లో వారితో పాటు కలిసి ఇంటింటి పరిశీలన చేసి..ఓటరు -ఇంటి వారిగా సమీక్ష చేయాలి.ఒక వేళ అధికారులు ఉద్దేశపూర్వకంగా తొలగిస్తే బూత్ అధికారి నుండి ఆర్ఒడీ, జిల్లా కలెక్టర్‌నుండి రాష్ట్ర ఎన్నికల కమీషన్ వరకు ఆన్‌లైన్ ఆఫ్‌లైన్‌ఫిర్యాదులు చేయాలనీ చెప్పారు.

జూమ్ మీటింగ్ లో పాల్గొన్న రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మీనాక్షినటరాజన్‌తో మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో నల్లగొండ, భువనగిరి లోక్‌సభల్లో చేపట్టే ఓటర్ల జాబితా సవరణ పార్టీ శ్రేణులు సన్నద్ధంగా ఉన్నదనీ ప్రకటించారు. ప్రతి శాసనసభ మండలం, నియోజకవర్గం వారిగా ఫిర్యాదులు కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి,ఇతర సీనియర్ నాయకులం అందరం దీనిపై సీరియస్ గా ఉంటామనీ,ఏమైనా ఇబ్బంది అనుకుంటే పార్టీ తరుపున పోరాటాలు చేసేందుకు వెనుకాడమనీ తెలిపారు..ఈ సవరణ కార్యక్రమం జరిగినన్నీ రోజులుప్రతి రోజు అప్రమత్తంగా ఉండాలనీ ఆయన చెప్పారు.అందుకోసం ప్రతి వారం ప్రత్యేక సమీక్ష నిర్వహించుకుని కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు, సాధారణ ప్రజల ఓట్లను రద్దు చేయకుండా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లాలనీ కోరారు ఇందులో క్రియాశీలకంగా పనిచేసే కార్యకర్తలు, నాయకులను పార్టీ గుర్తించి తగు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. భువనగిరి,నల్లగొండ పార్లమెంట్ స్థానాలు అధికారంలో లేనప్పుడు గెలిచామనీ గుర్తుచేశారు.నామినేటెడ్,కార్పోరేషన్ పదవుల్లో 20,30 ఏళ్లుగా పార్టీకి సేవ చేస్తున్న వారికి ఇవ్వాలనీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రతిపాదన పట్ల ఎఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సానుకూలంగా స్పందించారు.పార్టీ కోసం కష్టపడే వాళ్ళకే పదవులు ఇస్తామని,మీరు పార్టీలో సీనియర్ నాయకులు,సీనియర్ మంత్రి నామినేటెడ్ పదవుల కోసం అర్హులైన వారి పేర్లు మీరు ఇవ్వండి అని మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సూచించారు.




# ఘనంగా స్త్రీనిధి వార్షిక కార్యాచరణ ప్రణాళిక అమలు కార్యక్రమం

## మహిళల ఆర్థిక స్వావలంబనకు బలమైన వేదిక: మంత్రి సీతక్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 16:** ప్రజాభవన్‌లో స్త్రీనిధి వార్షిక కార్యాచరణ ప్రణాళిక అమలు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ సీఎస్ దాన కిషోర్, పంచాయతీరాజ్ కమిషనర్ దివ్య దేవరాజన్, స్త్రీనిధి ఎండీ విద్యాసాగర్ రెడ్డి, డిప్యూటీ ఎండీ శ్రీనాథ్, స్త్రీనిధి ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్త్రీనిధి ఉద్యోగులంతా కలిసి స్త్రీనిధి స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్‌ను ఏర్పాటు చేసుకోగా, మంత్రి సీతక్క అభినందించారు. సంఘం ఉద్యోగులను ఐక్యం చేయడమే కాకుండా, హక్కులతో పాటు బాధ్యతలను కూడా గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. ఉద్యోగులు తమ ప్రయోజనాలతోపాటు లక్షలాది మహిళల ఆర్థిక సంక్షేమాన్ని కాపాడాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, 'రాజ్యాంగం హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్దేశించింది. స్త్రీనిధి సంస్థ మన ఇల్లు లాంటిది. సంస్థను కాపాడుకుంటేనే ఉద్యోగుల హక్కులు, భవిష్యత్తు సురక్షి తంగా ఉంటాయి' అన్నారు. 2011లో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీనిధి, నేటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో మరింత బలోపేతం అవుతోందన్నారు. మైక్రో ఫైనాన్స్ సంస్థలు, అధిక వడ్డీ వ్యాపారుల బారిన పడుతున్న మహిళలను ఆదుకోవడానికే స్త్రీనిధి ఏర్పాటు చేశామని తెలిపారు.ఇప్పటివరకు స్త్రీనిధి ద్వారా 32 లక్షల మందికి పైగా మహిళలకు రూ.24 వేల కోట్ల రుణాలు అందించడం గొప్ప విజయమని మంత్రి పేర్కొన్నారు.స్త్రీనిధి అసలు సిసలు మాహిళా బ్యాంక్ అని కొనియాడారు. తెలంగాణ మహిళలకు స్త్రీనిధి ఒక నమ్మకమైన బ్యాంక్‌గా ఎదగాలని ఆకాంక్షి ంచారు. తెలంగాణ స్త్రీనిధి మోడల్‌ను ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు.'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం. ఆ దిశగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. మహిళల అభివృద్ధే తెలంగాణ అభివృద్ధి అనే నమ్మకంతో ప్రభుత్వం ముందుకు సాగుతోంది' అని మంత్రి తెలిపారు. దేశ జీడీపీలో మహిళల భాగస్వామ్యం ప్రస్తుతం 18 శాతానికే పరిమితమైందని, అభివృద్ధి చెందిన దేశాల్లో అది 40 శాతానికి చేరుకుందని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ మహిళలు కూడా ఆ స్థాయికి ఎదగాలని, అందుకోసం ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందన్నారు.చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి అవకాశాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, ముఖ్యంగా గ్రామీణ మహిళల ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పిస్తూ వారి జీవనోపాధిని మెరుగుపరుస్తున్నామని తెలిపారు. స్త్రీనిధి సంస్థపై కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం పనిచేస్తున్న సంస్థ ప్రతిష్టను దెబ్బతీయడానికి కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు.

# 21 నుండి జూన్ 1 వరకు సరస్వతీనది అంత్యపుష్కరాలు

## మొదటిరోజు జగద్గురు శంకరవిజయేంద్ర సరస్వతీస్వామి, గవర్నర్ పుణ్యస్నానాలు

## సచివాలయంలో ఏర్పాట్లను సమీక్షించిన మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, సిఎస్ రామకృష్ణారావు



శనివారం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహిస్తున్న మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, సిఎస్ రామకృష్ణారావు తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 16:** ఈ నెల 21న కాళేశ్వరంలో ప్రారంభం కానున్న సరస్వతీ అంత్య పుష్కరాలకు దాదాపు 40 లక్షల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేసినందున, ఈ పుష్కరాలకు హాజరయ్యేవారికి ఏవిధమైన ఇబ్బందులు లేకుండా విస్తృత ఏర్పాట్లను చేపడుతున్నట్లు రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, దుద్దిళ్ల శ్రీధర్ బాబులు తెలిపారు. సరస్వతీ అంత్య పుష్కరాల ఏర్పాట్లపై శనివారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర పరిశ్రమలు, ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మే 21 వ తేదీ ఉదయం 5.43 గంటలకు కంచి కామకోటి పీఠం స్వామి జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతీ పుణ్య స్నానం ఆచరించి సరస్వతీ అంత్య పుష్కరాలను ప్రారంభిస్తారని వెల్లడించారు.కాళేశ్వరం ఆలయంలో దర్శనాలు, పుష్కర స్నానాలకు వచ్చే వివిధ పీఠాధిపతులకు తగు ఏర్పాట్లు, పుష్కర ఘాట్‌ల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ, ఇటీవల విజయ వంతంగా నిర్వహించిన మేడారం జాతర స్ఫూర్తితో సరస్వతి అంత్య పుష్కరాలను విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. ప్రతీ రోజూ ఒక ప్రముఖ పీఠం స్వామిజి ఈ పుష్కారాల్లో పాల్గొని పుణ్య స్నానం చేస్తారని, ఉదయం హోమాల నిర్వహణ, సాయంత్రం పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ అంత్య పుష్కరాల అనుభవాలు రానున్న గోదావరి పుష్కరాలకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ, ఈ అంత్య పుష్కరాలకు విస్తృతమైన మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేసినందున పెద్ద సంఖ్యలో యాత్రికులు హాజరయ్యే అవకాశమున్నందున శానిటేషన్, ట్రాఫిక్, ప్రోటోకాల్, రవాణా, తాగునీటి సౌకర్యం తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, 2012 లో జరిగిన సరస్వతి పుష్కరాలకు కేవలం 2 లక్షల మంది మాత్రమే హాజరవగా, గత సంవత్సరం జరిగిన ఆది పుష్కరాలకు దాదాపు 40 లక్షల మంది హాజరయ్యారని వెల్లడించారు. ఈ అంత్య పుష్కరాలలో ప్రతి రోజు హోమాలు, ఘాట్ వద్ద హారతి, సాంస్కృతిక కార్యక్రమాలు, తెప్పోత్సవం నిర్వహణతో పాటు పెద్ద పిండ ప్రదానాలు జరుగుతాయని అన్నారు. మొదటి రోజు కంచి స్వామిజీతోపాటు రాష్ట్ర గవర్నర్ కూడా పుణ్య స్నాలకు హాజరవుతారని అన్నారు. ఈసారి ప్రత్యేకంగా ఒక మ్యూజియం ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంత రావు మాట్లాడుతూ అతిథి గృహాలు, 100 గదుల చౌల్ట్రీ, ఘాట్ వద్ద టెంట్ హౌస్‌ల ఏర్పాటు, ప్రముఖులకు ఆహ్వానాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్ ఏర్పాటు, నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లకు రెవెన్యూ శాఖ సమన్వయం చేపడుతోందన్నారు. తాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం, నిర్వహణ, ఘన వ్యర్థాల తొలగింపు వంటి ఏర్పాట్లు గ్రామీణ నీటి సరఫరా శాఖ చేస్తుందని అన్నారు. అలాగే, వైద్య ఆరోగ్య శాఖ 12 రోజుల పాటు వైద్య శిబిరాలు, అంబులెన్సులు,మందులు, అత్యవసర బృందాలను ఏర్పాటు చేస్తుందని, పోలీసు శాఖ తగిన పార్కింగ్ ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల గుర్తింపు, రూట్ మ్యాపులు, లేఅవుట్ తయారీ, వాచ్ టవర్లు, సీసీటీవీ పర్యవేక్షణ, వాకీటాకీలు, మొబైల్ కనెక్టివిటీ, సూచిక బోర్డులు, భద్రతా ఏర్పాట్లు చేపట్టిందని పేర్కొన్నారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామ చంద్రన్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, ఐ.జి చంద్ర శేఖర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. జెన్ కో ఎండి హరీష్, భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహా రెడ్డి, భూపాలపల్లి ఎస్.పి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతపై సిజెఐ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

## డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** భారత ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) సూర్య కాంత్ నిరుద్యోగ యువతపై చేసిన అవమానకర వ్యాఖ్యలను భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. దేశంలోని నిరుద్యోగ యువతను అందరిపై దాడి చేసే బొద్దింకలతో పోలుస్తూ సీజేఐ చేసిన వ్యాఖ్యలు అత్యంత అవమానకరమైనవి మాత్రమే కాకుండా, అటువంటి ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి నుంచి రావడం మరింత ఆందోళనకరమని రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అన్నారు. నిరుద్యోగం అనేది దేశం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య అని, యువత దాని భారాన్ని భరిస్తోందన్నారు. పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) బులెటిన్ ప్రకారం, 2026 ఏప్రిల్‌లో దేశ నిరుద్యోగ రేటు 5.2 శాతంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగం గత నెలలోని 4.3 శాతం నుండి 4.6 శాతానికి పెరిగిందని, పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం 6.6 శాతంగా ఉందన్నారు. ఈ గణాంకాలు పెరుగుతున్న నిరుద్యోగం, బలహీనమైన కార్మిక భాగస్వామ్యం యువత ఉద్యోగ మార్కెట్‌పై కొనసాగుతున్న ఒత్తిడిని సూచిస్తున్నాయన్నారు. ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తున్న మహిళలపై భారం మరింత పెరుగుతోందని, కేంద్ర ప్రభుత్వం జుమ్లా రాజకీయాలు తప్ప నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తాజాగా అమల్లోకి తెచ్చిన కార్మిక కోడ్లు, కార్మిక వ్యతిరేక చట్టాల ద్వారా శ్రమ మార్కెట్‌ను మరింత అసంఘటితంగా మార్చిందన్నారు. పెరుగుతున్న కాంట్రాక్టు విధానం యువతకు స్థిరమైన ఉద్యోగ అవకాశాలు, భద్రమైన భవిష్యత్తును దూరం చేసిందని... లక్షలాది మంది యువకులు అసంఘటిత ఉపాధిపై ఆధార పడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలాంటి కష్టాలను పరిగణనలోకి తీసు కోకుండా ప్రధాన న్యాయమూర్తి నిరుద్యోగ యువతను బొద్దింకలతో పోల్చడం ద్వారా వారి వ్యక్తిత్వాన్ని అవమానపరిచారని ఆందోళన వ్యక్తం చేశారు.

# ప్రపంచ యుద్ధాలు నియంత్రిస్తాననే మోడీ.. ప్రశ్నపత్రాల లీకేజి ఆపకపోవడం హాస్యాస్పదం

## పిసిసి మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా.రేఖ బోయలపల్లి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ప్రపంచ యుద్ధాలు నియంత్రిస్తాననే భారత ప్రధానమంత్రి మోడీ దేశంలో ప్రశ్నాపత్రాలు లీకేజి కాకుండా ఆపడంలో విఫలమవడం హాస్యాస్పదంగా ఉందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి ఎద్దేవా చేశారు. నీట్, యుజిసినెట్, ఎస్ఎస్‌సి రైల్వేపోలీసు రిక్రూట్‌మెంట్ స్టేట్‌పబ్లిక్‌సర్వీసు కమీషన్ వంటి పరీక్షాపత్రాలు 2014 నుంచి వరుసగా 89 పేపర్ లీకుకావడం,పరీక్షలు రద్దుకావడం యువతలో నిరాశ కలిగిస్తోందని అన్నారు. గాంధీభవన్‌లో శనివారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ యువత భవిష్యత్తు చీకట్లో నెడుతూ ఇదేనా మీ వికసిత భారత్ అని ప్రశ్నించారు.దేశ నిరుద్యోగం 45 ఏళ్ళగరిష్ఠంకు చేరి యువత భవిష్యత్ అంధకారం అవుతుంటే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం ప్రచార రాజకీయాల్లో మునిగిపోయిందని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 19 రాష్ట్రాల్లో పరీక్షా అవకతవకలు, దాదాపు 2 కోట్ల మంది అభ్యర్థులు ప్రభావితమైన పరిస్థితి దేశ విద్యా, నియామక వ్యవస్థలపై తీవ్రమైన అనుమానాలను సృష్టించిందని ఆమె ఆవేదన చెందారు. మధ్యతరగతి జీవులు అప్పులు చేసి వేల రూపాయలు ఖర్చుచేసి చదువుకొంటే ఎక్సామ్‌మాఫియా చేతిలో చివరకు దగాపడుతున్నారని ఆరోపించారు.పేపర్ లీకేజి కారణంగా విద్యార్థులు నిరుద్యోగులు మానసికంగా స్థైర్యం కోల్పోతున్నారని వారికి డబ్బు రూపంలో నష్ఠపరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. మెరిట్ వ్యవస్థ కూలిపోతే దేశభవిష్యత్ ప్రమాదంలో పడుతోందని లీకైన ప్రశ్నాపత్రాలు, ఉజ్వల భవిష్యత్ కోసం కలలుకన్న వారి కలలు చెల్లాచెదురైతే ఎలా వికసిత భారత్ నిర్మిస్తామని ఆమె మోడీని ప్రశ్నించారు.

# ఎకరాకు 25 క్వింటాళ్ల చొప్పున మొక్కజొన్న సేకరణ

## వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మొక్కజొన్నల కొనుగోలు మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఎకరాకు 25 క్వింటాళ్ల చొప్పున రూ.4,173 కోట్లను వ్యయం చేస్తూ రైతులు నష్టపోకుండా కాపా డుతామని వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో మొక్కజొన్న సేకరణ ప్రక్రియపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది.ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేందర్ మోహన్, సహకార శాఖ ప్రత్యేక కమిషనర్ రాహుల్ రాజ్‌ఉన్నతాధికారులతో కలిసి పాల్గొన్నారు.

క్వింటాల్‌కు రూ.2400 చొప్పున ధరను చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు. మొక్కజొన్నలు సేకరణ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకొన్నామని అన్నారు. చేనేత సహకార సంఘాల రుణమాఫీ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రాన్ని సమర్పించిన చేనేత సంఘాల నాయకులు ఇచ్చారనీ దానిపై కూడా సానుకూలంగా స్పందించాలని భువనగిరి పార్లమెంట్ చామల కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు. న్యాలపట్ల చేనేత సహకార సంఘం ప్రతినిధులు గౌరవనీయులైన రాష్ట్ర చేనేత, జౌళి వ్యవసాయ శాఖ మంత్రితుమ్మల నాగేశ్వరరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని చేనేత సహకార సంఘాలు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

ప్రధానంగా రూ. 35 కోట్ల రుణమాఫీని తక్షణమే అమలు చేసి, కుదేలవుతున్న చేనేత సంఘాలను ఆదుకోవాలని వారు వినతిపత్రం సమర్పించారు. ఎంపి చామల చొరవతో చేనేత కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి వచ్చాయనీ మంత్రి తుమ్మల తెలిపారు.

# రెండు విడతల్లో ఫైనల్ ఎంబిబిఎస్ పార్ట్-2 పరీక్షలు నిర్వహించాలి

## ఎన్ఎంసి దృష్టికి తీసుకెళ్లాలని హెల్త్ వర్సిటీకి జూడాల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ఫైనల్ ఎంబీబీఎస్ పార్ట్-2 పరీక్షలను రెండు విడతల్లో నిర్వహించాలని తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్(టిజూడా) కోరుతోంది. 2022-23 బ్యాచ్ ఫైనల్ ఇయర్ ఎబీబీఎస్ పార్ట్-2 (ఫేజ్4) పరీక్షలను రెండు విడతల్లో నిర్వహించాలని కోరుతూ హెల్త్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్, రిజిస్ట్రార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్‌కు వినతిపత్రం సమర్పించినట్టు జూడా ప్రెసిడెంట్ డాక్టర్ జి విక్రమ్, జనరల్ సెక్రటరీ డాక్టర్ నరహరి చంద్రకాంత్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం నేషనల్ మెడికల్ కౌన్సిల్(ఎన్ఎంసీ) మార్గదర్శకాల ప్రకారం ఫైనల్ ఇయర్ ఎంబీబీఎస్ పార్ట్-2లో మొత్తం 9 క్లినికల్ సబ్జెక్టుల పరీక్షలను ఒకేసారి నిర్వహించడం వల్ల విద్యార్థులు తీవ్రమైన మానసిక ఒత్తిడి, అకడమిక్ భారాన్ని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రధానంగా 2021 బ్యాచ్ విద్యార్థులు అన్ని క్లినికల్ సబ్జెక్టుల పరీక్షలను కలిసి రాయడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. గతంలో జీఎంఈఆర్-2019 ప్రకారం ఈఎన్‌టీ, ఆప్తామాలజీ సబ్జెక్టులు ఫైనల్ ఎంబీబీఎస్ పార్ట్-1లో ఉండేవని, అయితే ప్రతిపాదిత నెక్ట్స్ పరీక్ష దృష్ట్యా ఎన్ఎంసీ వాటిని ఫైనల్ ఎంబీబీఎస్ పార్ట్ 2కు మార్చిందని తెలిపారు. 2022-23 బ్యాచ్‌కు నెక్ట్స్ అమలు కాలేదని, అదేవిధంగా 2024-25 బ్యాచ్ నుంచి మళ్లీ ఈఎన్‌టీ, ఆప్తామాలజీ పరీక్షలను పార్ట్1కు మార్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో 2022-23 బ్యాచ్ విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఫైనల్ ఎంబీబీఎస్ పార్ట్2 పరీక్షలను రెండు దశల్లో నిర్వహించాలని జూడా కోరింది. మొదటి దశ పరీక్షలను సెప్టెంబర్, అక్టోబర్‌లో ఈఎన్‌టీ, ఆప్తామాలజీ, రెండవ దశలో ఏప్రిల్, మే 2027లో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఒబెస్ట్రిక్స్ అండ్ గైనకాలజీ, పిడియాట్రిక్ తదితర ప్రధాన క్లినికల్ సబ్జెక్టులు నిర్వహించాలి. విద్యార్థుల మానసిక ఆరోగ్యం, అకడమిక్ పనితీరు, క్లినికల్ నైపుణ్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ అంశాన్ని ఎన్ఎంసీ దృష్టికి తీసుకెళ్లాలని హెల్త్ యూనివర్సిటీ అధికారులను జూడా కోరింది.

# పదేళ్లలో కొత్తగా ఒక్క ఆస్పత్రి నిర్మాణాన్నైనా పూర్తి చేశారా?

## కెటిఆర్‌పై ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ విమర్శలు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** కోవిడ్ మహమ్మారి ప్రబలడంతో ఆనాటి ప్రభుత్వంపై విమర్శలు రావడంతో ఏడున్నరేళ్ల ఒక్క కొత్త ఆసుపత్రి కట్టని వాళ్లు సోయి తెచ్చుకొని గచ్చిబౌలిలో ఒక బోర్డుపెట్టి టిమ్స్ ఆసుపత్రి ప్రారంభిస్తున్నామని ఒక డ్రామాకు తెర లేపారని ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ ఆరోపిం చారు. శనివారం సిఎల్‌పిలో మీడియాతో ఆయన మాట్లాడతూ సనత్ నగర్ టిమ్స్ ఆస్పత్రి తాము కట్టి రోగులకు సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చామని కెటిఆర్ చెప్పుకున్నాడని ఆరోపించారు. తనను తాను గొప్ప పనులు చేశామని చెప్పుకునే రోగం కెటిఆర్‌కు వచ్చిందని, దీనిని వైద్య పరిభాషలో నారిసిస్టిక్ పర్సనాలిటీ అంటారనీ తానే ఉపముఖ్యమంత్రి అనుకొని కెటిఆర్ సనత్‌నగర్ టిమ్స్‌లో పర్యటించాడనీ ఆస్పత్రికి పోతే పద్దతి ప్రకారం వెళ్లాలి. వందలాది మంది జనాన్ని తీసుకుని ఆస్పత్రికి వెళ్లాడని దుయ్యబట్టారు. టిమ్స్ ఆస్పత్రుల నిర్మాణం కోసం జీవో ఇవ్వడానికి బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఏడేళ్లు పట్టిందని మేం ధర్నాలు చేస్తే హాస్పిటల్స్‌లో మౌలిక సదుపాయాలు కల్పించారని ఆయన వివరించారు. పదేళ్లలో కొత్త గా ఒక్క ఆస్పత్రి నిర్మాణానైనా మొదలు పెట్టి పూర్తి చేశారా అని ప్రశ్నించారు. ఏ ఆస్పత్రిని ప్రారంభించారో కెటిఆర్ చెప్పాలనీ కోరారు.

# రాహుల్‌ను ప్రధానమంత్రి చేసే వరకు విశ్రమించవద్దు: విహెచ్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాహుల్‌ను ప్రధానమంత్రిగా చేసేవరకు దక్షిణాది రాష్ట్రాలకు చెందిన నాయకులు విశ్రమించకూడదని ప్రజల్లో భారతీయ జనతాపార్టీవైఫల్యాలపై చైతన్యం తీసుకొని రావాల్సినఅవసరం ఉందని తెలంగాణ బిసి సంక్షేమశాఖ సలహాదారు వి.హనుమంతరావు అన్నారు.కేరళ రాష్ట్ర కాంగ్రెస్ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే చెన్నితాల రమేష్ ను ఎఐసిసి మాజీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ సలహాదారులు వి.హనుమంత రావు శనివారం నాడు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇటీవల కేరళ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ హోదాలో చెన్నితాల రమేష్ చేసిన కృషిని వి.హెచ్ కొనియాడారు.

# పాదయాత్ర కాదు.. మోకాళ్ల యాత్ర చేసినా పాలమూరు ప్రజలు నమ్మరు

## ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్, ఎమ్మెల్యేలు మధుసూదన్, మేఘారెడ్డి

**హైదరాబాద్,మే16,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, నిరంజన్‌రెడ్డి పాలమూరు పైన పాదయాత్ర చేస్తామని అంటున్నారని ఉనికి కోసం వాళ్లు మోకాళ్ల యాత్ర చేసినా పాలమూరు ప్రజలు నమ్మరని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలు మధుసూధన్‌రెడ్డి, తూడి మేఘారెడ్డి విమర్శించారు. సిఎల్‌పి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి పైన బిఆర్ఎస్ నాయకుల తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందనీ ఎద్దేవా చేశారు.తొమ్మిదిన్నర యేళ్ల జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, ఆనాటి ముఖ్యమంత్రి కెసిఆర్ ద్రోహంపైన మాట్లాడ కుండా జీ హుజూర్ అన్నట్లుగా వ్యవహరించారనీ ఇప్పుడు మొసలి కన్నీరు కారుస్తున్నారనీ తెలిపారు.2013 లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల పోరాటంతో అప్పటి సిఎం డిపిఆరన కోసం 6 కోట్లు కేటాయించారనీ గుర్తుచేశారు.2014 లో బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక కుట్రతో, కాసుల కకుర్తి తో కెసిఆర్ జూరాల నుంచి శ్రీశైలం బ్యాక్ వాటర్ కు తీసుకువచ్చాడనీ చెప్పారు. డిపిఆర్ తయారు చేయడానికి కెసిఆర్ కు ఏడు యేళ్లు పట్టిందనీ అన్నారు.

పాలమూరు రంగారెడ్డి దారి మార్చి రాజకీయజూదం ఆడిన చరిత్రకెసిఆర్‌దనీ అన్నారు. ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వకుండా రూ.27 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత కెసిఆర్ అని విమర్శించారు. మా ప్రభుత్వ హయాంలో అన్ని అనుమతులు తీసుకువచ్చి రూ.ఏడు వేల కోట్ల ఖర్చు చేశామనీ అన్ని ఆటంకాలను పక్కన పెట్టి ప్రాజెక్టును పూర్తి చేస్తున్నామనీ తెలిపారు. 2027 డిసెంబర్ నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముందుకు వచ్చామనీ చెప్పారు.భూసేకరణ కోసం ఆరువేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామనీ చెప్పారు.పాలమూరు బిడ్డ నే ముఖ్యమంత్రి గా ఉన్నాడనీ పాలమూరు సస్యశ్యామలం అవుతుందనీ రాబోయే రోజుల్లో ప్రజలే బుద్ధి చెపుతారనీ అన్నారు. పాలమూరు గడ్డ పైన పుట్టిన మేం జిల్లా ప్రజల కోసం పనిచేస్తున్నామనీ ఇక తమకు పుట్టగతులు ఉండవనే మాజీ మంత్రులు అబద్దాలు చెపుతున్నారనీ ఆవేదన చెందారు.పాలమూరు పైన చర్చకు ఎక్కడికైనా వస్తామని సవాల్ విసిరారు. పాలమూరు రంగారెడ్డిపైన కవిత విమర్శలకు ముందు సమాధానం చెప్పాలని పిచ్చి మాటలు మాట్లాడితే సహించమని హెచ్చరించారు.

# తెలంగాణ మంత్రివర్గంలో నాకు చోటు ఇవ్వండి

## రాహుల్‌గాంధీతో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి భేటీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** తెలంగాణ కేబినెట్‌లో రంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం లేదని ప్రస్తుతం ఖాళీగా ఉన్న మూడు మంత్రి పదవుల్లో ఒకదాని లో తనకు అవకాశం కల్పించాలని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అఖిభారత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాందీకి విన్నపాలు చేసుకొన్నారు. శనివారం ఢిల్లీలో రాహుల్‌గాంధీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతోపాటు వినతి పత్రం అందజేశారు.అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లాకు ముగ్గురు నుంచి ఆరుగురు మంత్రులు ఉండేవారని రాహుల్‌కు వివరించారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత జిల్లాలో 44 అసెంబ్లీ నియోజకవర్గాలు, 8 పార్లమెంట్ స్థానాలకు పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ కారణంగానే తాను మంత్రి పదవి ఆశిస్తున్నట్లు చెప్పారు. తమ కుటుంబం మూడు తరాలుగా కాంగ్రెస్ పార్టీలోనే పని చేస్తోందని తెలిపారు. బూత్ స్థాయి నుంచి తాను పని చేసినట్లు గుర్తు చేశారు. నాలుగు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశానని పార్టీ అధికారంలోకి రావాలనే ఏకైక లక్ష్యంతో కృషి చేసినట్లు రాహుల్‌కు తెలిపారు.ఈ మేరకు మంత్రి పదవి కోసం రాహుల్ గాంధీకి వినతి సమర్పించగా సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తనకు మంత్రి పదవి వచ్చేలా రాహుల్ గాంధీతో మాట్లాడి అవకాశం కల్పిస్తారని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై జిల్లా కలెక్టర్లతో సిఎస్ టెలీకాన్ఫరెన్స్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 18 తేదీ నుండి 23వ తేదీ వరకు నిర్వహించే యువజన, క్రీడా, పర్యాటక వారోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మే 18 నుండి 23 వ తేదీ వరకు నిర్వహించే కార్యక్రమాల నిర్వహణపై స్పెషల్ సిఎస్‌లు జయేష్ రంజన్, వాణి ప్రసాద్‌లతో కలసి శనివారం సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువతలో క్రీడా స్ఫూర్తి, దేహదారుఢ్యం, సామాజిక చైతన్యం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ఈ కార్యక్రమాలను చేపట్టినట్టు తెలిపారు. అదే విధంగా పర్యాటక ప్రాంతాలపై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం కల్పించాలని, పర్యాటక ప్రాంతాలను ప్రజలు సందర్శించేలా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రధానంగా స్పోర్ట్స్ కార్యక్రమాలను రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో నిర్వహించాలన్నారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, యువజన సంఘాలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఈనెల 18న నిర్వహించే ఫిట్ తెలంగాణా థీమ్‌తో రాష్ట్ర, జిల్లా కేంద్రాలలో 5కె రన్, అదేవిధంగా అన్ని మండల కేంద్రాలలో వ్యాకథాన్, యోగ తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తెలంగాణలో పర్యాటక రంగానికి ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటి చెప్పేందుకు ఈ వారోత్సవాలు దోహదపడతాయని, దీనిలో భాగంగా ఈ వారం రోజులు రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అన్ని మ్యూజియంలలో ఉచిత ప్రవేశం కల్పించనున్నట్టు వెల్లడించారు. ల్లాల్లో కొనసాగుతున్నధాన్యం కొనుగోళ్లపై కూడా జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ధాన్యం కొనుగోళ్లలో ఎక్కడ జాప్యం లేకుండా, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.



## ప్రపంచానికి ఇంధన సంక్షోభం ముంచుకొస్తోంది

### నెదర్లాండ్స్‌లో ప్రధాని మోడీ హెచ్చరిక

**హేగ్, మే 16:** ప్రపంచానికి ఇపుడు ఇంధన సంక్షోభం ముంచుకొస్తోందని, యుద్ధాల కాలంలో చమురుపై ఆధారపడిన దేశాలకు సంక్లిష్ట సవాళ్లు ఎదురవుతున్నట్లు ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రస్తుత ప్రపంచ పరిస్థితులపై ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తం చేశారు. నెదర్లాండ్స్‌లోని హేగ్ నగరంలో పర్యటిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీభవిష్యత్తు గురించి ప్రపంచాన్ని హెచ్చరించారు. నెదర్లాండ్స్‌లో నివసిస్తున్న భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రధాని మోదీ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ప్రపంచం ఎదుర్కొంటున్న ముప్పులను హెచ్చరిస్తూనే, మరోవైపు భారతదేశం సాధిస్తున్న అద్భుతమైన ప్రగతిని, సాంకేతిక విజయాలను ప్రపంచ వేదికపై ఘనంగా చాటిచెప్పారు. మానవాళి ఇప్పుడు అత్యంత క్లిష్టమైన సవాళ్లను ఎదుర్కొంటోందని ఆయన అన్నారు. 'మొదట కొవిడ్19 మహమ్మారి ప్రపంచాన్ని కుదిపేసింది, ఆ తర్వాత యుద్ధాలు ప్రారంభమయ్యాయి, ఇప్పుడు ఇంధన సంక్షోభం ముంచుకొస్తోంది. ఈ దశాబ్దం ప్రపంచానికి విపత్తుల దశాబ్దంగా మారుతోంది' అని మోడీ వ్యాఖ్యానించారు. కొనసాగుతున్న యుద్ధాలు, అంతర్జాతీయ అస్థిరత కారణంగా గత దశాబ్దాలుగా సాధించిన పురోగతి రివర్స్ అయ్యే ప్రమాదం ఉందని, తద్వారా ప్రపంచ జనాభాలో చాలా మంది మళ్లీ పేదరికంలోకి నెట్టబడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఈ పరిస్థితి మారడానికి తక్షణ చర్యలు అవసరమని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా అస్థిరత ఉన్నప్పటికీ, భారతదేశం మాత్రం అప్రతిహతంగా దూసుకుపోతోందని ప్రధాని స్పష్టం చేశారు. దేశం సాధించిన కొన్ని కీలక విజయాలను ఆయన వివరించారు.

## ముఖ్యమంత్రి ముందుగా ఇచ్చిన మాట నిలబెట్టుకోండి

### భవిష్యత్తు రాజకీయాల గురించి తరువాత మాట్లాడండి

### బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుగా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని, ప్రజా సమస్యలు పరిష్కరించాలని, ఆ తర్వాత భవిష్యత్ రాజకీయాల గురించి మాట్లాడితే కనీసం ప్రజలు నమ్మే పరిస్థితి ఉంటుందని మహబూబ్‌నగర్ ఎంపి, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని, తర్వాత జాతీయ రాజకీయాల్లోకి వెళ్తానని సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే, ప్రజా సమస్యలపై అవగాహన కన్నా, పగటి కలలపై ఎక్కువ దృష్టి పెట్టినట్టుగా కనిపిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి మీరు, మీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు, గ్యారంటీలు, వాగ్దానాలు ఏం అమలు చేశారో ముందుగా చెప్పాలన్నారు.

## చక్కెర ఎగుమతులపై బ్యాన్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** చక్కెర ఎగుమతులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చక్కెర ఎగుమతులపై నిషేధం విధించింది. ఈ నిర్ణయం తక్షణమే అమలులోకి వస్తుందని ప్రకటించింది. ఈ మేరకు వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం ముడి, తెల్ల, శుద్ధి చేసిన చక్కెరలపై ఈ నిషేధం వర్తిస్తుంది. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ వరకు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ బ్యాన్ కొనసాగుతుందని స్పష్టం చేసింది.

## రాజస్థాన్‌లో నీట్ అభ్యర్థి ఆత్మహత్య

**జైపూర్, మే 16:** దేశ వ్యాప్తంగా వైద్య విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం జాతీయ స్థాయిలో నిర్వహించిన నీట్ యూజీ పరీక్ష రాసిన అభ్యర్థి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. నీట్ రద్దుతో మనస్తాపం చెందిన అతడు బలవంతంగా ప్రాణాలు తీసుకున్నాడు.



నీట్ ఎగ్జామ్‌లో 650 మార్కులు వస్తాయని తన కుమారుడు చెప్పినట్లు తండ్రి వాపోయారు. కనికా కి ధాని గ్రామానికి చెందిన ప్రదీప్ మేఘ్వాల్, గత మూడేళ్లుగా తన ఇద్దరు సోదరీమణులతో కలిసి సికార్‌లో నివసిస్తున్నాడు. నీట్ కోసం ప్రైవేట్ కోచింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందాడు. ఈనెలలో జరిగిన నీట్ పరీక్ష రాశాడు. పేపర్ లీక్ నేపథ్యంలో నీట్ పరీక్షను ఎన్డీఏ రద్దు చేసింది. దీంతో ప్రదీప్ తీవ్ర మనస్తాపం చెందాడు. శుక్రవారం మధ్యాహ్నం సీలింగ్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గమనించిన అక్క వెంటనే కత్తెరతో స్కార్ఫ్‌ను కత్తిరించింది. ఇంటి యజమాని, పోలీసులకు సమాచారం అందించింది. అతడ్ని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు నీట్ పరీక్షలో తన కుమారుడు బాగా రాణించాడని, 650 మార్కులు సాధిస్తానని చెప్పాడని తండ్రి రాజేష్ కుమార్ మేఘ్వాల్ పోలీసులకు తెలిపారు. ఈసారి ప్రభుత్వ వైద్య సీటు ఖాయమని గట్టి నమ్మకంతో ఉన్నాడని చెప్పారు. అయితే నీట్ పరీక్ష రద్దు కావడంతో తీవ్ర నిరాశకు గురయ్యాడని, డిప్రెషన్‌లోకి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడ్డాడంటూ విలపించారు.

# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో విద్యుత్ సంస్థల్లో విప్లవాత్మక మార్పులు

### దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి జితేష్

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) తో విద్యుత్ సంస్థల్లో విప్లవాత్మక మైన మార్పులు వస్తున్నాయని దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి జితేష్ వి పాటిల్ వెల్లడించారు. విద్యుత్ సంస్థలకు సంబంధించిన కార్యకలాపాల్లో ఏఐని అనుసంధానించడం ద్వారా మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. లక్నోలో జరిగిన ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ కాన్క్లేవ్‌లో విద్యుత్ పంపిణీ వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ విద్యుత్ గ్రిడ్ల నుండి వస్తున్న భారీ డేటాను విశ్లేషించడానికి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక శక్తివంతమైన సాధనంగా మారిందని తెలిపారు. ముఖ్యంగా డిమాండ్ ప్లానింగ్, విద్యుత్ నష్టాల నివారణ, అంతరాయం లేని విద్యుత్ సరఫరా వంటి అంశాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కచ్చితమైన అంచనాలు వేయగలుగుతున్నట్లు వివరించారు. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగాన్ని మూడు ప్రధాన విభాగాలుగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. అసెట్ ఇంటెలిజెన్స్ ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల పనితీరును పర్యవేక్షించి, అవి పాడవ్వకముందే గుర్తించడం, కన్స్యూమర్ ఇంటెలిజెన్స్ తో వినియోగదారుల డేటాను విశ్లేషించి సేవల నాణ్యతను పెంచేందుకు అవకాశం ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఉద్యోగులకు ఆధునిక ఏఐ సాధనాలపై శిక్షణ ఇచ్చి వారి పనితనాన్ని మెరుగుపరుస్తున్నామన్నారు. ఏఐ కేవలం ఉన్నతాధికారులకే పరిమితం కాకూడదని, సంస్థలోని ప్రతి విభాగానికి ఏఐ యాక్సెస్ కల్పించామని జితేష్ వి పాటిల్ వెల్లడించారు. దీనివల్ల క్షేత్రస్థాయి సిబ్బంది కూడా స్థానిక సమస్యలకు పరిష్కారాలు కనుగొంటున్నారని, తద్వారా కోట్లాది రూపాయల ఆదా సాధ్యమవుతోందని ఆయన పేర్కొన్నారు. ఇది నిర్ణయ ప్రక్రియను వేగవంతం చేయడమే కాకుండా, క్లిష్టమైన సాంకేతిక సవాళ్లను అధిగమించే ఆత్మవిశ్వాసాన్ని ఇస్తోందని తెలిపారు. సాంకేతికత ఎంత పెరిగినా, ప్రజాప్రయోజనాలకు సమర్థవంతంగా వాడటంలో మానవ మేధస్సుదే తుదినిర్ణయమని స్పష్టం చేశారు.

## తెలంగాణ అంటే కొన్ని వేల సంవత్సరాల చరిత్ర

### సాంస్కృతిక, పర్యాటక, పురావస్తు శాఖల మంత్రి జూపల్లి

### త్వరలో సకల ప్రయోజనాలు ధ్యేయంగా ప్రభాతభేరి కార్యక్రమం




సభలో ప్రసంగిస్తున్న మంత్రి జూపల్లి కృష్ణారావు తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 16, ప్రభాతవార్త :** తెలంగాణ అంటేనే కొన్ని వేల సంవత్సరాల తెలంగాణ ఆత్మను ప్రతిబింబింపజేస్తూ అద్భుత కట్టడాలు, చరిత్ర. ఏవిధమైన సాంకేతిక పరిజ్ఞానం లేని వందల వేల సంవత్సరాలక్రితం అద్భుతమైన చెక్కుచెదరని కట్టడాలు నిర్మించారని తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, పురావస్తుశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. నేడు ఎంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమున్నా నాటికి సాటిగా నిర్మించలేకపోతున్నామన్నారు. అలనాటి గొప్ప గొప్ప దేవాలయాల ప్రాధాన్యతను కళ్లకుకడుతూ అందులో లీనమై పోయేటట్లుగా నృత్యరూపకాన్ని ప్రదర్శించినం దుకు గురు ప్రమోద్‌రెడ్డి, శిష్యులను అభినందించారు. శ్రావ్యమైన సంగీతం, భావుకత, ఆధ్యాత్మికత సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించే మంచి ప్రయత్నమిది అన్నారు.

హిందూధర్మం అత్యంతం ప్రాచీనమైన జీవనవిధానమని, ఇంత గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచంలో మరెక్కడా లేవన్నారు. కోట్లాది ప్రజల విశ్వాసం, శతాబ్దాలుగా వస్తున్న ఆధ్యాత్మిక వారసత్వం సంపద మనదని గుర్తుచేశారు.

ఇలాంటి ప్రయోజనాత్మక ప్రదర్శనలు రాష్ట్రవ్యాప్తంగా, అన్ని దేవాలయాల వద్ద జరపాల్సిన అవసర ముందని చెప్పారు. త్వరలో సాంస్కృతికశాఖ ద్వారా ప్రభాతభేరి కార్యక్రమాన్ని చేపట్టను న్నామని, తద్వారా సమాజంలోని రకరకాల రుగ్మతలు, నేరాలు ఘోరాలు, చెడువ్యవసానాలు, అప్పులు, ఆత్మహత్యలు, హత్యలు, చదివేస్తె ఉన్నమతి పోయిందన్నట్లు స్థితి నెలకొందని, వీటిని పోగొట్టడం కోసం కళాకారుల్ని కళల్ని లఘుచిత్రాలు, స్కిడ్స్ ద్వారా ప్రతీవ్యక్తికి చేరేవిధంగా, వారి ఆలోచనావిధానం మార్చేవిధంగా మార్పుకు ఈ ప్రభాతభేరి కళారూపాలతో ఒక ప్రయత్నమన్నారు. నృత్యగురు ప్రమోద్‌రెడ్డి నేతృత్వంలో పలు ప్రముఖ తెలంగాణ పుణ్యక్షేత్రాలను సాక్షాత్కరిస్తూ ఆయా పుణ్యక్షేత్రాల ప్రాముఖ్యతను, ప్రాశస్త్యాన్ని, చరిత్ర, కళాసంపదను కళ్లకుకట్టిన శాస్త్రీయ ఇతివృత్త నృత్యరూపకం తెలంగాణ పుణ్యక్షేత్రాలు విచ్చేసిన అశేషప్రేక్షకులను తన్మయుల్నిచేసి ఆధ్యాత్మికలోకంలో విహరింపజేసింది. ఈ నృత్యరూపకంలోని కళాకారులను ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు.

## నేడు జెఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్ష

### 1.80 లక్షల మంది దరఖాస్తు

**హైదరాబాద్, మే 15, ప్రభాతవార్త:** ఐఐటీల్లో ఇంజినీరింగ్ బీటెక్ కోర్సుల్లో ప్రవేశాల కోసం దేశ వ్యాప్తంగా నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్ (జేఈఈ) అడ్వాన్స్‌డ్-2026 పరీక్షను నేడు(ఆదివారం) నిర్వహించనున్నారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి దేశ వ్యాప్తంగా సుమారు 1.80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిసింది. పేపర్-1 పరీక్షను ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. పేపర్-2 పరీక్షను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించనున్నారు. జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించిన 2,50,182 మంది అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హులు. వారిలో సుమారు 1.80 లక్షల మంది మాత్రమే అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 45 వేల మంది హాజరుకానున్నట్టు తెలుస్తోంది. 2025-26 విద్యా సంవత్సరంలో 23 ఐఐటీల్లో 18,160 ఐఐటీ సీట్లు అందుబాటులో ఉండగా ఈ ఏడాది అదనంగా మరో 300 సీట్లు పెరిగే అవకాశముంది. తెలంగాణలో 13 నగరాల్లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్, హైదరాబాద్, కరీంనగర్, ఖమ్మం, కోదాడ, కొత్తగూడెం, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, సత్తుపల్లి, సిద్దిపేట, సూర్యాపేట, వరంగల్‌లో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌కి సంబంధించి ఈ నెల 21న వెబ్‌సైట్లో అభ్యర్థుల ఓఎంఆర్ పత్రాలను అందుబాటులో ఉంచనునన్నారు. ఈ నెల 25న ప్రాథమిక కీ విడుదల చేసానతరు. జూన్ 1న తుది కీతోపాటు తుది ఫలితాలు విడుదల చేయనున్నారు. జూన్ 2 నుంచి జాయింట్ సీట్ అలకేషన్(జోసా) కౌన్సెలింగ్ ప్రారంభించి జులై 24 వరకు కొనసాగించనున్నారు. ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను ఐఐటీ రూర్కీ నిర్వహించనుంది. గత ఏడాది అడ్వాన్స్‌డ్‌లో రిజర్వేషన్ల ప్రకారం కటాఫ్ మార్కుల ఆధారంగా 54,378 మందికి జోసా కౌన్సెలింగ్‌లో పాల్గొనేందుకు అర్హత లభించింది.

## సింగరేణిలో అగ్ని ప్రమాదం.. రూ.6 కోట్ల ఆస్తి నష్టం

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్‌లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. రాష్ట్రంలోని సింగరేణికి చెందిన మణుగూరు ఓపెన్ కాస్ట్ 2 మైన్‌లో పనిచేస్తున్న షావల్ అగ్నిప్రమాదానాకి గురైంది. ఈ ప్రమాదంలో షావల్ దగ్ధమై సుమారు రూ.6 కోట్ల ఆస్తి నష్టం జరిగినట్లు సింగరేణి అధికారవర్గాలు అంచనా వేస్తున్నాయి. మణుగూరు ఓపెన్ కాస్ట్ 2 మైన్ లో ఓబీ పనులు నిర్వహిస్తున్న బ్రహ్మపుత్ర షావెల్ సెకండ్ షిఫ్ట్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పూర్తిగా దగ్ధమైంది. ఆపరేటర్ అశోక్ చాకచక్యంగా మంటలనుంచి తప్పించుకున్నాడు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ భారీగా ఆస్తి నష్టం సంభవించింది. ప్రతి షిఫ్ట్ లో షావల్ మెయింటినెన్స్ లో భాగంగా వాటర్ స్ప్రెయింగ్ చేసి ఆయిల్ లీకేజీలు పరీక్షించాల్సి ఉన్నా సకాలంలో గుర్తించలేకపోవడంతో హోస్ పైప్ నుంచి హైడ్రాలిక్ ఆయిల్స్ లీకై ఎండ వేడితో పాటు మిషన్ వేడికి ఒక్కసారిగా మంటలు అంటుకున్నట్లు చెబుతున్నారు.

## మెహదీపట్నంలో భారీగా పట్టుబడిన ఎండిఎంఎ డ్రగ్స్

**హైదరాబాద్(కార్వాన్), మే 16, ప్రభాతవార్త:** హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్, మెహదీపట్నం పోలీసులు సమన్వయంతో పక్కా సమాచారంతో ఉమ్మడి ఆపరేషన్ నిర్వహించారు. మెహదీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ పరిమాణంలో మత్తుపదార్థమైన ఎండీఎంఏ విక్రయిస్తున్న ఒక ప్రధాన డ్రగ్ పెడ్లర్, మరో ముగ్గురు సబ్ పెడ్లర్లు డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న నలుగురు వినియోగదారులను పోలీస్ లు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ రఘునాథ్ గైక్వాడ్ తెలిపిన సమాచారం ప్రకారం నిదితుల వివరాలు ప్రధాన డ్రగ్ పెడ్లర్ ఏ వన్ గా ఎమ్. శుభమ్‌కుమార్ మిశ్రా19 సోహమ్ నాయక్ అలియాస్ జిత్తు 19, కలంగి రాజేష్ 28, డ్రగ్స్ వినియోగదారులు ఏ5,6,7.8గా మహ్మద్ అబ్రార్ అల్జమా26, రషీద్ బిన్ హుస్సేన్ 28, ఖాజా జోహైబుద్దీన్ 27, అబ్దుల్ షాబాజ్ (వయస్సు 24, వారి వద్దనుండి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ మరియు ఇతర సామాగ్రి ఎండీఎంఏ (లీదీలీతి) మత్తుపదార్థం, 137.60 గ్రాములు, వోల్వో కార్, చిన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషిన్ 1, సుత్తి 1, రబ్బర్ బ్యాండ్ల ప్యాకెట్ 1, కాంప్లిమెంట్ కవర్ల ప్యాకెట్, ప్యాకింగ్ కవర్లు, మొబైల్ ఫోన్లు9, ఈ మొత్తం మొత్తం ఆస్తి విలువ: రూ.26,80,500 ఉంటుందన్నారు. నిందితుల్లో ఏ1 శుభమ్ కుమార్ మిశ్రా, ఏ2 సోహమ్ నాయక్, ఏ3 కలంగి రాజేష్, ఏ4 ముంతున్ కుమార్ మరియు ఏ8 అబ్దుల్ షాబాజ్ బాలానగర్ ప్రాంతానికి చెందినవారు కాగా, మిగిలిన వినియోగదారులు హైదరాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందినవారు. ప్రధాన నిందితుడైన శుభమ్ కుమార్ మిశ్రాకు, అదే ప్రాంతంలో నివసించే బుసా సాయి నిఖిల్ యాదవ్ అలియాస్ సాయి చిన్ననాటి స్నేహితుడు. వీరిద్దరికీ అలవాటుగా గంజాయి, ఎండీఎంఏ తీసుకునే అలవాటు ఉందని ఈ క్రమంలో శుభమ్ తన సొంత వినియోగానికి మరియు ఇతరులకు విక్రయించడానికి సాయి నిఖిల్ వద్ద నుండి ఎండీఎంఏ డ్రగ్‌ను సేకరించడం ప్రారంభించాడు. శుభమ్ కుమార్ మిశ్రా ఈ డ్రగ్స్ వ్యాపారాన్ని ఆపకుండా తన స్నేహితులైన సోహమ్ నాయక్, కలంగి రాజేష్ లతో కలిసి కొనసాగించాడు. శుభమ్ వారిద్దరికీ పెద్ద మొత్తంలో డ్రగ్స్ సరఫరా చేయగా, వారు దానిని చిన్న చిన్న ప్యాకెట్లుగా మార్చి కస్టమర్లకు విక్రయించేవారు. ఈ డ్రగ్స్‌ను వినియోగదారులకు చేరవేయడానికి శుభమ్ స్వయంగా రాపిడో సర్వీసులను ఉపయోగించేవాడన్నారు, అలాగే తన అన్న ముంతున్ కుమార్ ద్వారా కూడా డ్రగ్స్ డెలివరీ చేయించేవాడన్నారు. ఈ కేసులోని వినియోగదారులు ఏ5 నుండి ఏ8 నిందితులైన పెడ్లర్ల నుండి గ్రాము ఎండీఎంఏను రూ.2,000 నుండి రూ.3,000 వరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో తేలింది. నిందితులపై మెహదీపట్నం పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నీట్ కేసులో మహిళా లెక్చరర్ అరెస్టు

### వేగంగా కొనసాగుతున్న సిబిఐ విచారణ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** సంచలనం రేపిన నీట్ యూజీ ప్రశ్నాపత్రం లీక్ కేసులో మహిళా లెక్చరర్‌ను సీబీఐ అరెస్టు చేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థ అయిన సీబీఐ నీట్ ఎగ్జామ్ పేపర్ లీకేజీ కేసుతో సంబంధం ఉన్న మరో నిందితురాలిని శనివారం అరెస్టు చేసింది. మహారాష్ట్రలోని పుణెకు చెందిన సీనియర్ బయాలజీ లెక్చరర్ మనీశా గురునాథ్ మందరేను ఢిల్లీలో సుదీర్ఘంగా విచారించిన అనంతరం సీబీఐ అదుపులోకి తీసుకుంది.

తను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ఏర్పాటు చేసిన నీట్ ప్రశ్నాపత్ర రూపకల్పన కమిటీలో సభ్యురాలిగా పనిచేసినట్లు విచారణ అధికారులు వెల్లడించారు. నీట్ ప్రశ్నాపత్రం రూపకల్పనలో భాగంగా ఉండటంతో బోటనీ, జువాలజీ ప్రశ్నాపత్రాలతో ఆమెకు యాక్సెస్ ఉన్నట్లు సీబీఐ గుర్తించింది.

ఈ నేపథ్యంలో మనీశా మందరే నీట్ పరీక్షకు ముందే కొంతమంది అభ్యర్థులను సంప్రదించి ప్రత్యేక కోచింగ్ నిర్వహించినట్లు ఆరోపణలు న్నాయి. ఇప్పటికే సీబీఐ అరెస్టు చేసిన నిందితురాలు మనీశా వాఘ్మారే తనకి సహకరించినట్లు విచారణ అధికారులు చెబుతున్నారు. ఏప్రిల్ నెలలో పుణెలోని తన నివాసంలో ప్రత్యేక తరగతులు నిర్వహించిన నిందితురాలు ఎంపిక చేసిన విద్యార్థులకు ప్రశ్నలు, సమాధానాలు చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

కోచింగ్ సందర్భంగా తను చెప్పిన ప్రశ్నలను విద్యార్థులు నోట్‌బుక్‌లలో రాసుకున్నారని అధికారులు వెల్లడించారు. వాటిల్లో నుంచే మే 3న జరిగిన నీట్ యూజీ పరీక్షలో ప్రశ్నలు రావడంతో పేపర్ లీక్ వ్యవహారం బయట పడిందని విచారణ అధికారులు పేర్కొన్నారు.

తన వద్ద కోచింగ్ క్లాసులకు హాజరైన విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు సీబీఐ అనుమానిస్తోంది. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కేసులో ఇప్పటికే అరెస్టెయిన కెమిస్ట్రీ నిపుణుడు ప్రొఫెసర్ పీవీ కులకర్ణి విచారణలో బయటపడిన వివరాల ఆధారంగానే మనీశా మందరే అరెస్టు జరిగినట్లు తెలుస్తోంది.

లాతూర్‌కు చెందిన కులకర్ణి కూడా గతంలో కొన్ని సంవత్సరాలుగా నీట్ ప్రశ్నాపత్రాల రూపకల్పన కమిటీల్లో పనిచేసినట్లు సీబీఐ వెల్లడించింది. ఆయన తనకు ఉన్న గోప్యత సమాచారాన్ని దుర్వినియోగం చేసి విద్యార్థులకు ముందుగానే ప్రశ్నలు చెప్పినట్లు ఆరోపణలున్నాయి.

సీబీఐ విచారణలో కులకర్ణి కూడా ఏప్రిల్ చివరి వారంలో తన ఇంట్లో ప్రత్యేక కోచింగ్ తరగతులు నిర్వహించి ప్రశ్నలు, ఆప్షన్లు, సమాధానాలను విద్యార్థులకు చెప్పినట్లు గుర్తించారు. ఈ తరగతులకు హాజరైన విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు విచారణ అధికారులు వెల్లడించారు. మే 3న నిర్వహించిన అసలు నీట్ పరీక్షలో కులకర్ణి చెప్పిన ప్రశ్నలు యథాతథంగా రావడంతో వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది.. తద్వారానే నీట్ ప్రశ్నాపత్రం లీకైనట్టు అధికారులు గుర్తించారు. మే 7న సాయంత్రం ఎన్‌టిఏకి నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ గురించి, పరీక్షకు ముందు జరిగిన అక్రమాలపై సమాచారం అందడంతో మరుసటి రోజు ఆ వివరాలను కేంద్ర దర్యాప్తు సంస్థలకు పంపించారు. అనంతరం ప్రాథమిక విచారణ తరువాత సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రత్యేక బృందాలతో దర్యాప్తు ప్రారంభించింది.

దర్యాప్తులో భాగంగా పుణె, లాతూర్, ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సీబీఐ, పేపర్ లీక్‌కు సంబంధించి వివరాలను సేకరించింది.

ఇప్పటివరకు తొమ్మిది మందిని విచారణ సంస్థ సీబీఐ అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో మరికొందరి పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దర్యాప్తును మరింత విస్తరించినట్లు సీబీఐ అధికారులు వెల్లడించారు.

## బ్యాంకాక్‌లో రైలు, బస్సు ఢీ

### 8 మంది మృతి.. 20 మందికిపైగా గాయాలు

**బ్యాంకాక్, మే 16:** థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్‌లో శనివారం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఓ గూడ్స్ రైలు ప్రజా రవాణా బస్సును ఢీకొట్టడంతో కనీసం 8 మంది మృతి చెందగా 20 మందికి పైగా గాయపడ్డారు. ఈ ప్రమాదం నగరంలోని ఎయిర్‌పోర్ట్ రైల్ లింక్ స్టేషన్ సమీపంలో సాయంత్రం సమయంలో జరిగింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రమాదంపై బ్యాంకాక్ అత్యవసర వైద్య సేవల సంస్థ ఎరవాన్ మెడికల్ సెంటర్ స్పందించింది. ఇప్పటివరకు 8 మంది మృతిచెందగా 20 మందికి పైగా గాయపడినట్టు వెల్లడించింది. గాయపడిన వారిని సమీప ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాద స్థలాన్ని పరిశీలించిన థాయ్‌లాండ్ ఉప రవాణా శాఖ మంత్రి సిరిపోంగ్ అంగ్కసాకుల్‌కియాట్ మాట్లాడుతూ మృతదేహాలన్నీ బస్సులోనే లభించాయి. బస్సులో మొత్తం ఎంతమంది ప్రయాణికులు ఉన్నారన్నది ఇంకా స్పష్టంగా తెలియలేదని తెలిపారు. బస్సు ట్రాక్‌పైనేఆగిపోయిందాలేక రైల్వే గేట్లు సరిగా మూసుకోలేదా అన్న అంశాలపై దర్యాప్తు కొనసాగుతోందని చెప్పారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోల ప్రకారం రైల్వే క్రాసింగ్ దగ్గర వాహనాలు వరుసగా నిలిచి ఉండగా వేగంగా వచ్చిన గూడ్స్ రైలు



ఆరెంజ్ రంగు బస్సును ఢీకొట్టింది. ఢీకొట్టిన తీవ్ర ప్రభావంతో బస్సుతో పాటు పక్కనే ఉన్న పలు వాహనాలు కూడా ట్రాక్‌ల వెంట ఈడ్చుకెళ్లినట్లు వెళ్లాయి. అనంతరం బస్సుకు మంటలు అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడ్డాయి. ప్రమాద సమయంలో అక్కడున్న పలువురు బైక్ రైడర్లు గాల్లోకి ఎగిరిపడి రోడ్డుపై పడిన దృశ్యాలు వీడియోల్లో కనిపించాయి. మంటలను అదుపులోకి తీసుకొచ్చిన అనంతరం సహాయక సిబ్బంది కాలిపోయిన బస్సులోకి ప్రవేశించి సహాయక చర్యలు చేపట్టారు.




## దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో సైబర్ క్రైం పోలీసుల దాడులు

### నేరగాళ్లకు సిమ్‌కార్డులు ఇస్తున్న వ్యక్తుల అరెస్టు


**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల నేరాలను రట్టు చేసేందుకు, వారికి సిం కార్డులు అందిస్తూ నేరాల పెరుగుదలకు సహకరిస్తున్న వారిపై సిటీ సైబర్ క్రైం పోలీసులు మరోమారు దేశ వ్యాప్తంగా దాడులు చేబట్టారు. మొత్తం పది రాష్ట్రాలలో ఈ దాడులు జరిగినట్లు సమాచారం. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తప్పుడు పత్రాలతో సిం కార్డులను సమకూర్చుకున్న వ్యక్తులను సైబర్ క్రైం పోలీసులు పట్టుకున్నట్లు తెలిసింది. ఈ వ్యక్తులు సమకూర్చుకున్న సిం కార్డులను సైబర్ నేరగాళ్లకు అందేసినట్లు సైబర్ క్రైం పోలీసుల విచారణలో తేలింది. ఈ సందర్భంగా పది మంది సైబర్ నేరగాళ్లతో పాటు మరికొందరు సిం కార్డులు సేకరిస్తున్న నేరస్తులు పట్టుబడినట్లు తెలిసింది. దీనిపై ఒకటి రెండు రోజుల్లో పోలీసులు వివరాలు వెల్లడించే వీలుంది.

## బిజెపి నేత గజ్జల యోగానంద్‌పై రూ.24.53 కోట్ల మోసం కేసు

### డబ్బు తీసుకుని షేర్లు బదలీ చేయలేదని బాధితుడి ఫిర్యాదు

### సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగంలో కేసు నమోదు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** వ్యాపారంలో పెట్టుబడుల పేరుతో ఓ ఎన్ఆర్ఐని రూ.24.53 కోట్లు మోసం చేశారన్న ఆరోపణలపై బీజేపీ నేత, ప్రముఖ వ్యాపారవేత్త గజ్జల యోగానంద్‌పై కేసు నమోదైంది. బాధితుడి ఫిర్యాదు మేరకు సైబరాబాద్ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం (ఈఓడబ్ల్యూ) ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించింది. పోలీసుల కథనం ప్రకారం, అమెరికాలో నివసించే పవన్ కుమార్ నల్లమల అనే ఎన్ఆర్ఐకి, మంజీరా హోటల్స్ అధినేత అయిన యోగానంద్‌తో 2014 నుంచి వ్యాపార పరిచయం ఉంది. 2019లో పవన్ కుమార్ భారత్‌కు వచ్చినప్పుడు, తన వ్యాపారాల్లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని యోగానంద్ నమ్మించారు. ఆయన మాటలు విశ్వసించిన పవన్ కుమార్, 2019 నుంచి 2024 మధ్య విడతల వారీగా మొత్తం రూ.24.53 కోట్లు పెట్టుబడిగా సమకూర్చారు. అయితే, డబ్బు తీసుకున్న యోగానంద్.. ఆ మొత్తానికి సంబంధించిన షేర్లను పవన్ కుమార్ పేరిట బదిలీ చేయలేదు. బాధితుడు పలుమార్లు అడిగినా స్పందన లేకపోవడంతో, 2024 నవంబర్‌లో విశ్వాసం కోసం ఇరువురి మధ్య ఒక అవగాహన ఒప్పందం కూడా జరిగింది. నిధులు అందినట్లు అంగీకరిస్తూ, త్వరలోనే షేర్ల బదిలీ పూర్తి చేస్తానని యోగానంద్ ఆ ఒప్పందంలో హామీ ఇచ్చారు. ఆ హామీతో పవన్ కుమార్ అమెరికా వెళ్లగా, వాట్సాప్ ద్వారా సంప్రదించినప్పుడు యోగానంద్ తప్పించుకు తిరిగారని, ఆ తర్వాత రిజిస్ట్రేషన్ పూర్తయిందని తప్పుడు సమాచారం ఇచ్చారని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2025 డిసెంబర్‌లో భారత్‌కు తిరిగొచ్చి ఆరా తీయగా, షేర్లు తన పేరు మీదకు బదిలీ కాలేదని తెలియడంతో మోసపోయి నట్లు గ్రహించి పోలీసులను ఆశ్రయించారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సైబరాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఇపిఎస్, షణ్ముగం వర్గాల్లో ఘర్షణలు



**చెన్నై, మే 16:** తమిళనాడు రాజకీయాల్లో కీలక మలుపులు చోటుచేసుకుంటున్నాయి. అన్నా డీఎంకే పార్టీలో వర్గపోరు ముదిరిపోయింది. ఎడప్పాడి పళనిస్వామి(ఈపీఎస్), సీనియర్ నాయకుడు సీవీ షణ్ముగం వర్గాల మధ్య తీవ్ర పోరు కొనసాగుతోంది. శనివారం రెండు వర్గాల మధ్య తీవ్ర ఘర్షణ చోటుచేసుకుంది. విల్లుపురం, కడలూరులోని పార్టీ కార్యాయాల వెలపల ఘర్షణలో పోలీసులు జోక్యం చేసుకునే పరిస్థితి ఏర్పడింది. విల్లుపురంలో, కొత్తగా నియమితులైన జిల్లా కార్యదర్శి పశుపతి ఏఐఏడీఎంకే పార్టీ కార్యాలయంలోకి ప్రవేశించ డానికి ప్రయత్నించడంతో ఉద్రిక్తతలు పెరిగాయి. సీవీ షణ్ముగం వర్గానికి చెందిన కార్యకర్తలు, నేతలు ఆయన ప్రవేశాన్ని వ్యతిరేకించడంతో ఘరణ ప్రారంభమైంది. రెండు వర్గాల మధ్య తోపులాట నెలకొంది. పశుపతి వర్గానికి చెందిన వారు పోలీసుల రక్షణ కోరుతూ, పార్టీ ఆఫీస్ తాళాలు తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గొడవ పెద్దది కావడంతో రెండు వర్గాలను పోలీసులు లోపలకి అనుమతించలేదు. ఇక కడలూరులో కూడా అన్నాడీఎంకే కార్యాలయం వద్ద ఇలాంటి ఘర్షణ జరిగింది. షణ్ముగం వర్గం ఆఫీసుకు తాళాలు వేసింది. దీనికి ప్రతిస్పందనగా ఈపీఎస్ వర్గం తాళాలను పగలగొట్టి ప్రవేశించే ప్రయత్నం చేశారు. కరూర్‌తో సహా మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఇలాంటి ఘర్షణలే చోటుచేసుకున్నాయి. అన్నాడీఎంకేలో షణ్ముగం, వేలుమణి వర్గానికి చెందిన 27 మంది ఎమ్మెల్యేలు విజయ్ ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడంతో పార్టీలో సంక్షోభం ఏర్పడింది. రెండు వర్గాల కారణంగా అన్నాడీఎంకే చీలిపోయింది.

## రూ.2,585 కోట్ల వ్యయంతో జల విద్యుత్

### 1500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన కేంద్రాలకు చేయూత

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త** చిన్న తరహా జలవిద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు కేంద్రం ముందుకొచ్చింది. ఇందుకు అవసరమైన చేయూతను ఇవ్వనుంది. దేశవ్యాప్తంగా 1500 మెగావాట్ల సామర్థ్యం కలిగిన చిన్నతరహా జలవిద్యుత్ కేంద్రాలకు చేయూత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. 1,500 మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్య అభివృద్ధిని ప్రోత్సహించనుంది. ఇందుకు గాను రూ.2,585 కోట్ల వ్యయంతో ఒక చిన్న జల విద్యుత్ అభివృద్ధి పథకాన్ని ఇప్పటికే కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. ఇందులో భాగంగా దేశంలో 7,133 ప్రదేశాలలో మొత్తం 21,000 మెగావాట్ల సామర్థ్యంతో చిన్న జలవిద్యుత్ ప్రాజెక్టులకు అవకాశం ఉందని కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం, దేశంలోని 1,196 ప్రదేశాలలో 5,100 మెగావాట్ల చిన్న జలవిద్యుత్ ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. ఈ ప్రాజెక్టుల సామర్థ్యం ఒక్కొక్కటి 1 మెగావాట్ నుండి 25 మెగావాట్ల వరకు ఉంటుంది. ఈ ప్రాజెక్టులను ఐదు సంవత్సరాలపాటు 2026–27 నుంచి 2030–31 ఆర్థిక సంవత్సరాల్లో అమలు చేస్తారు. ఈమేరకు వీటికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. దీనికోసం అటవీ, టెక్నో ఎకనామిక్ క్లియరెన్స్‌లు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, మత్స్యశాఖ, నీటిపారుదలశాఖల నుంచి ఎన్‌వోసీ పొందడం, ట్రాన్స్‌కో నుంచి గ్రిడ్ కనెక్టివిటీ అనుమతి, రక్షి త అటవీ ప్రాంతంలో ఉంటే వైల్డ్‌లైఫ్ క్లియరెన్స్ తీసుకోవడం తప్పనిసరి. ఒక మెగావాట్‌కు అయ్యే వ్యయంలో 20 శాతాన్ని, రూ.20 కోట్లకు మించకుండా సాయం అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల అలాట్‌మెంట్ పత్రంతో పాటు దరఖాస్తు చేసుకోవాలి. అమలు ఏజెన్సీగా సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సెకి)ను ఏర్పాటు చేశారు. దేశానికి పర్యావరణ దృక్కోణంలో ఆనకట్టలు నిర్మించకుండా, ప్రజలను స్థానభ్రంశం చేయకుండా ఈ చిన్న తరహా జలవిద్యుత్ ప్రాజెక్టులను రన్‌ఆఫ్‌రివర్ ప్రాజెక్టులుగా అభివృద్ధి చేయనుంది.





## చింతగుంట్ల సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

### - బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టిన కారు
### - ఒకరు మృతి, మరొకరికి స్వల్ప గాయాలు

**మార్కాపురం, మే 16, ప్రభాతవార్త :** మార్కాపురం మండలంలోని చింతగుంట్ల గ్రామ సమీపంలో శనివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా, మరొకరికి స్వల్ప గాయాలు అయ్యాయి. మృతుడు పల్నాడు జిల్లా నరసరావుపేట మండలం అల్లూరివారి పాలెంకు చెందిన చౌడవ కోటేశ్వరరావు (55)గా గుర్తించారు. గాయపడిన వ్యక్తి మేడూరి నాగమల్లేశ్వరరావుగా గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడూరి నాగమల్లేశ్వరరావు తన స్వగ్రామమైన మార్కాపురం మండలంలోని ఎల్‌బీఎస్ నగర్‌లో ఉన్న పొలం ఆన్‌లైన్ పనుల నిమిత్తం తన స్నేహితుడు కోటేశ్వరరావుతో కలిసి గల హోండా షైన్ మోటార్‌సైకిల్‌పై నరసరావుపేట నుంచి బయలుదేరారు. చింతగుంట్ల సచివాలయం వైపు వస్తూ, చింతగుంట్ల గ్రామ సమీపంలోని బైపాస్ రోడ్ నుంచి సర్వీస్ రోడ్‌లోకి మలుపు తిప్పుతున్న సమయంలో, శ్రీశైలం వైపు నుంచి గిద్దలూరు దిశగా వెళ్తున్న కారు వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న కోటేశ్వరరావుకు తలకు తీవ్ర గాయాలు కావడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. నాగమల్లేశ్వరరావుకు స్వల్ప గాయాలు కాగా, స్థానికులు వెంటనే చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మార్కాపురం రూరల్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బాల్య వివాహాలు రూపుమాపాలి

### బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త** రాష్ట్రంలో బాలల హక్కులను కాపాడటం అందరి బాధ్యతని తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్‌పర్సన్ కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి వెల్లడించారు. బాలలే దేశ భవిష్యత్ అని, అందరి సహకారంతోనే ప్రతి సామాజిక రుగ్మతలోని నిర్మూలించవ చ్చని పేర్కొన్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఒక ఫంక్షన్ హాల్‌లో జరిగిన బాలల హక్కుల పరిరక్షణ కార్యక్రమంలో మాట్లాడుతూ మగ, ఆడపిల్లల ఇద్దరం సమాన మని స్పష్టం చేశారు. ప్రతి వివాహం నమోదుకావాలని సూచించారు. ముఖ్యంగా బాల్య వివాహాలతో కలిగే ఇబ్బందులపై అవగాహన కల్పించాలని, అదే సమయంలో అటువంటి వివాహాలు అడ్డుకోవాలని సూచించారు. పాఠశాలల్లో డ్రాప్ ఔట్లు ఉండవద్దని, ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో సౌకర్యాలపై వివరించి వాటిల్లో ప్రవేశం కల్పించాలన్నారు. బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా రూపుమాపేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధితోపాటు ప్రతినెలా సమావేశం ఏర్పాటు చేసి బాలల స్థితిగతులు, ఇబ్బందులు గుర్తించాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాహారం సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు వ్యాక్సిన్లు ఇప్పించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సౌకర్యాలపై వివ రించాలని తెలిపారు. ఆరు ఏళ్లలోపు పిల్లలు చేర్పిం చాలని ఆదేశించారు.

## భారత్‌కు తిరిగి వస్తున్న చోళుల కాలంనాటి విలువైన ఫలకాలు!

**హేగ్, మే 16:** భారత్‌నుంచి తరలివెళ్లి నెదర్లాండ్స్‌లో ఉన్న చారిత్రక సంపద మళ్లీ భారత్‌కు తిరిగివస్తోంది. 11వ శతాబ్దానికి చెందిన చోళుల కాలం నాటి రాగి ఫలకాలను నెదర్లాండ్స్ భారత్‌కు తిరిగి అప్పగించింది. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. నెదర్లాండ్స్ ప్రధాని రాబ్ జెట్టెన్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయాన్ని ప్రధాని మోడీ సోషల్ మీడియాలో వెల్లడించారు. ప్రతి భారతీయుడికి ఇది ఆనందకరమైన క్షణం. 11వ శతాబ్దానికి చెందిన చోళ రాగి ఫలకాలు నెదర్లాండ్స్ నుంచి భారత్‌కు తిరిగి రానున్నాయని పేర్కొన్నారు. ఈ చోళ రాగి ఫలకాలలో 21 పెద్ద ఫలకాలు, 3 చిన్న ఫలకాలు ఉన్నాయని మోడీ తెలిపారు. వీటిలో ఎక్కువ భాగం ప్రపంచంలోని అత్యంత అందమైన భాషలలో ఒకటైన తమిళంలో రాసి ఉన్నాయని చెప్పారు. ఈ ఫలకాలు మహా చోళ చక్రవర్తి రాజేంద్ర చోళుడు తన తండ్రి రాజరాజ చోళుడు ఇచ్చిన మౌఖిక హామీని అధికారికంగా నమోదు చేసిన చారిత్రక ఆధారాలని పేర్కొన్నారు. అలాగే చోళుల వైభవం, సంస్కృతి, సముద్రాధిపత్యాన్ని కూడా ఇవి ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. చోళుల సంస్కృతి, వారి సముద్ర వాణిజ్య శక్తిపై భారత్‌కు ఎంతో గర్వంగా ఉందని మోడీ అన్నారు. ఈ చారిత్రక సంపదను తిరిగి భారత్‌కు అప్పగించినందుకు నెదర్లాండ్స్ ప్రభుత్వం, ముఖ్యంగా 19వ శతాబ్దం మధ్యకాలం నుంచి ఈ ఫలకాలను సంరక్షించిన లైడెన్ యూనివర్సిటీకి మోడీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇక పర్యటనలో భాగంగా నెదర్లాండ్స్ రాజు విలెమ్‌అలెగ్జాండర్, రాణి మాక్సిమాను రాజభవనంలో కలిశారు. ఈ సందర్భంగా భారత్‌నెదర్లాండ్స్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, భవిష్యత్ భాగస్వామ్యంపై కీలక చర్చలు జరిగినట్లు మోడీ వెల్లడించారు. ఈ భేటీ అనంతరం ప్రధాని మోడీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "రాయల్ ప్యాలెస్‌లో రాజు విలెమ్‌అలెగ్జాండర్, రాణి మాక్సిమాలను కలిశాను. సాంకేతికత, ఆవిష్కరణలు, సుస్థిర అభివృద్ధి, వాణిజ్యం, జల వనరులు వంటి కీలక రంగాల్లో భారత్‌నెదర్లాండ్స్ స్నేహాన్ని మరింత బలోపేతం చేసే అంశాలపై అభిప్రాయాలను పంచుకోవడం ఆనందంగా అనిపించిందని పేర్కొన్నారు. అలాగే భారత్, నెదర్లాండ్స్ దేశాలు పరస్పర ప్రయోజనాలతో పాటు భవిష్యత్ తరాలకు అనుకూలమైన ప్రపంచ నిర్మాణం అనే ఉమ్మడి లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయని మోడీ తెలిపారు. ఇక మోడీ సమక్షంలో టాటా ఎలక్ట్రానిక్స్, ఎస్ఎంఎల్ ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేశాయి.



## సిఎం విజయ్‌ని కలిసిన ఎంపి కమల్‌హాసన్



**చెన్నై, మే 16:** తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను సీనియర్ నటుడు, రాజ్యసభ ఎంపీ కమల్‌హాసన్ కలిశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఎక్స్‌లో పంచుకున్నారు. నేను తమిళనాడు ముఖ్యమంత్రి, సోదరుడు విజయ్‌ను వ్యక్తిగతంగా కలిసి నా శుభాకాంక్షలు తెలియజేశానని రాసుకొచ్చారు. ఈ సందర్భంగా జ్ఞాపకంగా కొన్ని పుస్తకాలను అందజేశారు. తమిళనాడు అభివృద్ధికి సంబంధించిన అనేక కలలను ఉత్సాహంగా పంచుకున్నారు. సమావేశంలో విజయ్ చూపించిన దయ, ప్రేమ హృదయాన్ని హత్తుకునేలా ఉన్నాయి. పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమిళ చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం అందించే మద్దతు, ఆదరణపై 6 ముఖ్యమైన అభ్యర్థనలు చేశాను. దీని ఫలాలు మరింత వర్ధిల్లాలి, అని రాసుకొచ్చారు.


ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో విజయ్ నేతృత్వంలోని టీవీకే ఘన విజయం సాధించింది. 108 స్థానాలు గెలుచుకుని అతి పెద్ద పార్టీగా అవతరించింది. దీంతో ముఖ్యమంత్రిగా విజయ్ ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం ఫ్లోర్ టెస్ట్‌లో 144 ఎమ్మెల్యేల మద్దతు లభించింది. ఇక సీఎంగా బాధ్యతలు చేపట్టాక నేరుగా మాజీ ముఖ్యమంత్రి స్టాలిన్ కలిశారు.

## కిష్టాపురం వెంచర్లో వివాహిత యువతి హత్య

### చున్నీతో చంపి వదిలేసినట్లు అనుమానం

### విచారణ కొనసాగిస్తున్న పోలీసులు

**మధిర మే 16 ప్రభాతవార్త** వివాహిత మహిళ అనుమానాస్పద స్థితిలో హత్యకు గురై పడి ఉన్న సంఘటన మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో ఉన్న ఓ వెంచర్ లో శనివారం వెలుగు చూసింది. మధిర రూరల్ పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం మేడూరు గ్రామానికి చెందిన వివాహిత మహిళ గోపిశెట్టి కళ్యాణి (28) వైవాహిక జీవితంలో ఏర్పడిన చిన్న చిన్న మనస్పర్థలు నేపథ్యంలో భర్తకు దూరంగా తల్లిదండ్రుల వద్ద తన రెండేళ్ల కుమారుడితో కలిసి జీవిస్తుంది. ఈమె మధిర పట్టణంలోని ఓ ప్రైవేటు వర్తక వ్యాపార సముదాయంలో గుమస్తాగా పనిచేస్తున్నట్లు తెలిసింది. కాగా మృతురాలు ఇటీవల కొంతకాలంగా గంపలగూడెం మండలం కు చెందిన ఒక యువకులతో సాన్నిహిత్యం పెంచుకున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో వీరి ఇరువురి మధ్యన ఇటీవల నెలకొన్న అనుమానపు మనస్పర్థలు నెలకొన్నట్లు సంఘటన అనంతరం గ్రామంలో గాలివాటు ప్రచారం నెలకొనడం గమనార్హం. మృతురాలు శుక్రవారం ఇంటి నుండి బయటకు వచ్చినట్లు తెలుస్తుండగా, ఈమె ఎక్కడికి వెళ్ళింది ఎవరితో వెళ్ళింది, సంఘటన స్థలానికి ఎవరు తీసుకోవచ్చారు లేదా వేరే ప్రాంతంలో ఈమెను హత్య చేసి సంఘటనా స్థలంలో వదిలి వెళ్లారా అనేది ప్రశ్నగా మారింది. అలాగే సంఘటనా స్థలంలో లభించిన మద్యం ఖాళీ బాటిళ్ళు ఇతర తినుబండరాల కవర్లు లభించడంతో మృతురాలిని శుక్రవారం ఉదయమే సంఘటన స్థలానికి తీసుకువచ్చి పథకం ప్రకారమే హత్య చేసి వదిలి పారిపోయారా అనేది పోలీసులు దర్యాప్తులో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా ఈమె అత్యంత సన్నిహితంగా మెలుగుతున్న వ్యక్తి సెల్ ఫోన్ శుక్రవారం మధ్యాహ్నం నుండి స్విచ్ ఆఫ్ చేసి ఉండడంతో ఈ అనుమానాలకు బలాన్ని చేకూర్చేదిగా మారింది. శుక్రవారం అర్ధరాత్రి సమయంలో విగత జీవిగా యువతి నోటికి చున్నితో కట్టేసి పడి ఉన్న దృశ్యాన్ని చూసిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి హుటాహుటిన చేరుకున్న మధిర రూరల్ ఎస్సై లక్ష్మీ ్మ భార్గవి, విషయాన్ని రూరల్ సీఐ డీ మధుకు సమాచారం అందించారు.




## మత్స్యసాగరమాల మరింత విస్తృతం

### శ్రీకాకుళం జిల్లా పరిధిలో మత్స్యకారగ్రామాల నుంచి రోడ్లు, సోలార్ లైట్లు

### కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు సిఎం చంద్రబాబు ప్రశంసలు

**శ్రీకాకుళం, మే 16 ప్రభాతవార్త** గంగపుత్రులకు పూర్తి తోడ్పాటు అందించే మత్స్యసాగర మాల ప్రాజెక్టును మరింతగా విస్తృతం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శనివారం శ్రీకాకుళం జిల్లా పర్యటనకు విచ్చేసిన చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన స్టాల్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం మత్స్య సాగరమాల కార్యక్రమానికి సంబంధించి స్టాల్‌ను పరిశీలించారు. ఈ సంధర్భంగా రామ్మోహన్ నాయుడు ప్రాజెక్ట్ అమలు పరిచిన తీరును ముఖ్యమంత్రికి వివరించారు. శ్రీకాకుళం జిల్లా పరిధిలో మత్స్యకార గ్రామాల నుండి తీరానికి ఎన్.ఆర్.ఈ.జి.ఎస్ నుండి రోడ్లు, సి.ఎస్.ఆర్ నిధుల నిండి సోలార్ లైట్లను ఏర్పాటు చేసినట్టు రామ్మోహన్ నాయుడు వివరించారు. మత్స్యకారులకు ఈ కార్యక్రమం గొప్ప తోడ్పాటు అందిస్తోందని స్పష్టం చేశారు. దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందిస్తూ మంచి కార్యక్రమం అభినందించారు. మిగిలిన మత్స్యకార ప్రాజెక్టులతో ఈ కార్యక్రమాన్ని అనుసంధానం చెయ్యాలని, యాప్ టెక్నాలజీ వాడుకుని మరింతగా కార్యక్రమాన్ని విస్తృతం చెయ్యాలని, ఇందుకు సంబంధించి పూర్తి వివరాలతో సిద్ధం కావాలని కలెక్టర్‌కు ఆదేశించారు. కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన బృహత్తర కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టిని ప్రత్యేకంగా ఆకర్షించడం పట్ల ఇటు మత్స్యకారులు, అటు కూటమి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే ప్రత్యేకమైన కార్యక్రమంగా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిలిచిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జిల్లాలోని నరసన్నపేటలో జరిగిన స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలసి రామ్మోహన్ నాయుడు పాల్గొన్నారు. తొలుత హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన రామ్మోహన్ నాయుడు ఆయనతో పాటుగా సభా వేదిక ప్రాంగణానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన రామ్మోహన్ నాయుడు నరసన్నపేటలో ఈరోజు కార్యక్రమం జరగడం ఆనందంగా ఉందని స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో రాష్ట్రంలోనే నంబర్ వన్‌గా శ్రీకాకుళం నిలవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. నిధులు వస్తే ఒక ప్రాంతం ఎలా అభివృద్ధి చెందుతుందో మనం శుభ్రతను పాటిస్తే అదే మనం పెట్టే పెద్ద పెట్టుబడి నిధి అని రామ్మోహన్ అన్నారు. ఇందుకు స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ఒక వారధిలా ఉపయోగించుకోవాలని అన్నారు.



## వ్యవసాయ విద్యుత్ కనెక్షన్‌కు లంచం..

### డబ్బులు డిమాండ్ చేసిన విద్యుత్ శాఖ ఉద్యోగి అరెస్ట్

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త** :యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు టీజీఎస్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న అసిస్టెంట్ లైన్‌మన్ (ఏఎల్ఎం) పప్పుల రమేష్ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలలో చిక్కాడు. రైతు వ్యవసాయ బోర్‌వెల్‌కు విద్యుత్ సరఫరా కల్పించేందుకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్ అమర్చే పనికి అధికారిక అనుకూలం చూపిస్తానని రూ.35 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఏసీబీ నల్గొండ రేంజ్ అధికారులు శనివారం రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారుని నుంచి లంచం తీసుకుంటుండగా నిందితుడిని అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుంచి రూ.35 వేల ముద్రిత నగదును స్వాధీనం చేసుకున్నారు. అధికార దుర్వినియోగానికి పాల్పడి అక్రమ లాభం పొందేందుకు విధులను నిజాయితీగా నిర్వహించలేదని ఏసీబీ పేర్కొంది. నిందితుడిని అరెస్ట్ చేసి నాంపల్లి ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు. ఫిర్యాదుదారుని వివరాలను భద్రతా కారణాల రీత్యా గోప్యంగా ఉంచినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు లంచం డిమాండ్ చేసిన సందర్భాల్లో ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని ఏసీబీ సూచించింది.

## చివరి దశకు సంక్షేమ హాస్టల్స్ నిత్యావసరాల టెండర్లు

### అధిక మొత్తాలను నమోదు చేసిన టెండర్లు రద్దు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకులాలు, హాస్టళ్లకు నిత్యావసరాలకు సంబంధించిన కిట్ల టెండర్ల ప్రక్రియ చివరి దశకు చేరింది. గుత్తేదార్లు బిడ్‌లో పేర్కొన్న ధరలు, మార్కెట్లో అమలవుతున్న ధరలను బేరీజు వేసుకుని అధికారులు తుది నిర్ణయం తీసుకోనున్నారు. స్టేషనరీ, నోటు పుస్తకాలు, ట్రాలీ బ్యాగ్‌ల టెండర్ల బిడ్లలో అధిక మొత్తాలను పేర్కొనడంతో వీటిని నిలిపివేయనున్నట్లు తెలియవచ్చింది. ప్రస్తుతానికి దుస్తులు, బూట్లు, సాక్సులు, ప్లేట్లు, గ్లాస్ వస్తువుల టెండర్లు ఆమోదించి, వీటికి సంబంధించి త్వరలో ఆర్డర్లు ఇచ్చే విషయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారు. కాగా రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లకు జూన్ నాటికి నిత్యావసర వస్తువులను కామన్ ప్రొక్యూర్‌మెంట్ విధానంలో సేకరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. నాణ్యతను నిర్ధారించడం, కాలపరిమితులకు కట్టుబడటం, పర్యవేక్షణ సులభతరం వంటి కీలక అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త విధానాన్ని అవలంబిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు వెల్లడించారు. గతంలో జిల్లా స్థాయి సేకరణ కమిటీల ద్వారా సరఫరాదారులను ఖరారు చేసేవారు. కానీ ఈసారి ఈ సేకరణ ప్రక్రియను ఏకీకృత రాష్ట్ర స్థాయి చట్రం కింద నిర్వహించనున్నారు. ఈ సేకరణ ప్రక్రియను పర్యవేక్షి ంచడానికి, ఒక ప్రత్యేక ప్రాజెక్ట్ పర్యవేక్షణ విభాగాన్ని కూడా ఏర్పాటు చేసి, దాని నిర్వహణ పరిపాలనా బాధ్యతలను ఎస్సీ గురుకుల సొసైటీకి అప్పగించారు. సంక్షేమ హాస్టళ్లకు కావాల్సిన 9 లక్షల మందికి పైగా విద్యార్థులకు యూనిఫాం, టై, బెల్ట్, నోటుపుస్తకాలు, బూట్లు, సాక్స్, రగ్గులు, మ్యాచ్, దుప్పట్లు, ట్రంకు పెట్టులు, డ్రెస్, ట్రాలీ బ్యాగ్‌లు, పీటీ డ్రెస్, నైట్ డ్రెస్ తదితర వస్తువులను సేకరించే ప్రక్రియ కొనసాగుతోంది. సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి నేతృత్వంలో టెండర్ల పరిశీలన, ఎంపిక తదితర అంశాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే వచ్చిన బిడ్లను పరిశీలించి అర్హులైన కాంట్రాక్టర్లను కూడా ఎంపిక చేసినట్లు సమాచారం. కాంట్రాక్టర్ల ఎంపిక అతి త్వరలో ఖరారు అవుతుందని, న్యాయశాఖ ఆమోదం పొందిన వెంటనే వారికి పనుల కేటాయింపు ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సాంఘిక సంక్షేమ అధికారులు తెలిపారు.

# మైనింగ్ ఆదాయానికి గండి - యేటా తగ్గిపోతున్న రాబడి

## రూ.7,700 నుండి రూ.4 వేలకు చేరిక, సాంకేతికత ఉన్నా పెరగని రెవెన్యూ, అడ్డుకట్ట లేని అక్రమ మైనింగ్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:**సంస్కరణలు, సాంకేతికత ఆధారిత నిఘా చర్యలు చేపట్టినప్పటికీ, గనులు మరియు భూగర్భశాస్త్ర శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ఆదాయాలు తగ్గుతూనే ఉన్నాయి. సున్నపురాయి బ్లాకుల వేలంపాటలు, ఇసుక బజార్లు మందకొడిగా ఉన్న ఆదాయాన్ని పూడ్చలేకపోయాయి. మరోవైపు, తెలంగాణ వ్యాప్తంగా అక్రమ మైనింగ్, అనధికార క్రషింగ్ యూనిట్లు కొనసాగుతూనే ఉన్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ మైనింగ్‌ను అరికట్టడానికి సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని, సైట్ల వద్ద నిరంతర నిఘా ఉంచుతున్నామని గనులు, భూగర్భశాస్త్ర శాఖ చెబుతున్నప్పటికీ ఆదాయ వసూళ్లు ఇప్పటికీ మందకొడిగా ఉన్నాయి. ఏటా గన్నుల ద్వారా వచ్చే ఆదాయం పెరగాల్సి ఉన్నా, గత ఆర్థిక సంవత్సరాల్లో వచ్చిన రెవెన్యూ కంటే తగ్గడం విశేషం. ఈ విధంగా 2022–23 ఆర్థిక సంవత్సరం నుంచి గనులు, భూగర్భ శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ రాబడి వసూళ్లు క్రమంగా తగ్గుతూ వస్తున్నాయి. 2022–23 ఆర్థిక సంవత్సరంలో, గనులు మరియు భూగర్భ శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా రూ.7,705.53 కోట్ల ఆదాయం సమకూరింది. అదే 2024–25 ఆర్థిక సంవత్సరానికి వచ్చేటప్పటికి గత ఏడాది వచ్చిన ఆదాయం కంటే దాదాపు రూ.2,200 కోట్లు కోత చోటు చేసుకుని ఆదాయ వసూళ్లు రూ.5,507.72 కోట్లకు తగ్గిపోయింది. ఇక గత ఆర్థిక సంవత్సరంలో 2025–26లో రెండు నెలలు మినహాయించి మొత్తం రాబడి రూ.3,998.51 కోట్లుగా ఉంది. దీంతో లక్ష్యాలను సాధించడం గనుల శాఖకు ఒక సవాలుగా కనిపిస్తోంది. కాగా గనులు, భూగర్భ శాఖ ఖనిజ రంగం యొక్క సమగ్ర అభివృద్ధి, ఆదాయ వసూళ్ల కోసం ప్రోత్సాహకాలను సైతం అమలు చేస్తోంది. ప్రస్తుతం, రాష్ట్రంలో చిన్న ఖనిజాల విభాగంలో 198 మైనింగ్ లీజులు, 1,644 క్వారీ లీజులు ఉన్నాయి. ఇక ప్రధాన ఖనిజాల విభాగంలో, నవంబర్ 2024లో మైనింగ్ లీజుల నిమిత్తం మూడు సున్నపురాయి బ్లాక్‌ల వేలం నిర్వహించింది. అయితే సాంకేతికంగా అర్హత కలిగిన బిడ్డర్లు లేకపోవడం వల్ల ఒక సున్నపురాయి బ్లాక్‌ను రద్దు చేశారు. 2024–25లో ముందస్తు చెల్లింపులో 20 శాతం మొదటి విడతగా రూ.12.55 కోట్లు అందాయి. రెండవ దశలో 2025 సెప్టెంబర్ 19, 23, తేదీలలో, రెండు సున్నపురాయి బ్లాక్‌ల కోసం కాంపోజిట్ లైసెన్సుల కొరకు వేలం నిర్వహించింది. ప్రాధాన్యత పొందిన బిడ్డర్లు వరుసగా రూ.12.93 కోట్లు, రూ. 4.49 కోట్ల బ్యాంకు గ్యారెంటీల రూపంలో పనితీరు భద్రతను సమర్పించారు. అదేవిధంగా మూడవ దశలో, ఈ ఏడాది జనవరి 28, 29 తేదీలలో రెండు సున్నపురాయి బ్లాక్‌లను మైనింగ్ లీజులుగా వేలం వేశారు. 2026 మార్చి చివరి నాటికి అంచనా వేసిన ఆదాయం రూ.12.26 కోట్లు. ఇది కాకుండా, అక్రమ మైనింగ్‌ను గుర్తించడం కోసం ఆ శాఖ గనుల పర్యవేక్షణ వ్యవస్థ, ఖనిజ వనరుల సమాచార వ్యవస్థ, జిఐఎస్ ప్లాట్‌ఫారమ్, ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్సీ, ఉపగ్రహ చిత్రాల ఆధారిత మార్పు గుర్తింపు వ్యవస్థను అందుబాటులోకి తీసుకొచ్చింది. అంతేకాకుండా, ఖనిజ రవాణా వాహనాల కోసం 140 జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థల సరఫరా, సంస్థాపన, అనుసంధానం కొరకు ఆ శాఖ ఏజెన్సీలను ఎంప్యానెల్ చేసింది. ఇదే సమయంలో క్రషర్, క్వారీ లీజు ప్రాంతాలలో మరిన్ని నిఘా కెమెరాలు, అధునాతన వ్యవస్థలతో పాటు, వెయిబ్రిడ్జ్‌లను కూడా ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించబడ్డాయి.

కాగా తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ కూడా రాష్ట్రవ్యాప్తంగా 19 ఇసుక బజార్లను ఏర్పాటు చేసింది. వీటిలో నాలుగు బజార్లు హెచ్ఎండిఏ పరిధిలో ఉన్నాయి. వినియోగదారులకు పారదర్శకంగా, సౌకర్యవంతంగా ఇసుకను సరఫరా చేయడమే ఈ చర్య యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఇసుక నిల్వ కేంద్రాలు మరియు క్రియాశీల ఇసుక తవ్వకం ప్రదేశాలలో నిజసమయ పర్యవేక్షణను మెరుగుపరచడానికి, కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి, కార్పొరేషన్ నిఘా వ్యవస్థల ఎపిఐ అనుసంధానాన్ని కూడా చేపట్టింది.

అయినా గనుల శాఖ, తెలంగాణ ఖనిజ అభివృద్ధి సంస్థ లిమిటెడ్ ల రాబడి వసూళ్లు ప్రోత్సాహకరంగా లేవు. రాష్ట్రంలోని అనేక ప్రాంతాల నుంచి అక్రమ ఇసుక తవ్వకాలు, అనధికార క్రషింగ్ యూనిట్ల కార్యకలాపాలపై ఫిర్యాదులు అందుతున్నా వాటిని పట్టించుకోవడం లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.



# రుచి: ఔరౌర... ఆవకాయ !

ఎండాకాలం.. మే నెల సగం అయిపోయింది. మామిడి కాయలు టెంక కట్టి ఎదురు చూస్తున్నాయి. జాడీలు స్నానాలు చేసి ఎండలో సేదదీరుతుంటాయి. ఇంట్లో మిక్సీలు గిర్‌ర్‌ర్ అంటూ గోల చేస్తుంటాయి. మామిడి కాయలు కొట్టే కత్తి పుల్లదారి పదునుదేలింది. ముక్కలు కొట్టండి.. పళ్లెంలో వేయండి.కారం కలపండి. జాడీలకెత్తండి.. పళ్లెంలో వేడి వేడి అన్నం వేసి కలపండి. ఇంటిల్లిపాదీ ఆవురావురుమని తినవచ్చు.

## ఆవకాయ



**కావలసినవి :** పచ్చి మామిడి ముక్కలు–కేజీ, పచ్చిశనగలు–50 న్రగాములు, సన్న ఆవాలు–పావు కేజీ, మెంతులు– రెండు టేబుల్ స్పూన్లు, గుంటూరు మిరపపొడి–పావు కేజీ, ఉప్పు–యాభ్జై గ్రాములు, పసుపు–టేబుల్ స్పూన్, నువ్వుల నూనెలేదా వేరుశనగనూనె– పావుకేజీ,

**తయారీ :** ఆవకాయ పట్టడానికి ముందు రోజు మిరపకాయలు, ఆవాలు, మెంతులను విడిగా ఎండబెట్టాలి. మరునాడు ఉదయం ఆవాలను మిక్సీలో పొడిచేయాలి. మిరపపొడి రెడీమేడ్‌ది కూడా తీసుకోవచ్చు. కానీ ఆవాలు స్వయంగా చేసుకోవాలి. . మామిడి కాయలను కడిగితే నీరుపోయే వరకు తుడిచి ఆరబెట్టాలి. బాగా ఆరిన తర్వాత కాయలకున్న తొడిమ తొలగించాలి. అప్పటికీ సొన కారుతుంటే శుభ్రమైన నూలు వస్త్రంతో తుడిచేయాలి. ఇలా సిద్ధం చేసుకున్న మామిడికాయలను టెంకతో సహా చిన్న ముక్కలు చేసుకోవాలి. శనగలను శుభ్రమైన వస్త్రంతో తుడిచి పక్కన పెట్టాలి. వెడల్పుగా ఉన్న పెద్దపాత్రలో మామిడి ముక్కలు వేయాలి. అందులో శనగలు,ఆవాల పొడి, మిరపపొడి, ఉప్పు, పసుపు వేసే అట్లకాడతో బాగా కలపాలి. మెంతులు కూడా వేసి బాగా కలపాలి. చివరగా నూనెపోసి ముక్కలకు ఒత్తిడికి కలగకుండా అడుగు నుంచి కలిపితే దీనిని పింగాణి జాడీలో పెట్టి అంచులకు తెల్లని శుభ్రమైన నూలు వస్త్రాన్ని కట్టాలి. ఆ పైన మూత పెట్టాలి. ఈ జాడీలోని ఆవకాయను రోజూ మూత తీయ కూడదు. రోజువారీ వాడుకకు అవసరమైనంత చిన్న జాడీలోకి తీసుకుంటూ ఉంటే ఎక్కువ రోజులు తాజాగా ఉంటుంది.

## బెల్లంతో..


**కావలసినవి :** మామిడి ముక్కలు–అర కేజీ, బెల్లం–అరకేజి, మిరపపొడి–200 నరగాములు, ఉప్పు–200 గ్రాములు, ఆవపిండి–100 గ్రాములు, నూనె–200 గ్రాములు. **తయారీ :** మామిడి కాయలను శుభ్రంగా కడిగి తుడిచి టెంకతో సహా ముక్కలు చేసుకోవాలి. . బెల్లాన్ని తురిమి వెడల్పుపాత్రలో వేసే అందులో మామిడికాయ ముక్కలు, ఆవపిండి, మిరపపొడి, ఉప్పు, కప్పు నూనె వేసి కలపాలి. . ఈ మిశ్రమాన్ని రెండు రోజులపాటు ఎండలో పెట్టాలి. బెల్లం కరిగిపాకంలా జిగురుగా వచ్చినట్లనిపిస్తే సరే, లేకపోతే మూడవ రోజు కూడా ఎండలో పెట్టాలి. పాకం వచ్చిన తర్వాత మిగిలిన నూనె కూడా వేసి బాగా కలిపి జాడీలోకి తీసుకోవాలి. ఈ బెల్లం ఆవకాయను పిల్లలు బాగా ఇష్టపడతారు. ఐరన్ రిచ్ ఫుడ్ కాబట్టి మహిళలు రోజూ తీసుకోవచ్చు.



## వెల్లుల్లితో..

**కావలసినవి :** మామిడికాయ ముక్కలు–పావు కేజి లేదా 3, వెల్లుల్లి–200 గ్రాములు, ఉప్పు–100 గ్రాములు, మిరపపొడి– 200 గ్రాములు, ఆవాలు–150 గ్రాములు , పసుపు–టీ స్పూన్, మెంతులు - టేబుల్ స్పూన్, నువ్వుల నూనె లేదా వేరుశనగ నూనె- కిలో,

**తయారీ :** . ఒక పాత్రలో నూనెపోసి మామిడి ముక్కలను వస్త్రంతో తుడిచి నూనెలోవేయాలి. వెల్లుల్లిపాయలను పొట్టు వలిచి ఒక ప్లేట్‌లో వేసి గాలికి ఆరనివ్వాలి. . మరొకపాత్రలో మిరపపొడి,ఆవపిండి,ఉప్పు, పసుపు, మెంతులు వేసి సమంగా కలసేవరకు కలపాలి. ఇప్పుడు వెల్లుల్లి రేకలను వేసి కలపాలి. మామిడి ముక్కలలోని నూనెను ఒక జాడీలోకి పంపాలి. ఇప్పుడు మామిడి ముక్కలలో ముందుగా కలిపి సిద్ధంగా ఉంచిన ఉప్పు, వెల్లుల్లి ఇతర పొడుల మిశ్రమాన్ని వేసి పొడులన్నీ మామిడి ముక్కలకు పట్టేలా కలపాలి. మామిడి ముక్కలను పట్టి ఉన్న నూనె ఈ పొడులను పీల్చుకుని కొంత తడి పొడిగా మారుతుంది. ఈ మిశ్రమాన్ని నూనె వంపుకున్న జాడీలో వేసి అదమాలి. నూనెపైకి తేలుతుంది. వెల్లుల్లి బ్లడ్ థిన్నర్ రక్తాన్ని పలచలబరిచి రక్తనాళాల్లో పూడికలు ఏర్పడకుండా నివారిస్తుంది. కాబట్టి పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ హాయిగా తినవచ్చు



## నువ్వులతో..

**కావలసినవి :** మామిడికాయ ముక్కలు - కప్పులు, నువ్వులు–ఒకటిన్నర కప్పులు, , ఆవాలు– 2 స్పూన్‌లు ఉప్పు–పావు కప్పు, పసుపు–అరటీ స్పూన్, వేరు శనగ నూనె– ఒకటిన్నర కప్పులు. **తయారీ :** నువ్వులను తయారీ దోరగా వేయించి చల్లారిన పొడి చేయాలి. మామిడి ముక్కలను వెడల్పు పాత్రలో వేసి అందులో నువ్వుల పొడి, ఆవపొడి, ఉప్పు, పసుపు వేసి అట్లకాడతో బాగా కలపాలి. ఉప్పు, నువ్వుపిండి సమంగా కలిసిన తర్వాత కప్పు నూనెపోసి, ఆవ మళ్లీ కలపాలి. ఈ మిశ్రమాన్ని జాడీలోకి తీసుకుని, మిగిలిన నూనెను పైన తేలేటట్లుపోయాలి. ఇందులో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. ఆరోగ్యానికి మేలు చేస్తుంది. . □



## సెలవుల్లో సరదాగా..



ముందు ఖాళీ బాటిళ్లను తీసుకోవాలి. క్రాఫ్ట్ స్టోర్‌లో దొరికే కలర్ ఇసుకను తీసుకొచ్చి వాటిల్లో వేయాలి. ఆ తర్వాత ఓ కర్రకు చెక్క లేదా గట్టిగా ఉండే ప్లాస్టిక్ రింగునొకదాన్ని కట్టి వేలాడదీయాలి. మరో పెద్ద రింగు మధ్యలో బాటిల్‌ను అడ్డంగా ఉంచండి. ఇప్పుడు ఆ కర్ర సాయంతో ముందుగా ఎవరైతే బాటిల్‌ను నిలువుగా నిలబెడతారో వాళ్లు గెలిచినట్టు! ఈ ఆట పిల్లల్లో ఏకాగ్రత, మెంటల్ బ్యాలెన్స్‌ను పెంచుతుంది. □

# అరంగ్రేటంలో ఆధ్యాత్మిక హొయలు!



ఫ్యాషన్ కేన్స్ రెడ్ కార్పెట్‌పై బృందావనం. బృందావనం థీమ్‌తో 'లెహంగా' రెడ్ కార్పెట్‌పై ఆర్తి ఖేతర్‌పాల్. ప్రతిష్మాక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ రెడ్ కార్పెట్‌పై ఆధ్యాత్మిక హొయలు చూడ ముచ్చటేసింది. తమ ఫ్యాషన్‌తో ప్రత్యేక ముద్ర వేయాలనుకునే యువతలు సంప్రదాయ దుస్తుల్లో మెరిస్తే. మరికొందరు పాశ్చాత్య డిజైనర్ గౌన్లలో తళుక్కుమనడం విశేషం. కాగా తాజా వేడుకల్లో బృందావనానికి చెందిన కళాకారిణి ఆర్తి ఖేతర్‌పాల్ ఫ్యాషన్ వేదికపై తన సంస్కృతిని ప్రతిబింబించే ప్రత్యేక వస్త్ర ధారణతో మురిపించారు. ఆర్తి తన తొలి ప్రదర్శనలో బృందావనం థీమ్‌తో రూపొందించిన ప్రత్యేక 'లెహంగా'తో తళుకు మనిపించారు. ప్రముఖ డిజైనర్ సులక్షణ మోంగా తీర్చిదిద్దిన ఈ మస్టర్డ్‌యెల్లో రంగు లెహంగా స్కర్ట్‌పై బృందావనానికి సంబంధించిన కళాకృతులను చిత్రీకరించారు.



దీనికి జతగా ఎంబ్రాయిడరీ బ్లౌజ్, దుపట్టా ఆమె అందాన్ని మరింత మెరిసాయి. బోల్డ్ రెడ్ లిప్స్, న్యూట్రల్ మేకప్‌తో ఆర్తి తన అంద చందాలను ఆహుతులకు పరిచయం చేసారు. ఇక భారతీయతను ప్రతిబింబిం చేలా మీనాకారీ నెక్లెస్, చెవిపోగులతోపాటు ఓ కృష్ణబ్యాగ్, చిన్న సైజు భగవద్గీత, తులసిమాలను చేత ధరించి రెడ్ కార్పెట్‌పై నడిచారు. ఆమె లోని కృష్ణభక్తి తత్వాన్ని మేళవింపు చేసి భక్తి భావాన్ని పెంపొందించారు. తన ఇన్‌స్టాగ్రామ్‌లో ఆర్తి 'దేవుడిని విశ్వసించే ప్రతి మనిషికి ఇది అంకితం'అంటూ కొస మెరుపు మెరిపించారు. 'ఆర్తి' గ్రామీ నామినేషన్ పొందిన 'సౌండ్ ఆఫ్ కుంభ ఆల్బమ్‌లో ఒక ఆర్టిస్ట్‌గా పనిచేస్తున్నారు. □

# పరలోకంలో అహంకారులకు చోటు లేదు..


**అంతర్వాణి**

'నాశనమునకు ముందు గర్వము నడచును, పడిపోవుటకు ముందు అహంకారమైన మనస్సు నడచును' (సామెతలు16:18), 'ఆత్మవిషయమై దీనులైనవారు ధన్యులు పరలోక రాజ్యము వారిది' (మత్తయి 5:3), నేను మహోన్నతమైపరిశుద్ధ స్థలములలో నివసించువాడను అయినను వినయముగలవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుట కును నలిగినవారి ప్రాణమును ఉజ్జీవింపజేయుట కును వినయముగల వారియొద్దను దీనమనస్సు గలవారి యొద్దనునివసించుచున్నాను (యెషయా 57:15). దేవాదిదేవుడు అతిపరిశుద్ధుడు, ఉన్నత మైన స్థలంలో ఉండే ఆయదీనులవద్ద నివసిస్తున్నాను అని అంటున్నాడు. అవును దీనులు, విధేయతగల వారి వద్దనే దేవుడి నివాసస్థలంఉంటుంది. అహంకారులు దేవుడిని గ్రహించలేరు. నేడు 'గర్వం', 'అహంకారం' అనేకుల్లో రాజ్యమేలుతున్నది. తమకున్న శాస్త్రసాంకేతిక జ్ఞానంబట్టి, ఐశ్వర్యంబట్టి, పలుకుబడి, డబ్బును బట్టి గర్విస్తున్నారు. గర్వించేవారుఎందులోనూ వృద్ధి చెందలేరు. వారి అభివృద్ధి అనేది గర్వంతో ఆగిపోతుంది. కానీ బాహ్యంగా వృద్ధిచెందినట్లు గాకనిపిస్తారు కానీ, వారు నానాటికి పతనం వైపు పయనిస్తున్నారు అనే వాస్తవాన్ని గ్రహించలేరు. అహంకారం తమకుగొప్ప అలంకారంగా భావిస్తున్నారు. విధేయత, దీనత్వం అంటే అది చేతకానివారు చేసే పనిగా అనుకుంటు న్నారు. గర్విం చడం ఎవరికైనా సులభమే కానీ వినయభయభక్తులు కలిగి ఉండడమే చాలా కష్టం. అయితే వినయం లేకుండాదేవుడిని సేవించలేం. అందుకే ప్రభువును విశ్వసించేవారికి తమ విధేయతను చాటుకునేం దుకు దేవుడే పలు శ్రమలు,శోధనల గుండా నడిపిస్తాడు. చిన్నవారే మనపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తారు. అసలు మనల్నిఏమాత్రం ఖాతరు చేయరు. అయినా దేనికీ కలతచెందక దేవుడిపై ఆధారపడి, మరింత దీనత్వంతో ప్రభువును సేవిస్తూ, ఎదుటివారిని క్షమిస్తూ ముందుకు సాగిపోదాం. పగ తీర్చు కోవడం మనవంతు కాదు అది దేవుడే చూసు కుంటాడు. ప్రభువు మనల్ని క్షమించినట్లుగా, ప్రేమిస్తున్నట్లుగా మనం కూడా ఇతరులను క్షమిస్తూ.. ప్రేమిద్దాం.

**- పి.వాణిపుష్ప**

# 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్' శరవేగంగా రీరికార్డింగ్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, పవర్ హౌస్ పెర్ఫార్మర్ విజయ్ సేతుపతి మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ 'స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్' . ఈ చిత్రాన్ని పూరి కనెక్ట్స్ బ్యానర్ పై పూరి జగన్నాథ్, చార్మీ కౌర్, జెబి మోహన్ పిక్చర్స్ జెబి నారాయణ రావు కొండ్రోల్లాతో కలిసి నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న



ఈ చిత్రంకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్, రీరికార్డింగ్ పనులు శరవేగంగా జరుగుతు న్నాయి. 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' చిత్రాలలో అద్భుతమైన సంగీతాన్ని అందించిన జాతీయ అవార్డు గ్రహీత హర్షవర్ధన్ రామేశ్వర్, 'స్లమ్ డాగ్' 33 టెంపుల్ రోడ్ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. దర్శకుడు పూరి జగన్నాథ్ మ్యూజిక్ డైరెక్టర్‌తో కలిసి రికార్డింగ్ స్టూడియోలో కూర్చొని బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ పనులను పర్యవేక్షి స్తున్నారు. మేకర్స్ రిలీజ్ చేసిన ఫోటో సినిమాపై మరింత ఆసక్తిని పెంచు తోంది. ఈ సినిమాలో విజయ్ సేతుపతి సరసన సంయుక్త కథానాయికగా నటిస్తుండగా, టబు కీలక పాత్ర పోషిస్తున్నారు. బ్రహ్మజీ, వీటీవీ గణేష్‌లు హ్యూమరస్ పాత్రల్లో నటిస్తున్నారు.ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ ఐదు భాషలలో గ్రాండ్ పాన్ఇండియా రిలీజ్ కానుంది.

# జంగిల్ బుగీ కర్టెన్ రైజర్ ఈవెంట్..



క్రాస్ స్టేట్ రియాల్టీ షో జంగిల్ బుగి కర్టెన్ రైజర్ ఈవెంట్ హైదరాబాద్ లో ఘనంగా జరిగింది. ఈ రియాల్టీ షోలో తెలుగు లయన్స్, హిందీ హాక్స్, తమిళ్ టైగర్స్, మావెరిక్స్, కన్నడ పాంతర్స్...ఇలా ఐదు టీమ్స్ పాల్గొననున్నాయి. ఈ నెల 17,18వ తేదీల్లో హైదరాబాద్‌లో ప్రసాద్ ల్యాబ్స్ వేదికగా జరిగే ఆడిషన్స్ నుంచి వివిధ దశల వడబోత తర్వాత పోటీదారులను ఎంపికచేయనున్నారు. ఈ ఆడిషన్స్‌లో దాదాపు 200 మంది పాల్గొంటారని అంచనా. ఆడిషన్స్ నుంచి ఎంపికైన వారు 90 రోజుల పాటు అడవిలో ఉంటూ కార్యక్రమ నిర్వాహకులు సూచించే సాహసాలు చేయాల్సి ఉంటుంది. ఎలిమినేషన్స్ తట్టుకుని మిగిలిన కంటెస్టెంట్ విజేత గా నిలుస్తారు. శనివారం జరిగిన జంగిల్ బుగి కర్టెన్ రైజర్ ఈవెంట్ లో సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ ప్రభు మాట్లాడుతూ జంగిల్ బుగి అనే రియాల్టీ షోను ఒక పాన్ ఇండియా మూవీ స్థాయిలో డిజైన్ చేయడం గొప్ప విషయం. ఐదు టీమ్స్ ఈ రియాల్టీ షోలో పాల్గొనబోతున్నాయి. ఈ నెల 17, 18 తేదీల్లో ఆడిషన్స్ నిర్వహిస్తున్నారు. సీనియర్ ఫిలిం జర్నలిస్ట్ వైజే రాంబాబు మాట్లాడుతూ రియాల్టీ షోస్ కొత్త కొత్త కాన్సెప్ట్స్ తో ఆడియెన్స్ ను ఎంగేజ్ చేస్తుంటాయి. జంగిల్ బుగి కూడా సరికొత్త కాన్సెప్ట్ తో రాబోతోంది. పాన్ ఇండియా స్థాయిలో వస్తున్న ఈ రియాల్టీ షో మంచి ఆదరణ పొందాలి. డైరెక్టర్ యశోధర విక్రమ్ మాట్లాడుతూ నేను దర్శకుడిగా, రైటర్ గా కన్నడ చిత్ర పరిశ్రమలో పలు చిత్రాలు చేశాను. ఈ కాన్సెప్ట్ నా మిత్రుడు వినోద్ ఇచ్చారు. ఆయన గతంలో కొన్ని రియాల్టీ షోస్ చేశారు. ఎపిక్ ప్రొడక్షన్స్ అధినేత పార్థసారథి మాట్లాడుతూ భారత్ అంటే వివిధ సంస్కృతుల సమ్మేళనం. పేరుకే వివిధ రాష్ట్రాల నుంచి పోటీ అని పెట్టాం కానీ మన కల్చర్ ఒకటే అనే చెప్పే ఉద్దేశంతో ఈ షో చేస్తున్నాం. జనరల్ క్రియేటివ్ టీమ్ రషీద్ మాట్లాడుతూ టీవీ కార్యక్రమాలు చాలా వరకు అసహజంగా ఉంటాయి. మా రియాల్టీ షో రియల్‌గా ఉంటుంది.

# 'పెద్ది' జర్నీ ఎమోషనల్: ఫైట్ మాస్టర్ నబాకాంత్



**మీ నేపథ్యం గురించి చెప్పండి?**
మాది మణిపూర్. అయితే నా చిన్నప్పుడే హైదరాబాద్ వచ్చేశాం. ఇక్కడే పెరిగాను. నాన్న ఇన్‌స్పిరేషన్‌తో నేను ఇదే ఫీల్డ్‌లో 14 ఏళ్ల వయసు నుంచి ఉన్నాను. స్టంట్స్‌లో 18 ఏళ్ల అనుభవం ఉంది.

**'పెద్ది అవకాశం ఎలా వచ్చింది?**
'పుష్ప 2' జరుగుతున్నప్పుడే బుచ్చిబాబు గారు నాతో మాట్లాడారు. 'పెద్ది'లో ఇంట్రడక్షన్ సీక్వెన్స్ గురించి చెప్పారు. అది యాక్షన్ సీక్వెన్స్ కాదు కానీ యాక్షన్‌లా ఉండాలని అన్నారు. నాకు చాలా సర్ప్రైజ్‌గా అనిపించింది. అలా ఆ సీక్వెన్స్ కోసం గ్లింప్స్‌లో చూపించిన బ్యాటింగ్ స్టైల్ షాట్ కంపోజ్ చేశాను.

**బ్యాటింగ్ షాట్ ఎలా కంపోజ్ చేశారు?**
నేను హాఫీజ్‌పేట్‌లో పెరిగాను. అది ఫుల్ మాస్ ఏరియా. చిన్నప్పుడు క్రికెట్ ఆడేటప్పుడు ఎలాగైనా సిక్స్ కొట్టాలనే తాపత్రయం వుంటుంది.

**ఇందులో మీకు ఛాలెంజ్ గా అనిపించిన యాక్షన్ సీక్వెన్స్ ?**
ఇందులో మా గురువుగారు రామ్‌లక్ష్మణ్ మాస్టర్లు పోలీస్ స్టేషన్‌లో ఒక ఎపిసోడ్ చేశారు. కుస్తీ సీక్వెన్స్ కోసం బాలీవుడ్ హీరో విక్కీ కౌశల్ వారి నాన్నగారు శ్యామ్ కౌశల్‌ను సంప్రదించాం. ఇందులో నేషనల్ స్థాయిలో జరిగే కుస్తీ పోటీలు ఉంటాయి.

**రామ్ చరణ్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**
రామ్ చరణ్ గారిలో ఉన్న బెస్ట్ క్వాలిటీ ఏమిటంటే.. మనం ఏం చెబుతున్నామో అది చాలా శ్రద్ధగా వింటారు. ఆయన టెక్నీషియన్లను చాలా బాగా నమ్ముతారు. చరణ్ గద పట్టుకున్న సీక్వెన్స్ కుస్తీలోనిది. ట్రైలర్ వచ్చినప్పుడు మీకు అన్ని విషయాలు ఇంకా బాగా అర్థమవుతాయి.

**శివరాజ్‌కుమార్‌కి యాక్షన్ సీన్స్ ఉన్నాయా?**
ఇందులో దివ్యేందు, శివరాజ్‌కుమార్ సార్‌తో కూడా మంచి యాక్షన్ సీక్వెన్స్‌లు ఉన్నాయి. శివరాజ్ గారి ఎనర్జీ లెవెల్స్ సూపర్. ఆయన చాలా స్ట్రాంగ్ విల్‌పవర్‌తో ఉంటారు.రామ్‌లక్ష్మణ్ మాస్టర్ల దగ్గర పనిచేశారు కదా.. వారు మీకు ఎలాంటి కాంప్లిమెంట్ ఇస్తుంటారు? "పుష్ప' సినిమా చూసి ఒక గురువు పేరు నిలబెట్టావురా" అని మెచ్చుకున్నారు. అది నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. యాక్షన్ పరంగా వాళ్లే నాకు ఇన్స్పిరేషన్.

**కొత్తగా చేస్తున్న సినిమాలు?**
"ప్యారడైజ్', 'రౌడీ జనార్ధన్', వంశీ - సల్మాన్ ఖాన్ సినిమా, చిరంజీవి - బాబి సినిమాలు చేస్తున్నాను.

# 'తిమ్మరాజుపల్లి టీవీ' మంచి మెమొరబుల్ : ప్రదీప్ కొట్టె



న్యూ టాలెంట్ ను ఎంకరేజ్ చేస్తూ హీరో కిరణ్ అబ్బవరం సుమైర స్టూడియోస్‌తో కలిసి తన కేఏ ప్రొడక్షన్స్‌పై నిర్మించిన సినిమా "తిమ్మరాజుపల్లి టీవీ. ఈ మూవీకి తేజ వేల్పుచర్ల సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ సినిమాతో వి.మునిరాజు దర్శకుడిగా పరిచయమ య్యారు.

**నేపథ్యం...**మాది చిత్తూరు జిల్లా పళమనేరు. చెన్నైలో జాబ్ చేశాను. హైదరాబాద్‌కి షిఫ్ట్ అయ్యాను. ఇక్కడకు వచ్చాక షార్ట్ ఫిల్మ్స్ అంటూ యాక్టింగ్ వైపు వచ్చాను. బీ స్టూడియోలో బషీర్ మాస్టర్ నేతృత్వంలో నాటకాలు వేశాను. ఆ నాటకాల్ని మా డైరెక్టర్ వి.మునిరాజుగారు చూశారు.

**తొలి అవకాశం...**'తిమ్మరాజుపల్లి టీవీ' రాజప్ప పాత్రకు మంచి ప్రశంసలు దక్కాయి. అందులో చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఈ పాత్రతో నాకు మంచి రెస్పాన్స్ దక్కింది. నాకు తొలి సినిమా, అవకాశం అంటే ఇదే అని చెప్పుకోవచ్చు. **రెండింటిని బ్యాలెన్స్ చేస్తూ..**నేను నా జాబ్ చేస్తూనే సినిమా అవకాశాల కోసం ప్రయత్నించాను. వర్క్ ఫ్రమ్ హోం, లీవ్స్ అంటూ ఈ మూవీని కూడా మ్యానేజ్ చేశాను. నేను పూర్తి స్థాయిలో ప్రయత్నించలేకపోవడంతోనే ఇంత ఆలస్యం అయి ఉంటుందని భావిస్తున్నాను.

**కిరణ్ అబ్బవరం అప్పటి నుంచే..**
నాకు చిన్నప్పటి నుంచీ సినిమా లంటే ఇష్టం. కానీ నాకు ఇదొక ప్యాషన్ అని తెలీదు. ఇంజనీరింగ్ టైంలో ఓ షార్ట్ ఫిల్మ్ చేశాను. నాకు నటన మీద ఇంట్రెస్ట్ ఉందని అప్పుడు అర్థమైంది. అయితే మేం షార్ట్ ఫిల్మ్స్ చేసే టైంలోనే కిరణ్ అబ్బవరం గారు నాకు తెలుసు. నేను ఒక ఆర్టిస్ట్ అని ఆయనకు కూడా తెలుసు.

**ఆ భయం లేదు..**
నాకు ఈ పదేళ్ల అనుభవంలో కెమెరా భయం అనేది పోయింది. కెమెరా ముందు ఎలా నటించాలి అన్న విషయం తెలిసింది. డైలాగ్ డెలివరీ, డిక్షన్ అనేది థియేటర్ డ్రామాలో తెలిసింది. ఒకే నాటకంలో గంటన్నర పాటుగా ఐదు పాత్రలను పోషించాను.

**ప్రతీ పాత్ర ఇంపాక్ట్ క్రియేట్ చేసేదే..**
ఈ మూవీలో సాయి తేజ్, లతీష్ ఇలా చాలా మంది నటించిన పాత్రలు నాకు ఇష్టం. **అదొక మెమొరబుల్ మూమెంట్...**
నేను యాక్టింగ్ సైడ్ ఉన్నానని మా ఇంట్లో ఎవ్వరికీ తెలీదు. కాస్తో కూస్తో మా అక్కకి తెలుసంతే. నెక్ట్స్ మూవీస్..

# తెర

## చివరి దశకు 'వృషకర్మ' షూటింగ్



తండేల్ బ్లాక్ బస్టర్ విజయంతో అద్భుతంగా సాగుతున్న యువ సామ్రాట్ నాగ చైతన్య, తన తొలి బ్లాక్‌బస్టర్ 'విరూపాక్ష'తో ఆకట్టుకున్న ఫిల్మ్ మేకర్ కార్తీక్ దండుతో కలిసి ప్రతిష్టాత్మక మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' చేస్తున్నారు. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా, స్పర్శ్ శ్రీవాస్తవ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఎస్వీసీసీ, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని బాపినీడు సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ అద్భుతమైన రెస్పాన్స్ తో 20 మిలియన్ వ్యూస్ దాటి దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొల్పింది. ప్రస్తుతం 'వృషకర్మ' షూటింగ్ చివరి దశకు చేరుకుంది. తాజాగా రాజస్థాన్‌లో జరిగిన భారీ షెడ్యూల్‌కు సంబంధించిన బిహైండ్ ది సీన్స్ స్టిల్స్‌ను మేకర్స్ విడుదల చేశారు. రాజభవనాలు, పురాతన శిల్పకళతో అలరారుతున్న లొకేషన్స్‌లో చిత్రీకరించిన కీలక సన్నివేశాలు సినిమాకి ఉన్న భారీ విజువల్ స్కేల్‌ను చూపిస్తున్నాయి.'వృషకర్మ' చిత్రానికి టాప్ టెక్నికల్ టీమ్ పని చేస్తోంది. సినిమా టోగ్రాఫర్ రాగుల్ డి హెరియన్ అద్భుతమైన విజువల్ స్టైల్‌ను అందిస్తుండగా, అజనీష్ బి లోక్‌నాథ్ సంగీతం సమకూరుస్తున్నారు. పవర్‌ఫుల్ కాంబినేషన్, భారీ సాంకేతిక ప్రమాణాలు, మైథలాజికల్ టచ్‌తో రూపొందు తున్న 'వృషకర్మ' స్కేల్, మిస్టరీ, సినిమాటిక్ గ్రాండియర్ కలయికగా నిలవబోతోంది. మరిన్ని ఎక్స‌యిటింగ్ అప్‌డేట్‌లు త్వరలో మేకర్స్ నుంచి రాబోతున్నాయి.

## 'మహాకాళి' చిత్రీకరణ పూర్తి



'హనుమాన్' వరల్డ్ నుంచి వస్తున్న తదుపరి అధ్యాయం 'మహాకాళి'లోకి రోహిత్ సరాఫ్ ఎంట్రీ ఇచ్చారు. దర్శకుడు ప్రశాంత్ వర్మ, ఆర్కేడీ స్టూడియోస్ కలిసి రూపొందిస్తున్న ఈ భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌పై రోజురోజుకీ అంచనాలు పెరుగుతున్నాయి. తాజాగా రోహిత్ సరాఫ్ హైదరాబాద్‌లో జరిగిన ఇంటెన్స్ షూటింగ్ షెడ్యూల్‌ను పూర్తి చేశారు. రోహిత్ సరాఫ్ చేరికతో ఈ చిత్రానికి మరింత అప్పీల్ వచ్చింది. ముఖ్యంగా నార్త్ ఇండియాలో యువతలో అతనికి ఉన్న ఫాలోయింగ్ 'మహాకాళి' పాన్ ఇండియా రీచ్‌ను మరింత బలోపేతం చేయనుంది.ఈ చిత్రంలో అక్షయ్ ఖన్నా, భూమి శెట్టి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్స్ ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని రేకెత్తించాయి. పవర్‌ఫుల్, ఇంటెన్స్ లుక్స్‌తో సినిమాపై క్యూరియాసిటీ పెరిగింది.'హనుమాన్' విజయానంతరం భారతీయ మూలాలతో కూడిన సినిమా యూనివర్స్ ని విస్తరించాలనే ప్రశాంత్ వర్మ విజన్‌లో భాగంగా 'మహాకాళి' రూపొందుతోంది. ఆర్కే దుగ్గల్, రివాజ్ రమేష్ దుగ్గల్‌లు ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పూజా కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు 'మహాకాళి' అత్యంత ఆసక్తికరమైన పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లలో ఒకటిగా నిలుస్తోంది.

# 4 బెర్త్‌లు 5 జట్లు

# ఒక్క ఓటమి సీజన్ ఔట్

## టాప్ గేర్‌లో ఐపిఎల్ ప్లే ఆఫ్ రేస్



(వార్త క్రీడా విభాగం)

*ఐపీఎల్2026 లీగ్ స్టేజ్ చివరి దశకు చేరుకుంటోంది.లీగ్ దశలో ఇంకా 10 మ్యాచులే మిగిలాయి. అయినా ప్లే ఆఫ్‌లో ఆడే ఆ నాలుగు జట్ల విషయంలో ఇప్పటికీ క్లారిటీ లేదు. ఇప్పటికే ఈ సీజన్ ప్లేఆఫ్‌కు దూరమైన జట్లు పోతూ పోతూ ఖచ్చితంగా బెర్త్ ఖాయం అనుకున్న జట్లకు షాక్‌లు ఇస్తుండడంతో సమీకరణాలు మారిపోతున్నాయి.*

దీంతో ప్లే ఆఫ్ రేసు రసవత్తరంగా మారింది. ఇప్పటికే లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ టేబుల్‌లో బాటమ్‌లో ఉన్నాయి. ఇక ఏదైనా అద్భుతం జరిగితే తప్ప చెన్నై, ఢిల్లీ, కోల్‌కతాకు కష్టమే. దీంతో నాలుగు బెర్త్‌ల కోసం అయిదు జట్ల మధ్యే పోరు నెలకొంది. ఆ నాలుగు బెర్త్‌లపై ఉత్కంఠ కొనసాగుతోంది.

### ఒక్క విజయం చాలు

ప్రస్తుతం టాప్ టూలో ఉన్న డిఫెండింగ్ ఛాంపియన్ ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్ ఖాతాలో 16పాయింట్లు ఉన్నాయి. ఇంకా రెండేసి మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఈ రెండింటిలో ఒక విజయం సాధిస్తే ఆర్సీబీ, గుజరాత్ అఫీషియల్‌గా ప్లే ఆఫ్‌లో ఉంటాయి. ఆర్సీబీ.. పంజాబ్ కింగ్స్, సన్‌రైజర్స్‌పై గెలిస్తే 20 పాయింట్లతో టాప్ ప్లేస్‌లో ఉంటుంది. అలా కాకుండా పంజాబ్, సన్‌రైజర్స్ చేతిలో ఓడితే నెట్ రన్‌రేట్‌తో సంబంధం లేకుండా ఆర్సీబీ నిష్క్రమిస్తుంది. ఇక ఆరంభంలో తడబడ్డ గుజరాత్ టైటాన్స్ వరుసగా అయిదు విజయాలతో దూసుకువచ్చింది. రెండు మ్యాచ్‌ల్లోనూ నెగ్గితే టాప్ ప్లేస్ ఖాయం. ఒక మ్యాచ్‌లో నెగ్గినా ప్లే ఆఫ్‌లో ఉంటుంది.

### రెండింటిలోనూ రైజింగ్ అయితేనే..

సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రస్తుతం 12 మ్యాచ్‌ల్లో ఏడు విజయాలతో 14 పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. ప్లే ఆఫ్ అవకాశాలు మెరుగానగనే ఉన్నా గుజరాత్‌తో మ్యాచ్‌లో బ్యాటింగ్ వైఫల్యం ఆరెంజ్ టీమ్‌ను దెబ్బతీసింది. సన్‌రైజర్స్ ఇంకా రెండు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. 18న సీఎస్‌కేతో చెన్నైలో, 22న ఉప్పల్‌లో ఆర్సీబీతో తలపడనుంది. ఇంటా, బయటా రెండింటిలోనూ తప్పన నెగ్గితేనే ప్లే ఆఫ్ బెర్త్ ఖాయం. ఒక వేళ చెన్నైపై గెలిచి. బెంగళూరు చేతిలో ఓడితే ఇతర జట్ల ఫలితాలపై ఆధారపడాల్సిందే. అలాకాకుండా సీఎస్కేపై ఓడి బెంగళూరుపై విజయం సాధిస్తే అప్పుడు పలు జట్లు 16 పాయింట్లతో పోటీలో ఉంటాయి. నెట్ రన్‌రేట్ కీలకమవుతుంది.

### ఢీలా పడ్డ పంజాబ్ కింగ్స్

లీగ్ ప్రథమార్థంలో దుమ్మురేపిన పంజాబ్ కింగ్స్ వరస ఓటములతో వెనకబడింది. ఆరంభంలో ఆరు విజయాలు.. ఆపై వరసగా ఐదు ఓటములు సర్పంచ్ సాబ్ జట్టు అవకాశాల్ని దెబ్బతీశాయి. ప్రస్తుతం 13 పాయింట్లతో ఉన్న పంజాబ్... మిగతా రెండు మ్యాచ్‌ల్లో తప్పక గెలవాల్సిందే. ఏ ఒక్కటి ఓడినా ప్లే ఆఫ్ కష్టమే.

### రాయల్‌గా ప్లేఆఫ్ చేరాలంటే...

రాజస్థాన్ రాయల్స్ గత రెండు మ్యాచ్‌ల్లో ఓడి వెనకబడింది. ఇంకా మూడు మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ప్రస్తుతం 11 మ్యాచ్‌ల్లో ఆరు విజయాలతో 12 పాయింట్ల తో ఉంది. లీగ్ దశ ఆరంభంలో అదరగొట్టిన రాజస్థాన్ రాయల్స్..మూడింటా గెలిస్తేనే ప్లే ఆఫ్స్ చేరుతుంది. ఢిల్లీ, లక్నో, ముంబై.. ఈ మూడింటిపై విజయం సాధిస్తే పరాగ్ సేన 18 పాయింట్లతో ముందంజ వేస్తుంది. ఒకవేళ ఒక మ్యాచ్ ఓడితే 16 పాయింట్లకే పరిమితమవుతుంది. నెట్‌రన్‌రేట్ తక్కువ ఉండడంతో ప్లే ఆఫ్ అవకాశాలు కష్టమే. అందునా రేసులోని మిగతా జట్లు ఓడిపోవాలని కోరుకోవాల్సిందే. సీఎస్‌కే అవకాశాలు అంతంత మాత్రమే. ఆఖర్లో గొప్పగా పుంజుకొని ప్లే ఆఫ్స్ రేసులోకి వచ్చిన చెన్నైకు గత మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ఇచ్చిన షాక్‌తో రన్‌రేటు తగ్గింది. తదుపరి రెండు మ్యాచుల్లో సన్‌రైజర్స్, గుజరాత్‌పై తప్పక గెలవాల్సిందే. అయినా ప్లే ఆఫ్ చేరుతుందన్న గ్యారంటీ లేదు. మొత్తానికి ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్లే ఆఫ్ బెర్త్‌లు మ్యూజికల్ చెయిర్‌లా ఉత్కంఠ రేపుతున్నాయి.



## 200 వికెట్ల క్లబ్‌లో సిరాజ్

**కోల్‌కతా :** టీమిండియా పేసర్, గుజరాత్ టైటాన్స్ స్టార్ బౌలర్ మహమ్మద్ సిరాజ్.. టీ20 కెరీర్‌లో అరుదైన మైలురాయిని అందుకున్నాడు. కేకేఆర్‌తో మ్యాచ్‌లో అజింక్య రహానేను అవుట్ చేయడం ద్వారా సిరాజ్ 200 వికెట్ల క్లబ్‌లో చేరాడు. ఈ ఘనత సాధించిన 21 భారత బౌలర్‌గా సిరాజ్ నిలిచాడు. మొత్తంగా ఇప్పటి వరకు 174 మ్యాచ్‌లాడిన సిరాజ్.. ఎనిమిదికి పైగా ఏకానమితో రెండు వందల వికెట్లు పడగొట్టాడు. సిరాజ్ తన ఐపీఎల్ కెరీర్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. 2024, 2026 టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టు సభ్యుడు. వైట్‌బాల్‌తో కూడా తన మార్క్‌ను చూపిస్తున్నాడు.

## ఈడెన్‌లో సిక్సర్ల సునామీ : గుజరాత్‌కు కేకేఆర్ షాక్





**కోల్‌కతా :** ఈడెన్ గార్డెన్స్‌లో పరుగుల సునామీ పారింది. సిక్స్‌ల మోత మోగింది. భారీ స్కోర్ల మ్యాచ్‌లో గుజరాత్‌కు షాకిచ్చిన కోల్‌కతా 29 పరుగుల తేడాతో గెలుపొందింది. ప్లే ఆఫ్ ఆశలను నిలుపుకుంది. మరోవైపు వరుస 5 విజయాలతో దూసుకువచ్చిన గుజరాత్ చివరి మ్యాచ్‌లో తప్పక గెలవాల్సిన పరిస్థితిలో పడింది.

248 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సాయి సుదర్శన్(28 బంతుల్లో 53 నాటౌట్), శుభ్‌మన్ గిల్(45 బంతుల్లో 85; 5 ఫోర్లు, 7 సిక్స్‌లు) ఫ్లయింగ్ స్టార్ట్ ఇచ్చారు. ఈ దశలో గాయంతో సుదర్శన్ రిటైర్డ్‌హర్ట్ కాగా, క్రీజ్‌లోకి వచ్చిన నిషాంత్(1) నిరాశపరిచాడు. ఈ దశలో గిల్, జాస్ బట్లర్(35 బంతుల్లో 57, 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) జతకలిశాక స్కోరు టాప్ గేర్‌లో కొనసాగింది. కేకేఆర్ బౌలర్లపై బౌండరీలు, సిక్స్‌లతో విరుచుకుపడుతూ128భాగస్వామ్యం అందించాడు. కీలక దశలో గిల్, బట్లర్ అవుటవడంతో ఆశలు నీరుగారాయి. సాయి మళ్లీ బ్యాటింగ్‌కు వచ్చినా ఫలితం లేకపోయింది. గుజరాత్ 20 ఓవర్లలో 4 వికెట్లకు 218కే పరిమితమైంది.

అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన కోల్‌కతా ఆరంభంలో ఆచితూచి ఆడింది. ఆతర్వాత ఫిన్ అలెన్(35 బంతుల్లో 93;4 ఫోర్లు, 10 సిక్స్‌లు).. గుజరాత్ బౌలర్లను ఊచకోత కోశాడు. సిరాజ్ బౌలింగ్‌లో బ్యాక్ టు బ్యాక్ బౌండరీలతో జోరు మొదలుపెట్టిన అలెన్ ఎక్కడ తగ్గలేదు. రబడ ఓవర్లో బ్యాక్ టు బ్యాక్ సిక్స్‌లు, రషీద్ ఓవర్లో 6, 6, 4.. హోల్డర్ ఓవర్లో రెండు సిక్స్‌లు, అర్షద్ ఖాన్ ఓవర్లో 6, 6, 6, 4తో 22 రన్స్.. ఇలా సిక్స్‌ల మోత మోగించాడు. చివరకు అలెన్‌కు జోరుకు సాయి కిషోర్ తెరదించాడు. ఆ తర్వాత వంతు రఘువంశీ(44 బంతుల్లో 82 నాటౌట్; 4 ఫోర్లు, 7సిక్స్‌లు), కామరూన్ గ్రీన్(28 బంతుల్లో 52 నాటౌట్; 3 ఫోర్లు, 4 సిక్స్‌లు) వంతయింది. రషీద్ బౌలింగ్‌లో సిక్స్, ఫోర్ కొట్టగా, సాయి కిషోర్ ఓవర్‌లో 6, 4, 6తో గ్రీన్ చెలరేగాడు. ఇక సిరాజ్ వేసిన 19వ ఓవర్లో అయితే రఘువంశీ మూడు సిక్స్‌లు, ఓ ఫోర్‌తో 25 రన్స్ సాధించాడు. ఇద్దరూ అర్ధసెంచరీలతో సహా మూడో వికెట్‌కు 108 జోడించారు. దీంతో కేకేఆర్ 20ఓవర్లలో 2వికెట్లకు 247 రన్స్ చేసింది. మొత్తంగా కేకేఆర్ ఇన్నింగ్స్‌లో 22 సిక్సర్లు నమోదు అయ్యాయి.



## ఫైనల్లో సాత్విక్, చిరాగ్ జోడీ

**బ్యాంకాక్:** థాయ్‌లాండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ జోడీ ఫైనల్లో ప్రవేశించింది. సాత్విక్ సాయిరాజ్ -చిరాగ్‌శెట్టి జోడీ అద్భుత ప్రదర్శన కొనసాగుతోంది. సెమీస్‌లో మలేషియా జోడీపై 19-21, 22-20, 21-16తో గెలుపొందింది. ఈ సీజన్‌లో తొలి సారి ఫైనల్ చేరింది. తొలి సెట్‌ను మలేషియా జోడీ గోజెఫీ-నూర్ ఇజ్జుద్దీన్ 21-19తో నెగ్గి శుభారంభం చేసింది. ఆ తర్వాత అద్భుతంగా పుంజుకున్న భారత జోడీ రెండో సెట్‌ను 22-20తో కైవసం చేసు సమవుజ్జీగా నిలిచింది.

మ్యాచ్‌ను తేల్చే మూడో సెట్‌లో భారత జోడీ దూకుడు ప్రదర్శించి 21-16తో సెట్‌ను, మ్యాచ్‌ను ముగించింది. ఇటీవలి థామస్ కప్‌లో పతకం సాధించిన సాత్విక్-చిరాగ్ జోడీ... డబుల్స్ టైటిల్ దిశగా దూసుకుపోతున్నారు. కాగా మహిళల, పురుషుల సింగిల్స్‌లో భారత్ సవాల్ ఇప్పటికే ముగిసింది.

## ఒత్తిళ్లు ఎదురైనా...

# ఐటి డివిడెండ్లు ఎక్కువే!




**ముంబయి, మే 16:** కృత్రిమమేధ వినియోగానికి భారత ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగం కుదేలయింది. ఎఐ టూల్స్ మానవవనరులతోచేసే పనులన్నీ చక్కబెట్టేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఐటీ స్టాక్స్ కూడా అన్నీ భారీగా పతనం అవుతున్నాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ గత నెలలోనే 12 శాతం పడిపోయింది. టీసీఎస్ నుంచి ఇన్ఫోసిస్, విప్రో, టెక్ మహీంద్రా ఇలా అన్నీ స్టాక్స్ ఆల్ టైమ్ కనిష్ఠాలకు పతనం అయ్యాయి. అయితే ఒడుదొడుకుల్లోనూ ఐటీ సంస్థలు డివిడెండ్లు ప్రకటించాయి. డివిడెండ్‌సొమ్ము నేరుగా షేర్ హోల్డర్ల అకౌంట్లలోనే వేస్తారు. నాలుగో త్రైమాసికంలో టిసిఎస్‌సర్వీసెస్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.31 చొప్పున ఫైనల్ డివిడెండ్ ప్రకటించింది. ఆర్థిక సంవత్సరం మొత్తానికి చూస్తే రూ. 110 డివిడెండ్ ఇచ్చింది. తుది డివిడెండ్ చెల్లింపులకు రికార్డ్ తేదీ మే 25గా నిర్ణయించింది. రెండో అతి పెద్ద ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.25 చొప్పున ఫైనల్ డివిడెండ్ ప్రకటించింది. ఈ డివిడెండ్ చెల్లింపులకు రికార్డ్ డేట్ జూన్10గా నిర్ణయించింది. జూన్25 లోపు చెల్లింపులు చేయనున్నట్లు వెల్లడించింది. భారత మూడో అతిపెద్ద ఐటీ సంస్థ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ లిమిటెడ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 24 చొప్పున మధ్యంతర డివిడెండ్ ప్రకటించింది. ఈ డివిడెండ్ చెల్లింపులకు రికార్డ్‌డేట్ 2026, ఏప్రిల్ 25గా నిర్ణయించింది. మే 5 లోపే పేమెంట్లు చేసింది. ఎల్‌టీఐ మైండ్‌ట్రీ లిమిటెడ్ ఇంకా రికార్డు స్థాయిలో డివిడెండ్ ఆఫర్ చేసింది. జనవరి మార్చి త్రైమాసికంలో ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 53 చొప్పున ఫైనల్ డివిడెండ్ ప్రకటించింది. రికార్డ్ డేట్ మే25గా నిర్ణయించింది.

### టెక్ మహీంద్రా లిమిటెడ్..

టెక్ మహీంద్రా కూడా ఆఖరి త్రైమాసికంలో ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.36చొప్పున డివిడెండ్ ప్రకటించింది. జులై3లోపు షేర్లు ఉన్న వారికి డివిడెండ్ వస్తుంది. ఇదే రికార్డ్ డేట్. టెక్ మహీంద్రా షేర్‌ధర ప్రస్తుతం రూ.1367.50గా ఉంది. ఒరాకిల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సాఫ్ట్‌వేర్ ఒరాకిల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సాఫ్ట్‌వేర్ అమెరికా ఒరాకిల్ సంస్థ భారత సబ్సిడరీ ఒరాకిల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సాఫ్ట్‌వేర్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.270 చొప్పున అందించనున్నట్లు పేర్కొంది. దీనికి రికార్డ్ డేట్ మే 7గా ప్రకటించగా.. మే 21 లోపు చెల్లింపులు చేయనున్నట్లు తెలిపింది. ఓఎఫ్‌ఎస్‌ఎస్ షేర్ ధర రూ. 90-20 గా ఉంది. టాటా గ్రూప్‌కు చెందిన టాటా ఎల్క్సీ లిమిటెడ్ ఫైనల్ డివిడెండ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 75 చొప్పున అందింస్తోంది. ఇంకా రికార్డ్ డేట్, పేమెంట్ షెడ్యూల్ కూడా పేర్కొనలేదు. వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించి.. ఈడేట్లను ప్రకటించనుంది. టాటా ఎల్క్సీ షేరు 4127గా ఉంది. పర్సిస్టెంట్ సిస్టమ్స్ కూడా ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.18 చొప్పున ఫైనల్ డివిడెండ్ ఆఫర్ చేసింది. మొత్తం సంవత్సరంలో డివిడెండ్ రూ. 40 గా ఉంది. కేపీఐటీ టెక్నాలజీస్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.5.25 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. దీని ఫేస్‌వాల్యూలో ఇది 52.5 శాతంగా ఉంది. మధ్యంతర డివిడెండ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 2.25 చొప్పున నిర్ణయించింది.

## లాభాల్లో ఉన్నా.. ఎడ్యూ ప్లాట్‌ఫామ్ మూసివేత

# ఫిన్ ఇన్ఫ్లూయెన్సర్ సంచలన నిర్ణయం



**ముంబయి, మే 16:** ప్రముఖ ఫిన్‌ఫ్లుయెన్సర్, కంటెంట్ క్రియేటర్ అంకుర్ వారికూ సంచలన నిర్ణయం తీసుకున్నారు. తాను నిర్వహిస్తున్న ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫామ్‌ను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. ఆరేళ్లుగా ఆర్థికంగా బలంగా ఉండి, భారీలాభాలు ఆర్జిస్తున్నప్పటికీ, ఈ వ్యాపారాన్ని ఇకపై కొనసాగించడంలో అర్థం లేదని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. 2020లో ప్రారంభమైన ఈఅప్‌స్కిల్లింగ్ కోర్సుల వ్యాపారం అనూహ్య విజయం సాధించింది. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా ఇప్పటివరకు మొత్తం 100కోట్ల అమ్మకాలు జరిగాయని, రూ.25 కోట్ల నికర లాభం వచ్చిందని వారికూ స్వయంగా తెలిపారు. 5లక్షల మంది విద్యార్థులు. 100 కోట్ల అమ్మకాలు. 25 కోట్ల లాభాలు. కానీ, దీన్ని కొనసాగించడంలో అర్థం లేదని ఆయన సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. భారీ లాభాలు గడిస్తున్న వ్యాపారాన్ని ఎందుకు మూసివేస్తున్నారనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ నిర్ణయం వెనుక ఉన్న పూర్తి కారణాలు, భవిష్యత్ ప్రణాళికల గురించి వీడియోలో వివరిస్తానని వారికూ తెలిపారు. దీని కోసం రిమైండర్ సెట్ చేసుకోవాలని తన ఫాలోయర్లను కోరారు. ఆయన నిర్ణయం వెనుక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం ఉందనే ఊహాగానాలు బలపడుతున్నాయి. దీనిపై ఒక యూజర్ ప్రశ్నించగా, వారికూ పరోక్షంగా అంగీకారం తెలిపారు. దాని ప్రభావం ఉందాలి. ఉంది కూడా అని సమాధానమిచ్చారు. ఏఐటూల్స్ కారణంగా విద్య, నైపుణ్యాలు నేర్చుకోవడం మరింత సులభతరం కావడంతో తన కోర్సుల వ్యాపారానికి భవిష్యత్తు ఉండదనే ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. అంకుర్ వారికూ డిజిటల్ ప్రపంచంలో సుపరిచితుడు. కొత్తవ్యాపారాన్ని ప్రారంభించేందుకే ఈ హైప్ క్రియేట్ చేస్తున్నారని కొందరు విమర్శిస్తున్నారు. ఇప్పటికే రూ.100 కోట్లు సంపాదించాక, వ్యాపారం కొనసాగించడంలో అర్థం లేదనడం కరెక్టే అని మరికొందరు వ్యంగ్యంగా కామెంట్లు పెడుతున్నారు.



## ధరలపెంపుతో చమురు కంపెనీలకు..

# రూ.53 వేల కోట్ల ఊరట

**ముంబయి, మే 16:** పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను లీటర్‌కు రూ.3 చొప్పున పెంచడం వల్ల ప్రభుత్వ రంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు సుమారు రూ.52,700 కోట్ల వరకు ఉపశమనం కలుగుతుందని ఎస్‌బీఐ రీసెర్చ్ తన నివేదికలో ప్రస్తావించింది. శనివారం విడుదల చేసిన ఈనివేదిక ప్రకారం 2027ఆర్థిక సంవత్సరంలో ఆయిల్‌కంపెనీలు ఎదుర్కోనున్న మొత్తం నష్టాల్లో ఈ ఉపశమనం దాదాపు 15 శాతానికి సమానం. అంతర్జాతీయంగా బ్రెంట్ ముడి చమురు ధరలు పెరుగుతున్నప్పటికీ, దేశంలో రిటైల్ ధరలను స్థిరంగా ఉంచడంతో ఆయిల్ కంపెనీలు రోజుకు రూ.1,000 కోట్లు, ఏడాదికి సుమారు 3.6 లక్షల కోట్ల నష్టాలను చవిచూస్తున్నాయని ప్రభుత్వ అంచనా. తాజా పెంపుతో ఈ నష్ట భారాన్ని కొంతమేర తగ్గించుకునేందుకు అవకాశం లభించింది. ఈ ధరల పెంపు వల్ల ఇంధన వినియోగంపై దీర్ఘకాలిక ప్రభావం ఉండదని ఎస్‌బీఐ రీసెర్చ్ స్పష్టం చేసింది. ధరలు పెరిగిన వెంటనే వినియోగం తగ్గినా, ఏడాదిలోపే తిరిగి పుంజుకుంటుందని గతగణాంకాలు సూచిస్తున్నాయని వివరించింది. అయితే, మేజూన్ 2026 నెలల్లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ద్రవ్యోల్బణంపై 15-20 బేసిస్ పాయింట్ల తక్షణ ప్రభావం ఉండొచ్చని, దీంతో 2027ద్రవ్యోల్బణం అంచనాను 4.7 శాతానికి సవరిస్తున్నట్లు పేర్కొంది. రూపాయి విలువ క్షీణించడం ఈ ప్రయోజనాలకు గండికొట్టే ప్రమాదం ఉందని నివేదిక హెచ్చరించింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మరో రూ. 2 పతనమైతే, ధరల పెంపు ద్వారా వచ్చే లాభం పూర్తిగా హరించుకుపోతుందని స్పష్టం చేసింది. రూపాయి విలువ ఇప్పటికే ప్రమాదకర స్థాయికి చేరుకున్నందున, మరింత బలహీనపడితే ఇంధన ధరల పెంపు లక్ష్యం నెరవేరదని అంచనావేసింది.

## ఆరు నెలల గరిష్టానికి...

# దేశంలో నిరుద్యోగం

**న్యూఢిల్లీ, మే 16:** దేశంలో నిరుద్యోగిత రేటు మళ్లీ పెరిగింది. ఈ ఏడాది ఏప్రిల్ నెలకు గాను నిరుద్యోగిత రేటు ఆరు నెలల గరిష్ఠ స్థాయికి అంటే 5.2 శాతానికి చేరింది. మార్చిలో ఇది 5.1 శాతంగా ఉంది. ఇదే సమయంలో పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం 12 నెలల కనిష్ఠానికి తగ్గడం గమనార్హం. కేంద్ర అర్థగణాంక, పథక నిర్వహణశాఖ మోస్పీ విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్) నెలవారీ బులెటిన్‌లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. ఈసారి నిరుద్యోగిత రేటు పెరుగుదలకు పూర్తిగా గ్రామీణ ప్రాంతాలే కారణమయ్యాయి. గ్రామాల్లో నిరుద్యోగిత రేటు మార్చిలోని 4.3శాతం నుంచి ఏప్రిల్‌లో 4.6శాతానికి పెరిగింది. పట్టణ ప్రాంతాల్లో నిరుద్యోగం 6.8 శాతం నుంచి 6.6 శాతానికి తగ్గింది. ఇది ఏప్రిల్ 2025 తర్వాత నమోదైన అత్యల్ప స్థాయి. పట్టణాల్లోని ఈ సానుకూలత ముఖ్యంగా మహిళల విషయంలో ఎక్కువగా కనిపించింది. పట్టణ మహిళల నిరుద్యోగిత రేటు మార్చిలోని 9.0 శాతం నుంచి ఏప్రిల్‌లో 8.5 శాతానికి తగ్గింది. ఇది కూడా ఏడాది కనిష్ఠం. పట్టణ పురుషుల నిరుద్యోగం 6.1 శాతం నుంచి 5.9 శాతానికి తగ్గింది. అయితే జాతీయ స్థాయిలో చూస్తే, మహిళలు ఇప్పటికీ ఉపాధి మార్కెట్లో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. దేశవ్యాప్తంగా మహిళల నిరుద్యోగిత రేటు మార్చిలోని 5.3 శాతం నుంచి ఏప్రిల్‌లో 5.4 శాతానికి పెరిగింది. పురుషుల నిరుద్యోగిత రేటు కూడా 5.0 శాతం నుంచి 5.1శాతానికి స్వల్పంగా పెరిగింది. నిరుద్యోగం పెరగడంతో పాటు, కార్మిక శక్తి భాగస్వామ్య రేటు కూడా తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. 15 ఏళ్లు పైబడిన వారిలో ఎల్ఎఫ్‌పీఆర్ మార్చిలో 55.4 శాతంగా ఉండగా, ఏప్రిల్‌లో 55.0 శాతానికి పడిపోయింది. అలాగే, శ్రామిక జనాభా నిష్పత్తి కూడా 52.6నుంచి 52.2 శాతానికి క్షీణించింది. ముఖ్యంగా మహిళల కార్మిక భాగస్వామ్య రేటు ఎనిమిది నెలల కనిష్ఠ స్థాయి అయిన 33.9 శాతానికి పడిపోయింది. ఈ గణాంకాలు పట్టణాల్లో ఆర్థిక కార్యకలాపాలు మెరుగ్గా ఉన్నప్పటికీ, గ్రామీణ ప్రాంతాలు ఇప్పటికీ ఉపాధి కల్పనలో ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని స్పష్టం చేస్తున్నాయి.



## వొడాఫోన్ రాబడులు రూ.11,332 కోట్లు

**ముంబయి, మే 16:** ప్రైవేటు టెల్కో కంపెనీ వొడాఫోన్ ఐడియా నాలుగోత్రైమాసికంలో రూ. 51,970 కోట్ల రూపాయలు లాభం స్వీకరించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.5286 కోట్లు నష్టంలో ఉన్న కంపెనీ లాభాల్లోకి ర్యాలీతీసింది. సర్దుబాటు చేసిన స్థూల రాబడి ఏకకాలపు సర్దుబాటుతో లాభాల్లో కూడా వృద్ధి కనిపించింది. ప్రతి కస్టమరుకు సగటు రాబడి రూ.175 నుంచి రూ.190కి పెరిగింది. 8.3శాతం పెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. రాబడులు కూడా 11,323 కోట్లనుంచి రూ.11,332 కోట్లకు చేరింది. ఎబిడిటా కూడా 4817 కోట్లనుంచి రూ.4889 కోట్లకు చేరింది. సూర్యజా ఇన్వెస్ట్‌మెంట్స్ సింగపూర్‌సంస్థనుంచి ఆదిద్యబిర్లాగ్రూప్ ద్వారా టెల్కో రూ.430 కోట్లమేర వారంట్లను కూడా రాబట్టింది. ఒక్కో వారంట్‌కు రూ.11గా ఉంటుంది. గరిష్టంగా ప్రాధాన్యతా క్రమంలో రూ.4730 కోట్లుగా ఉంటుందని కంపెనీ ప్రకటించింది. వొడాఫోన్‌షేర్లు 0.15శాతం క్షీణించి రూ.12.95గా ట్రేడ్ అయ్యాయి. ఎన్ఎస్ఇ నిఫ్టీలో 0.19శాతం క్షీణించినట్లు తేలింది.

## ఎన్‌హెచ్‌పిసి నికరలాభం రూ.422.46 కోట్లు

**ముంబయి, మే 16:** ప్రభుత్వరంగంలోని ఎన్‌హెచ్‌పిసి నికర లాభాలు నాలుగో త్రైమాసికంలో 68శాతంపెరిగాయి. 1549.42 కోట్లకు చేరినట్లు కంపెనీ ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 919.63 కోట్లుమాత్రమే సాధించిన కంపెనీ ఈ ఏడాది నాలుగో త్రైమాసికంలో68శాతం నికరలాభాలను పెంచుకోగలిగింది. మొత్తం రాబడులపరంగాచూస్తే నాలుగోత్రైమాసికంలో 2557.71 కోట్లనుంచి రూ.3120.52 కోట్లకు చేరాయి. వార్షిక లాభాలు రూ.3411.73 కోట్లనుంచి 4220.46 కోట్లుగా ఉన్నాయి. మొత్తం రాబడులు చూస్తే సాలీనా 11,614.61 కోట్లనుంచి రూ.12,686.09 కోట్లవరకూ పెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ప్రతి ఈక్విటీ వాటాకు బోర్డు 21 పైసల డివిడెండ్‌ను ప్రకటించింది. మొత్తం 1850 మెగావాట్ల సామర్థ్యంతోమూడు ప్రాజెక్టులుప్రారంభించామని కంపెనీ ప్రకటించింది. కంపెనీ 2025-26 సంవత్సరంలో 23307 మిలియన్ యూనిట్లు ఉత్పత్తిని సాధించినట్లు వెల్లడించింది. ఎన్‌హెచ్‌పిసి తన అనుబంధ సంస్థలు, జాయింట్ వెంచర్లు అన్నింటితోను కలిపి మొత్తం 9333 మోగావాట్ల సామర్థ్యంతో ఉంది. మొత్తం 31 విద్యుత్‌స్టేషన్లు, మరో 17 ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయని కంపెనీ వివరించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.